*Issued — 23-4-1955*

# ANDHRA LEGISLATIVE ASSEMBLY DEBATES

# OFFICIAL REPORT

## THURSDAY, 4th NOVEMBER, 1954

## VOLUME X—No. 4

*CONTENTS*


| | | PAGES |
|---|---|---|
| I. | Questions and Answers .. .. .. | 395—420 |
| II. | Message from the Governor .. .. ... | 420 |
| III. | Panel of Chairmen .. .. .. | 420—421 |
| IV. | Adjournment motions :- | |
| | (i) *Re.* Transfer of jurisdiction of Sub-Court, Nellore to Kavali .. ... .. .. | 421 |
| | (ii) *Re.* Ill-treatment of Guntur banjar Satyagrahis by the Police .. ... .. ... | 421—422 |
| | (iii) *Re.* Eviction of ryots from banjar lands in Palnad taluk. ... .. ... | 423 |
| V. | Motion under Rule 24 of the Madras Assembly Rules | 423 |
| VI. | Motion under Rule 48 of the Madras Assembly Rules:— Motion expressing want of confidence in the Ministry. | 423—476 |


PRINTED FOR ANDHRA GOVERNMENT PRESS
BY GORDON PRESS, GUNTUR-2.

1954

PRICE, 6 *annas*

# THE ANDHRA LEGISLATIVE ASSEMBLY

**THURSDAY, 4th November 1954**

The House met in the Assembly Chamber, Kurnool, at eleven of the clock, Mr. Speaker (the Hon. Sri N. Venkatramaiya) in the Chair.

## 1. QUESTIONS AND ANSWERS

### STARRED QUESTIONS

#### ACT PROHIBITING THE BEGGING OF ABLE-BODIED PEOPLE IN THE STATE

* 46. Q. Sri P. Narasimha Reddy:—Will the Hon. the Deputy Chief Minister be pleased to state

(a) whether the Act prohibiting the begging of able-bodied people is in operation in the State; and

(b) if not, when the Government propose to implement the same?

The Hon. Sri N. Sanjeeva Reddi:—

(a) The provisions of the Madras Prohibition of Begging Act 1945 are in operation only in the Municipal town of Nellore.

(b) the Government will consider the question of extending the provisions of the Act to all places in the State as and when finance permits.

Sri. T. Nagi Reddi:—అంటే ఇప్పుడు నెల్లూరులో able-bodied persons beg చేయడంలేదనే ప్రభుత్వ అభిప్రాయమా ?

The Hon. Sri N. Sanjeeva Reddi:—Beggars' homes అనేవి పెట్టినారు. Beggars కు work చూపించడానికి అందులో provision వున్నది. అన్ని municipalities ఆ ఖర్చును భరించలేవు. Municipalities మేము భరిస్తామని ముందుకువస్తే అక్కడ ఈ చట్టాన్ని apply చేయడానికి సాధ్యం అవుతుంది.

Sri T. Nagi Reddi.—Act అమలుజరిగే నెల్లూరులోనైనా able-bodied persons beg చేయడానికి వీలులేని పరిస్థితులను ప్రభుత్వం కల్పించి beggary ని abolish చేసినట్లు అనుకుంటోందా ?

[4th November 1954

The Hon. Sri N. Sanjeeva Reddi:—అటువంటివారికి కొందరికి beggars, home అనేవి వున్నాయి. Work చూపించడానికి వీలు వుంటుంది. Beggars home నడుపుతున్నారు, కాబట్టి Act enforce చేస్తున్నట్లే అవుతుంది.

Sri R. Siddanna Gowd.—What are the financial implications involved in the proposal, Sir?

The Hon. Sri N. Sanjeeva Reddi:—I cannot answer that question, it is the municipality that has to answer it.

Sri. C. Pulla Reddi:—Municipal towns లో able-bodied persons beg చేయడం గ్రామాల్లో ఏరకమైన పనులు దొరక్కపోవడంవల్ల జరుగుతోంది. అందుచేత గ్రామాల్లోని unemployment ను తొలగించడానికి చర్య తీసుకుంటున్నారా ?

The Hon. Sri N. Sanjeeva Reddi·—ప్రపంచం అంతా సత్యాన్ని స్థాపించడానికి కృషిచేస్తున్నట్లే నిరుద్యోగం పోగొట్టడానికి కృషిచేస్తున్నాము. ఇవి అన్నీ ఒకేసారి succeed అవుతాయి.

Sri C. V. K. Rao:—ప్రభుత్వం municipalities తో సహకరించి తగిన ధనసహాయం చేస్తే పట్టణాల్లోవుండే బిక్షకులయొక్క పరిస్థితిని బాగుచేయడానికి పూనుకోగలవు. అందుకు ఏమైనా ప్రభుత్వం హామీ ఇస్తుందా ?

The Hon. Sri N. Sanjeeva Reddi:—ఆదర్శప్రాయమైన సలహా ఇది. చూస్తాము finances ఎట్లా వున్నాయో.

Sri Pragada Kotaiah:—ఎపుడు ఏ విషయాల్లో ఆలోచించినా బస్తీలలో బాధ నివారణకోసమే ఆలోచించడం తప్ప గ్రామాల్లోవుండే నిరుద్యోగంగురించి వాళ్ళ బిక్షక సమస్యనుగురించి ఆలోచించడంలేదా ?

The Hon. N. Sanjeeva Reddi:—Municipalities beggars' home పెట్టలేకపోయినపుడు అంతకు తక్కువ ఆదాయముగల పంచాయితీబోర్డులు Beggars' home పెట్టుట అసాధ్యము.

Sri K. Venkaiah:—Lepper colonies రద్దుచేయడం మూలంగా చాలాచోట్ల కుష్టు బిక్షకులు దౌర్భాగ్యంగా వుంటున్నారు. వారి విషయంలో ఏర్పాట్లు చేయడానికి ప్రభుత్వం కృషిచేస్తోందా ?

The Hon. Sri N. Sanjeeva Reddi:—Lepper homes వున్నాయనుకొంటాను. ఎక్కడో చూచాను. విశాఖపట్నం ప్రాంతాల్లో వున్నట్లున్నాయి. ప్రత్యేకమైన ప్రశ్నవేస్తే Health Minister గారు సమాధానం చెబుతారు.

Sri K. Govinda Rao:—నెల్లూరులో అమలులోవుందని చెప్పారు. ఎంతమందికి provision కలిగించారో చెప్పగలరా ?

The Hon. Sri N. Sanjeeva Reddi:– Details సిద్ధంగా లేవు.

Sri L. Lakshmana Das:—ఈ beggars problem వల్లనే దేశంలో దొంగతనాలు జరగడం, జేబులుకొట్టడం, అనేకమైన ప్రమాదాలు కలుగుతున్నాయి కాబట్టి ప్రభుత్వం వెంటనే ఎంత ధనమైనా వెచ్చించి ఈ beggars problem ను solve చేయడానికి ప్రయత్నం చేస్తుందా?

The Hon. Sri N. Sanjeeva Reddi:—ఇది స్వల్పమైన problem కాదు. దొంగతనమేకాదు, ఇంకా అనేకము పేదతనంవల్ల జరుగుతుంటాయి. దీనిని పోగొట్టడం అంత స్వల్పమైన విషయంకాదు.

## CONSTRUCTION OF A CENTRAL JAIL FOR WOMEN

* 47. Q. Sri S. Vemayya:—Will the Hon. the Minister for Finance and Law be pleased to state whether there are proposals with the Government to construct a Central Jail for Women?

The Hon. Sri T. Viswanatham.–There are no proposals with the Government for the construction of a Central Jail for women.

స్త్రీలకోసం Central Jail స్థాపించే విషయంలో ఇప్పటివరకు proposals లేవు. కాని రాజమండ్రి Central Jail లో 200 మందికి ప్రత్యేకమైన block ఏర్పాటుచేసి కడుతున్నారు. రెండు నెలలో పూర్తికావచ్చు.

Sri T. Lakshminarayana Reddi:—జిల్లాకు ఒక ప్రత్యేక sub-jail స్త్రీలకు స్థాపించడానికి ప్రభుత్వం యోచనచేస్తుందా?

The Hon. Sri T. Viswanatham:—అవసరం వుంటుంది అని అనుకోము. అవసరమైతే ఆలోచిస్తాము.

Sri G. Latchanna:—ప్రస్తుతం ఆంధ్రప్రభుత్వ స్త్రీ ఖైదీలు వెల్లూరులో వున్నారు. ఆంధ్రప్రభుత్వ జైలురూల్సు ప్రకారం వారికి ఏర్పాటుచేసిన rations ఎంత? అవి అక్కడ ఇవ్వబడుతున్నాయా?

The Hon. Sri T. Viswanatham:—వేరే ప్రశ్నవేస్తే చెప్పేవాణ్ణి. బహుశా ఇస్తున్నారనే నా తాత్పర్యం. ఇదివరలో ఇవ్వడంలేదని ఆనరబుల్ మెంబరు చెప్పారు. వెంటనే instructions ఇచ్చాను. తరువాత ఇవ్వలేదనే complaints రాలేదు.

Sri G. Latchanna:—ఇస్తున్నామని సమాధానం వచ్చిందా?

The Hon. Sri T. Viswanatham:—ఇచ్చేవుంటారని అనుకుంటాను. ఆఫీసులో తరువాత అడిగితే చెబుతాను.

Sri G. C. Kondayya:—ఈ జైళ్లను పెంచేదానికన్న జైళ్లసంఖ్య తగ్గించడానికి ఏమైనా ఆలోచన వున్నదా?

[4th November 1954

The Hon. Sri T Viswanatham —జైళ్లులేకుండా చేయాలి అని నా ఆశయం ప్రపంచంలో ఎక్కడాకూడా నేరం జరుగకూడదని, జైళ్లు వుండకూడదని నా ఆశయము.

Sri M. Lakshmanaswamy.—స్త్రీలకు సంబంధించి రాజమండ్రి సెంట్రలుజైల్లో ఒక బ్లాకు ప్రత్యేకించినట్లు తెలుస్తోంది. అలా వుండడం జయప్రదం కాలేదని స్త్రీలకు ప్రత్యేకం Jail నెలకొల్పబడాలని సూచింపబడింది. అందుచేత District Jail అయినా ప్రత్యేకంగా చేయడం మంచిదనే సలహా ఆలోచిస్తారా?

The Hon. Sri T. Viswanatham.—అదే అభిప్రాయంతో మేముకూడా వున్నాము ప్రత్యేకంగా కట్టడం కడుతున్నాం మీరు చూసిన చిన్న block కాదు ఇది. ఇది ప్రత్యేకమైన జైలుగానె ఉపయోగించడానికి వీలు అవుతుంది. Number ఇంకా ఎక్కువైతే మళ్లీ ఆలోచిస్తాం.

### REPRESENTATION FROM THE VILLAGERS OF ADDANKI FOR OPENING A MATERNITY CENTRE

* 48. Q. Sri M. Bapaiah Chowdary:—Will the Hon. the Minister for Planning and Public Health be pleased to state:

(a) whether any representation has been received from the villagers of Addanki (sub-taluk headquarters) of Guntur district requesting for opening a Maternity Centre; and

(b) If so, the action taken thereon?

The Hon. Sri D. Sanjivayya:—

(a) the answer is in the negative.

(b) does not arise.

Sri M. Narayanasawami:—అద్దంకి ఒంగోలుకు దూరంగావున్నది. రాకపోకల సౌకర్యాలు లేవు. ఈ విషయంలో ప్రజలదగ్గరనుంచి applications వచ్చాయి. ప్రభుత్వం ఆలోచించి నిర్ణయం తీసుకుంటుందా?

The Hon. Sri D. Sanjivayya:—Whether any representations were received అంటే రాలేదు అని చెప్పాను. ఎవరికి వచ్చాయో నాకు తెలియదు. Rural areas లో dispensaries పెట్టడం District Boards బాధ్యత. District Boards వారు నిశ్చయించుకుంటే ¼ grant, ఒకప్పుడు ½ grant ప్రభుత్వం ఇస్తుంది.

### MARBLE STONE MINES OR QUARRIES IN PALNAD TALUK

* 49. Q. Sri K. Subba Reddi:—Will the Hon. the Minister for Education and Industries be pleased to state whether there are any marble stone mines or quarries in Palnad Taluk, Guntur District, as per geological reports?

The Hon Sri S. B. P Pattabhirama Rao:—
Yes, Sir.

Sri K. Subba Reddi — ప్రస్తుతం పల్నాడు తాలూకాలో marble stones గృహపరిశ్రమగా జరుగుతున్నది Private వ్యక్తులు యీపరిశ్రమ అభివృద్ధికి ఏర్పాటుచేస్తే ధనసహాయం చేస్తారా?

The Hon Sri S. B P Pattabhirama Rao — ఆ ప్రశ్న ప్రభుత్వానికి ఎవరైనా దరఖాస్తుపెడితే ఆలోచన చేస్తాము

Sri M. R. Appa Rao:— Will Government consider the construction of a memorial to Sri Potti Sriramulu somewhere in Kurnool town, so that he may have a grand memorial with our own marble stone and all that

The Hon. Sri S. B. P. Pattabhirama Rao:— That will be considered separately.

Sri T. Nagi Reddi:— ఈ geological report ప్రకారం అక్కడ వున్నటువంటి stone mines యొక్క quality, quantity ఎంతో చెప్పబడినదా? ఆ పరిశ్రమ అభివృద్ధి చేసుకోడానికి వీలయిన ప్రదేశాలగురించి ఆ రిపోర్టులో వున్నదా? వుంటే ఏచర్య తీసుకోదలచుకున్నారు?

The Hon. Sri S. B. P. Pattabhirama Rao:—పల్నాడుతాలూకా రెంటచింతల అనేగ్రామ ప్రాంతములో దాదాపు 150 ఎకరాల విస్తీర్ణములో యీవిధమైన stone వున్నదని ఒక రిపోర్టు వున్నది. అందులో marble stone is not of the white variety అంటే తెల్ల marble కాదని రంగురంగులుగా ముఖ్యంగా ఆకుపచ్చ కొంచెం ఎరుపు వివిధవర్ణాలుగా marble వున్నదని రిపోర్టులు వచ్చినవి. ఒక కంట్రాక్టరు సి. వెంకటరెడ్డిగారు బెజవాడ merchant licence కు apply చేశారు Grant చేశాము వారు పని ప్రారంభిస్తారని ఆశిస్తున్నాం.

Sri A. Venkataramayya.— Co-operative basis మీద ఎక్కడయినా పెట్టినప్పుడు co-operative societies కు సహాయం చేస్తారా?

The Hon Sri S. B. P. Pattabhirama Rao:— పెడితే కదండీ? ఏదయినా పెడితే అప్పుడు అడగాలి.

Sri Vavilala Gopalakrishnaiah:— ఇప్పుడు అక్కడ marble stones మొట్టమొదట monopoly గా ఒకరికి యిచ్చినట్లు పేర్కొన్నారు. Marble stones పేరుతో పొలం తీసుకున్నాడు కనుక second-rate ordinary slabs నుకూడా marble stone అని railway వారు declare చేసి టన్నుకు 850 రూపాయలు కట్టమంటారు Marble stone గుత్తకు తీసుకున్నాడుకనుక అదితప్ప మిగతావి marble కాదని declare చేస్తే బాగుంటుందనే దానినిగురించి ఆలోచిస్తారా?

**The Hon. Sri S. B. P. Pattabhirama Rao:—** వారు చెప్పింది లిఖితరూపంగా పంపిస్తే పరీక్ష చేస్తాం. ఒకవిషయం మనవిచేయాల్సి వుంది. ఇట్లాంటివి ఒకరికే యిచ్చినట్లయితే ధనికవర్గానికి monopoly యిచ్చినట్లు మాట్లాడుతారు. Industry develop చేయడం ఎట్లా? గృహపరిశ్రమలకు ప్రోత్సాహం చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా వున్నది. రెండువైపులా ప్రయత్నం చేస్తేనేతప్ప పరిశ్రమ ముందుకు పోదని హెచ్చరిస్తున్నాను.

**Sri D. Dasarathararamaiah:—** ఈ చలువరాతికి మనదేశంలో మంచి market వున్నదా అనే commercial aspect ప్రభుత్వం ఆలోచిస్తున్నదా? ఆలోచిస్తే ఎటువంటివిధంగా encourage చేయదలచుకున్నది?

**The Hon. Sri S. B. P. Pattabhirama Rao:—** Mines లో పనిచేసేవారందరికి ఏవిధంగా encouragement యిస్తున్నామో mining అనుభవంగల దశరధరామయ్యగారు అడగడం చాల విచిత్రంగా వున్నది.

**Sri K. Subba Reddi:—**యీ చలువరాతి పరిశ్రమ పల్నాడుల్లో చేతి పరిశ్రమగా సాగుతున్నది. ఈ చేతిపరిశ్రమకు ప్రభుత్వంవారు సహాయం చేస్తారా? పెద్ద కంట్రాక్టరు వెంకటరెడ్డిగారికి యివ్వడంతో ఆగకుండా చిన్న చేతి పరిశ్రమలకు సహాయం చేయడానికి ప్రభుత్వంవారు ఆలోచిస్తారా?

**The Hon. S. B. P. Pattabhirama Rao:—** గృహ పరిశ్రమలకు చిన్నచిన్న పరిశ్రమలకు తప్పకుండా సహాయం చేయడానికి కంకణం కట్టుకున్నాం. ఎవరైనా చేతి పరిశ్రమలతో ముందుకువస్తే మేము వెనుకంజ వేయము. ఉపోద్ఘాతాలు ముగించి ముందుకు రావాలి.

**Sri M. Veerabhadram:—** Geological Department వారు యిచ్చిన report లో ఏరకమైన పరిశ్రమ అభివృద్ధి చేయువచ్చునని చెప్పారో శలవిస్తారా?

**The Hon. Sri S. B. P. Pattabhirama Rao:—** అది మీరు ప్రత్యేకమైన ప్రశ్నగావేస్తే జవాబు తెప్పిస్తాము.

**Sri R. Lakshminarasimham Dora:—** In what way do Government propose to assist the cottage industry in marble?

**The Hon. Sri S. B. P. Pattabhirama Rao:—** In whatever way the industry thinks the State can help it and the State's resources and finances permitting, they will support this cottage industry.

**Sri T. Nagi Reddi:—** In whatever way అని చెప్పారు పోని వ్యక్తి. Geological report ను సభ్యులకు అందజేసే ఏర్పాట్లు చేయుడానికి ప్రయత్నం చేస్తారా?

Sri S. B. P. Pattabhirama Rao:— అవిధమైన ప్రశ్న వచ్చినప్పుడు దానికి సంబంధించిన విషయాలు రిపోర్టునుండి చదువుతాను

Sri T. Nagi Reddi.—ఆ రిపోర్టు మాకందరికి supply చేయడానికి ప్రయత్నం చేస్తా రా?

The Hon. Sri S. B. P. Pattabhirama Rao.— అసలు యీ రిపోర్టు వచ్చిందో లేదో తెలియకుండా ప్రశ్నవేస్తే ఎట్లాగండీ?

Sri S. Narayanappa:—చలవరాతి పరిశ్రమ విషయంలో Geological Survey Report వచ్చిందన్నారు దానిలో బంగారుగనులు, వజ్రాలగనులుగురించి వున్నయా?

The Hon. Sri S. B. P. Pattabhirama Rao:— బంగారుగనుల సంగతి నాకు తెలియదు. కొన్ని పరిశ్రమల విషయంలో యీ గనులు ఏవిధంగా పనికి వస్తాయో ఆంధ్రప్రభుత్వానికీ విచారణకు వస్తే survey చేయించాలని కేంద్రప్రభుత్వానికి ఒక విజ్ఞప్తి పంపించాము. పంపిస్తే 1954 మొదటలో కేంద్రప్రభుత్వం మీ అభిప్రాయం తెలియచేయమని అడిగారు. May 1954 లో సూచన చేశాము. ఆ తరువాత బెంగుళూరులో యీమధ్య Conference of Central Ministers కు మనయొక్క representative వెళ్లగా ఒక సమావేశం'జరిగింది. ఆ సమావేశంలో మనం సూచించిన సూచనలు అంగీకరించారు. త్వరలో Geological department మనం సూచించిన అయా ప్రదేశాలలో తప్పకుండా పని చేస్తారని ఆశిస్తున్నాను.

Sri D. Dasaratharamaiah:—మంత్రిగారు నాకు minings లో అనుభవం వున్నదని చెప్పారు. అది నిజమేఅయినా నాకు marble stone విషయం తెలియదు. కాని గూడూరు సిరమిక్ ఇన్‌స్టిట్యూట్‌లో తయారయిన వస్తువులు కర్నూలులోని ప్రభుత్వ భవనాలలో ఉపయోగించలేదని అనుభవం వున్నది. అందుకనే market వున్నదా? ఏమి encouragement యిస్తారని అడగవలసి వచ్చింది.

The Hon. S. B. P. Pattabhirama Rao:— వారు చాలా పొరపాటు అభిప్రాయంతో వున్నారని వారికి తెలియచెప్పాలి. గూడూరు సిరమిక్ యిన్‌స్టిట్యూట్‌లో తయారయిన sanitary ware అంతా ప్రభుత్వ కట్టడాలలో ఉపయోగించడానికి కంకణం కట్టుకున్నాం అని మనవి చేస్తున్నాను. మన ఆంధ్రదేశంలో వున్నటువంటి ధనికవర్గం ప్రోత్సాహంచేస్తే చాల లాభం కలుగుతుందని మనవి చేస్తున్నాను.

Sri K. Veeranna Padal:—విశాఖపట్టణంజిల్లా agency పెదకోట గ్రామంలో marble stone, పచ్చలు, వజ్రాలు వున్నాయని Advisory Government వారు చూచారు. ప్రభుత్వం దీనిని పరిశీలిస్తుందా.

The Hon. Sri S. B. P. Pattabhirama Rao :— వారు నాకు యీవిషయమై దరఖాస్తు పెడితే తప్పకుండా పరిశీలిస్తాము.

### REPRESENTATION REGARDING THE AYACUT UNDER MUNIYERU IRRIGATON SYSTEM

* 50-Q.- Sri V Rama Rao:—Will the Hon. the Minister for Local Administration and Agriculture be pleased to state:

(a) Whether the Government have received any representation that the ayacut under Muniyeru Irrigation System (Krishna district) be included under Intensive Manuring Scheme; and

(b) If so, the action taken thereon?

The Hon. Sri P. Thimma Reddi:— (a) Yes, sir.

(b) During the current year the Intensive Manuring Scheme has been extended to all taluks in all districts of the State.

(a) అవును.

(b) రాష్ట్ర విస్తీర్ణంగా ఈ Intensive Manuring Scheme ను ఈ సంవత్సరం పెట్టాము.

Sri V. Rama Rao:— ఈ Intensive Manuring Scheme లో వచ్చే ఎరువులుకూడ ఈ tender firms వారు cash sales కు అమ్ముకోడానికి అవకాశం ఉండడంవల్ల, ఒకవైపున, Demonstrators sanction చేసిన loans అలాగా వుండిపోతుంటే, రెండవవైపున ఆ ఎరువులను cash sales కు అమ్ముకోవడం జరుగుతున్నది. అప్పులు sanction అయికూడ ప్రయోజనంలేకుండా యున్నది. కాబట్టి, ప్రభుత్వము ఈ విషయంలో చర్య తీసుకొని రైతులకు అప్పులు త్వరగా అందే టట్లు చేస్తారా?

The Hon. Sri P. Thimma Reddi:—అసలు ఈ manure sales కు సంబంధించి, దాదాపు 3 కోట్ల, 75 లక్షల రూపాయలు విలువగలిగిన manure మనకు వస్తుంది. కాని, ప్రభుత్వము అప్పులకు ఏర్పాటుచేయడం ఒకకోటి 25 లక్షలు మట్టుకే. అందువల్ల cash sales కు అమ్మకపోయినట్లయితే చాలా ఎరువు నిలిచి పోతుంది. కనుక అప్పులకు cash sales కు రెండిటికి అవకాశముండాలి.

Sri K. Venkaiah:—అప్పులు grant అయినటువంటివారికికూడ ఎరువులు లేవుఅనే కారణంచేత డబ్బు ఇవ్వకుండా ఆపడం జరుగుతున్నది. ఆ ఎరువులు లేకపోవడంవల్లనే ఆరకంగా ఆపడమనేటటువంటిది జరుగుతున్నది కనుక ఈ Tender Firms వాళ్లను cash sales కు అమ్మవద్దు అని, cash sales ఆపివేసి ఈ loans ను వాళ్లకు వెంటనే ఇప్పించే ఏర్పాటు చేస్తారా?

The Hon. Sri P. Thimma Reddi:— అప్పులు ఎవరికైనా ఇచ్చే దానికి అవకాశమున్నది. ఎవరైనా cash తీసుకొనివస్తే, వాళ్ళకు అమ్మవచ్చు. అప్పులు తీసుకొనివస్తే, వారికికూడఅమ్మవచ్చు. ఎందుకంటే బీదవాళ్లుకూడ cash కు కొనుక్కొవచ్చును. ఇతరులుకూడ cash కు కొనుక్కొవచ్చును. కనుక cash కు గాని, అప్పులకుగాని అమ్మటానికి అవకాశమున్నది. ఎరువులు ఉన్నంతవరకు ఎవరికైనాసరే అమ్ముతారు. లేనప్పుడు లేదు అని చెప్పతారు.

4th November 1954]

Sri V. Rama Rao:— Sanction అయిన loans ఉన్నప్పుడు, ఆ ఉన్న stocks లో loans వారికి ఇచ్చినతరువాత, cash sales కు అమ్ముకునే ట్లు ఉత్తరువులు ఇస్తారా?

The Hon. Sri P. Thimma Reddi.— అది ఏయేఊర్లలో జరిగిందో చెపుతే ఆవిధంగా చేస్తాము.

Sri M. Lakshmanaswamy:— రామారావుగారు అడిగిన ప్రశ్నకు మంత్రిగారు జవాబుచెబుతూ ఏయేఊర్లలో ఆవిడంగా జరిగిందో చెప్పమన్నారు క్రిందటి సంవత్సరం క్రిష్ణాజిల్లాలో నందిగామ తాలూకాలో sanction అయిన loans లో, ఏకారణంచేత వాళ్లకు loans sanction అయినప్పటికి, distribution సగానికి సగముకూడ జరగలేదుఅని మంత్రిగారిని అడుగుతున్నాను దీనికేమి సెలవిస్తారు.

The Hon. Sri P. Thimma Reddi.— ఇది 54 వ సంవత్సరం, 53 కాదు ఎరువులు పోయిన సంవత్సరం ఎక్కడైనా తక్కువ సప్లయి అయి ఉండ వచ్చు. జరిగే సంవత్సరం ఏక్కడైనా ఇబ్బందులు ఉంటే నాదృష్టికి తీసుకొనిరమ్మని చెప్పుతున్నాను.

### REPRESENTATION FROM RAMARAJULANKA F L. C. SOCIETY FOR GRANT OF LANKA LANDS

*51 Q. Sri Ganji Nageswara Rao :—Will the Hon. the Minister for Land Revenue be pleased to state ;

(a) Whether the Government have received any representation on 15th June 1954 from Ramarajulanka Field Labour Co-operative Society (Razole taluk) requesting to grant those lanka lands cultivated for about 20 years by the same society ; and

(b) if so, the action taken thereon ?

The Hon. Sri K. Koti Reddi :—(a) Yes.

(b) The request has not been complied with because the lankas applied for by the Adi Andhra Field Labour Co-operative Society Ramarajulanka are already under lease to the Ali Casts Field Labour Society of the case village upto the end of Fasli 1364 and are not therefore available for lease to the Adi Andhra Field Labour Co-operative Society, Ramarajulanka.

(a) అవును.

(b) ఈ లంక ఇదివరకే మూడు సంవత్సరములు ఒక Field Labour Society కి ఇచ్చినాము. అది ఇంకా జరుగుతూఉన్నది. దాని period అంతము అయిపోతేనేగాని ఇంకొకదానికి ఇచ్చేదానికి వీలుఉండదు.

Sri G. Nageswara Rao:—అధ్యక్షా! ఈ society ని మొన్ననే 20-8-54 న ప్రభుత్వమువారు తీసివేశారు. దాని merits మీద లంకలు ఇస్తామని

[4th November 1954

అన్నారు. అయితే ఈ సంవత్సరం ఒక లంక lease కు వచ్చింది మంత్రిగారు అసలు ఏ లంక lease కు రాలేదన్నారు. Western లంక north bit 37 ఎకరాల 94 సెంట్లు ఈ సంవత్సరం lease కు వచ్చింది ఒక M. P. గారు నేను కలెక్టరును కలుసుకొని అడిగితే grant చేస్తామని చెప్పారు. ఆ మరునాడే ఆ Society President గారు Secretary ని పంపితే ఆ లంకలు తాశీల్దారు all castes societies కి ఇచ్చామని చెప్పారు. మేము అడిగినరోజు అది grant చేసియుండలేదు. కలెక్టరు grant చేస్తామని చెప్పాడు. ఈ విషయంలో ఏమైనా చర్యతీసుకొంటారా?

The Hon. Sri K. Koti Reddi.—దీనికి వేరే ప్రశ్నవేస్తె జవాబు చెప్పవచ్చు. మీరు చెప్పేదేమో నాకు సరిగా అర్థంకాలేదు అయినా చెప్పుతాను. ఈరామ రాజు లంక అనేది ఇదివరకే పలానావారిపేర ఉన్నది. అది ఇంతవరకు జరుగుతూ ఉంది. దాని period 3 సంవత్సరాలు అయిపొయ్యేంతవరకు ఇతరులకు ఎట్లా ఇవ్వ డానికి వీలుంటుంది. ఆ lease period అయిపోయిన తరువాత ఇతరులకు ఇవ్వ వచ్చు. ఇంక ఎక్కడనో ఉండేది ఎందుకు ఇవ్వకూడదంటే, దానికి వేరే ప్రశ్నవేయండి. జవాబు చెప్పుతాను.

Sri C. Sivasankara Reddi.—ఈ Field Labour Society కి భూములు మంజూరుచేసే విషయంలో Revenue Department కు, Co-operative Department కు తగినంత సామరస్యం లేకుండా ఉన్నది. కాబట్టి ఈ Revenue Department వారి అనవసరమైన జోక్యాన్ని అరి కట్టడానికి ప్రభుత్వము పూనుకొంటుందా ?

The Hon. Sri K. Koti Reddi:—అటువంటిదేమి లేదండి. వారు బాగానే ఉన్నారు.

Sri G. Nageswara Rao:—అధ్యక్షా! మంత్రిగారు ఇంకా ఆ లంకలన్నీ కూడ all castes societies కి lease లో ఉన్నాయని, ఈ సంవత్సరం lease కు ఏది రాలేదని అన్నారు. తక్కిన లంకలు lease లో ఉన్నమాట నిజమే. కాని ఈ సంవత్సరం western లంక north bit lease కు వచ్చింది. దానిని కలెక్టరు గారు ఇస్తామని ఒప్పుకొన్నారు. తరువాత ఆ లంకల తాశీల్దారును అడిగితే, all castes society కి ఇచ్చేసినామని అన్నారు. మేము దాని విషయమై represent చేసుకొనే టప్పటికి, ఆ లంకను వాళ్ళకు confirm చేయలేదు. దానికి ఈ సంవత్సరంతో lease అయిపోయింది. దాన్ని రామరాజులంక సొసైటీకి ఇవ్వాలి. ఇస్తామని కలెక్టరు ఒప్పుకొన్నప్పటికిని లంకల తాశీల్దారు ఎందుకు ఇవ్వలేదు? ఈ విషయంలో దర్యాప్తు చేస్తున్నారా అని అడుగుతున్నాను.

The Hon. Sri K. Koti Reddi:—ఈ లంక విషయమే నాకు కలెక్టరు దగ్గరనుంచి వచ్చిన information బట్టి చెపుతున్నాము. దానికి lease మూడు సంవత్సరములు. అది ఇంకా జరుగుతూ ఉన్నది. Auction వేసిన తరువాత అది confirm కాకముందే పెట్టారో లేదో తెలియదు. Information కావాలంటే అడిగి చెపుతాను. Auction అయితేమాత్రం కొన్నవాళ్లకు, అంటే highest bidder కు, ఇవ్వకపోతే, రెండవతూరి ఎవరుకూడ రారు. Auction లో highest bidder కు ఇవ్వవలసి యుంటుంది. అట్లుగాక, ఇష్టం వచ్చినవారికి ఇస్తె, రెండవతూరి "కోటిరెడ్డి

గారు తను ఇష్టం వచ్చినవారికి ఇస్తారు'' అని ఎపరురారు. అందుచేతనే డింట్లో ఒక పద్ధతి, ఒక విధానం అవలంబించవలసి యున్నది.

### INSTITUTIONS FOR JUVENILE REFORMATION IN STATE.

* 52. Q.—Sri S. Vemiah .—Will the Hon. the Minister for Finance and Law be pleased to state :

(a) Whether there are institutions for juveniles reformation in the State.

(b) If so, the number of such institutions and the number of girls in them, and

(c) Whether there are any private institutions for this purpose in the State ?

The Hon. Sri T. Viswanatham :—

(a) No, Sir.

(b) Does not arise.

(c) No, Sir.

(a) లేదు

(b) అక్కరలేదు.

(c) లేదు.

Sri S. Vemiah :—Will the Government consider the desirability of constructing these institutions in our State?

The Hon. Sri T. Viswanatham :—చేస్తామండి. ఈ సంవత్సరం ఆరంభం జరుగుతుంది మరి 2, 3 ఏళ్లలో మనము కావలసినన్ని కట్టుకొంటాము.

### HOUSE-SITE APPLICATIONS OF HARIJANS IN ANANTAPUR DISTRICT

*53 Q. Sri T. Lakshminarayana Reddi :—Will the Hon. the Minister for Planning and Public Health be pleased to state the number of house-site applications of Harijans pending in Anantapur district ?

The Hon. Sri D. Sanjivayya :—

Sri T. Lakshminarayana Reddi:— ఎన్ని అర్జీలు వచ్చాయి, దీని పైకి dispose అయినటువంటివి ఎన్ని, తాలూకా వారీగా?

The Hon. Sri D. Sanjivayya:— అసలు అడిగింది dispose కానటువంటివే అనుకోండి, ఇవి 87. తాలూకా వారీగా చెప్పాలంటే చెపుతాను.

మడకశిర 9

హిందూపురం 23

తాడిపత్రి 2

ఉరవకొండ 12

[4th November 1954

పెనుకొండ 1
ధర్మవరము 7
రాయదుర్గము 1
అనంతపురము 19
గుత్తి 19
కళ్యాణదుర్గము } pending లేదు.
కదిరి

Sri T. Nagi Reddi:— ఇవి ఎప్పుడు ఎప్పటినుంచి పెండింగ్‌లో ఉన్నాయండీ? 47, 45, 43, 42 వ సంవత్సరములనుంచీకూడా పెండింగ్‌లో ఉన్నాయా? లేక ఈ సంవత్సరంలోమాత్రమే యిచ్చినవి పెండింగ్‌లో ఉన్నాయా?

The Hon. Sri D. Sanjivayya:— ఇవి చాలాకాలంనుంచి యిచ్చినవి. పెండింగ్‌లో ఉన్నాయి. ఈ సంవత్సరంలోనివి కొన్ని ఉంటాయి. మొత్తం 87 applications pending లో ఉన్నాయి కాని ఆ ఒక్కొక్కదానికి ఏఏ తేదీనుంచి pending లో ఉన్నదని ప్రతిదానికి తేదీ చెప్పాలంటే ప్రభుత్వందగ్గర సమాచారం లేదు. తెప్పించమంటే తెప్పించుతాము.

Sri C. Subbarayudu:— ఇవి తొందరగా పరిష్కారం చేయడానికి చర్యలు తీసుకుంటారాండి?

The Hon. Sri D. Sanjivayya:— ఇందుకనే ప్రభుత్వం వీటిని వెంటనే పరిష్కరించడానికే additional తహసీల్దార్లను appoint చేయాలని ఆలోచిస్తున్నది. త్వరగా వారిని appoint చేస్తే ఇవి అన్నీ finish చేయవచ్చు.

Sri P. Venkatasubbaiah:—ఈ 87 applications ఏ ఏ కారణాల చేత pending లో ఉన్నాయో సెలవిస్తారా?

The Hon. Sri D. Sanjivayya:—ఈ 87 application లకు తేదీలను చెప్పడానికే సమాచారం లేనపుడు ఒక్కొక్క దానికి ఒక్కొక్క కారణం చెప్పడం కష్టమేమో ననుకుంటాను.

Sri Saka Venkata Rao:—దీనికి ఒక ప్రత్యేక తహశీల్దారును వేయాలని అంటున్నారు. ఇంతకుముందు చాలాకాలం నుంచికూడా మంత్రిగారు ఇందులో వచ్చే టటువంటి ఇబ్బందులగురించి విని ఉండడం జరిగింది. Technical objections ను తొలగించాలని చెప్పారు. ఇక ఆ చట్టాన్నికూడా సవరించుతామన్నారు. ఇంతవరకు దీనిని సవరించినట్లు కన్పించదు. వెంటనే దీనిని సవరించి హరిజనులకు ఇళ్ళ స్థలాలు వచ్చేటట్లు చూస్తారా?

The Hon. Sri D. Sanjivayya:—సవరించడం ఆలోచించినాం, బిల్లు తయారుగా వుంది. కాని ఈ బిల్లుకు సవరణ జరిగినాకూడా ఆలస్యం కావడానికి అవ కాశం ఉంది అందువల్ల staff అదనంగా కావాలని ప్రభుత్వం అనుకుంటూంది కాబట్టి Additional Tahsildars ను వేయడం మంచిదనుకుంటున్నాం. కాని అది ఆర్థిక పరిస్థితుల దృష్ట్యాకూడా ఆలోచించవలసినటువంటి అవసరం ఉంది.

Sri G. Rama Rao:— రాష్ట్రం అంతటాకూడా ఈవిధమైన అప్లికేషన్లు ఉన్నాయి. మొత్తంమీద 13 లక్షల రూపాయలను కేటాయించామంటున్నారు. దీనిని అన్ని జిల్లాలకు అపుడే distribute చేశారా? Allot చేసినట్లయితే requsition చేసి house sites ను యిప్పిస్తే ఈబాధ తప్పిపోతుంది ఈ 13 లక్షలతో మార్చి లోగా ఈ house sites ను requisition చేసి యిప్పిస్తారా?

The Hon. Sri D. Sanjivayya:— ఈ 13 లక్షల రూపాయలలో ప్రతి జిల్లాకుకూడా కొంత ఇవ్వబడింది. ఈ పనులేవో త్వరగా చేయడానికి, requisition అని ఏదో అన్నారు. అదికూడా విశదంగా, తరువాత ఇవన్నీ నాకుచెప్తే నేను దీనిగురించి ఆలోచిస్తాను.

Sri P. Gunnayya:— అధ్యక్షా! ఈ నివేశన స్థలాలనుగురించి కేటాయించబడిన 13 లక్షల రూపాయలను ఖర్చు పెట్టడానికి తహశీల్దారులను వేయిస్తామంటున్నారు. ఆ తహశీల్దారులను వెయడానికి ఎన్నినెలలు పడుతుంది. లేకుంటే ఎన్ని సంవత్సరములకాలం పడుతుందో మంత్రిగారు సెలవిస్తారా?

The Hon. Sri D. Sanjivayya:— కొన్ని నెలలేకాని సంవత్సరములు మాత్రం కాదని చెప్తున్నాను.

SPECIAL GEO-PHYSICAL SURVEY OF CERTAIN DISTRICTS.

*54 Q. Sri V. Rama Rao :—Will the Hon. the Minister for Education and Industries be pleased to state:

(a) Whether there is a proposal to recommend to the Union Government to conduct a special geo-physical survey of certain districts; and

(b) if so, the names of those districts?

The Hon. Sri S. B. P. Pattabhirama Rao :—(a) The Government have recently suggested to the Government of India the geo-physical investigation of a number of places in the State for certain minerals during the field season of the Geological Survey of India for 1954-55.

(b) The districts are Nellore, Krishna, Guntur, West and East Godavari, Visakhapatnam, Srikakulam and Kurnool and Agency tracts.

Sri T. Nagi Reddi:—అధ్యక్షా! ఈ geo-physical survey లో వజ్రాలు, బంగారం దొరికేటటువంటి అనంతపురం జిల్లాను ఎందుకు మినహాయించారు? ఆ మినహాయింపుకు కారణం, ఆంధ్ర ప్రభుత్వానికి అవి అక్కడ వున్నాయని తెలియకా?

The Hon. Sri S. B. P. Pattabhirama Rao:—మినహాయింపులు నాకు తెలీదండీ. వజ్రాలలాంటివారు, వజ్రతుల్యులు మీరు ఇక్కడ ఉన్నారని వదిలివేశారేమో నాకు తెలియదు. కాని, అసలు విషయం ఏమిటంటే, డిపార్టుమెంట్

వాళ్లు ఇక్కడ మనకన్న technical knowledge కల్గినటువంటివారు, ఇటీవల జరిగిన బెంగుళూరు సమావేశంలో ఇవికూడా include చేశారు. కనుక మీరు చెప్పిన సందేహాలన్నీకూడా దీనితో తీరిపోయుంటాయి.

Sri N. Sivarami Reddi.—కడప జిల్లాలో ముఖ్యంగా పులివెందుల తాలూకాలో Barytes Asbestos, ఉత్పత్తి అవుతున్నపుడు ఇంకా ఇనుపరాళ్లు చాలా దొరుకుతున్నా కూడా ఆ జిల్లాను ఎందుకు చేర్చలేదో చెప్తారా ?

The Hon. Sri S. B. P. Pattabhirama Rao:—ఇప్పుడు చేర్చినంతవరకు ఏమాత్రం పని జరుగలేదు. అన్నీ ఒకసారి చేరిస్తే పని ఎక్కువ జరగదు. అది next survey list లో చేర్చబడుతుంది.

Sri G. Latchanna:—ఇందాకా మంత్రిగారు ప్రతిపక్ష సభ్యులను వజ్రాలతో పోల్చారు. మంత్రివర్గాన్ని వైడూర్యాలతో పోల్చవచ్చా.

(No reply)

FISHING RIGHTS IN KRISHNA DELTA IRRIGATION CHANNELS

* 55-Q. Sri S. Vemiah :—Will the Hon. the Minister for Local Administration and Agriculture be pleased to State :

(a) Whether it is a fact that the Government restricted the fishing rights in Krishna Delta Irrigation Channels; and

(b) if so, what the restrictions are ?

The Hon. Sri P. Thimma Reddi :—

(a) Yes, Sir.

(b) The restrictions are :

(1) No person shall fix any fixed engines or basket traps, Konduvala, mavulu, and mathala garrilu on the main channels, distributaries, tributaries, drains and all small channels issuing therefrom in the Krishna Deltaic area between the 1st day of July and 31st day of October every year (both days inclusive); and

(2) No person shall capture by any contrivance or method any of the fish viz., Walugo, Malugu, fresh water eels, Bocha etc. which measures less than 6 inches in length.

కృష్ణాజిల్లాలోని ఇర్రిగేషన్ channels అన్నిటిలో చేపలనుపట్టటం జూలై 31 వ తేదీనుంచి అక్టోబరువరకు నిషేధించబడింది ఇక్కడ చేపలనుపట్టటం ఎందుకు నిషేధించబడిందంటే ఇక్కడ సన్నసన్న పిల్లలు ఉంటాయి. అవి పెద్దవయేవరకూ కాక, ఈలోపలే వాటిని పట్టేటట్లుఉంటే చేపలేలుకుండా పోతాయనే ఉద్దేశ్యంతో 8 అంగుళాలకు తక్కువ పొడవుగల చేపలను పట్టకూడదని నిషేధించబడింది. 8 అంగుళాలవి, అంతకుపైన ఉన్నవాటిని పట్టుకోవచ్చు.

Sri G Bapanayya —ఆర్యా! కాలవల్లో 8 అంగుళాల చేపలు ఎప్పుడూ పెరగవు, చెరువులలోమాత్రం పెరుగుతాయి. ఈ నిషేధంవల్ల మామూలుగా వ్యవసాయ కూలీలు గర్రులు, మావులు పెట్టుకొని జీవించేందుకు వీలులేకుండా ఉంటుంది. లంచగొండితనం పెరుగుతుంది. అందువల్ల ఈ నిషేధాన్ని తీసివేయడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా?

The Hon Sri P. Thimma Reddi —లంచగొండితనం పెరుగుతుందని విత్తనపుగింజలు ఏరుకొని తినేస్తామంటే పైరులుండవు చిన్నచిన్న చేపలు వుంటే కొంత కాలానికవి పెద్దవవుతాయి. విత్తనాలను తినేస్తాం కరువుగా ఉంది అంటే మికు ముందు కాలానికి ఆచేపలుకూడా దొరకనటువంటి position వస్తుంది. అందుచేత ఈ నిషేధాన్నిమట్టుకు తొలగించడానికి వీలులేదు.

Sri Ch. Lakshminarasa Raju:—అధ్యక్షా! ఒక variety రొయ్య అనేటటువంటి చేపలు రెండు అంగుళాలకు ఎక్కువ ఎప్పుడూ పెరగవు. ఒక ఏడున్నా అంతే నూరేళ్లున్నా అంతే అలాంటి వాటినికూడా పట్టుకొని తినడానికి అవకాశమివ్వకపోతే అవి వృధాగా చచ్చిపోతాయి. అందుచేత అలాంటివాటిని పట్టుకోటానికి అవకాశం యిప్పించవలసిందని అడగవచ్చునా?

The Hon. Sri P. Thimma Reddi:—ఒకరకం చేపలకు ఉత్తర్వు ఇచ్చేటట్లుగా ఉంటే, ఉండే అన్నిరకాల చేపలనన్నిటిని కాజేస్తారు. అవకాశం దొరికితే అన్నిరకాలని పూర్తిచేస్తారని, ఎక్కడైనా నందుదొరికితే దానిని వదలిపెట్టకుండా పూర్తిగానే వినియోగిస్తారని నాకు తెలుసు. అందుచేత అవకాశము యివ్వలేమని నేను మనవి చేస్తున్నాను.

COMMITTEE FOR LAND REFORM IN THE STATE.

*56 Q. Sri S. Vemiah :—Will the Hon. the Minister for Land Revenue be pleased to state :

(a) Whether the Government have appointed a Committee for Land Reforms in the State ; and

(b) if so, the names of the members of the Committee?

The Hon. Sri K. Koti Reddi :—(a) Yes.

(b) The names of the members of the Committee are :

(1) Sri Lakkaraju Subba Rao, B. A., B. L., (Hon.) B. Litt, Advocate, Kakinada, Chairman.

(2) Sri Rokkam Lakshminarasimham Dora, M. L. A., Srikakulam.

(3) Sri B. S. Murthy, M. P.

(4) Sri P. R. Rami Reddi, I. A. S., Retired Director of Agriculture, Bangalore.

(5) Sri G. Nagabhusanam, B.A., B.L., M.L.A., Advocate, Anantapur.

అధ్యక్షా! ఈ కమిటీ సభ్యులు శ్రీ లక్కరాజు సుబ్బారావు B. A., B. L. Litt., శ్రీ రొక్కం లక్ష్మీ నరసింహం దొర M.L A., శ్రీ B. S. Murthy, M. P. Sri P. R. Rami Reddi, Retired Director of Agriculture., Sri G. Nagabhushanam B. A. B. L., M. L. A., Advocate.

Sri M. Narayanaswamy :—అయ్యా ఈ కమిటీలో ఈ సభ్యులను నియమించామని చెప్పారు. వారికి ఈ land reforms లో ఉండే ప్రత్యేక నిపుణత్వం ఏమిటో సెలవిస్తారా ?

The Hon. Sri K. Koti Reddi:—ఏ నిపుణత్వం కావాలో మీరు ఏదైనా దీనికీ principle ఉందీ అని చెప్తే దాని ప్రకారం వారికి నిపుణత్వం ఉందో లేదో అని చెప్పగలను. Land reforms లో తగిన అనుభవం, కావలసిన చతురత్వం, కావలసినంత జ్ఞానం ఉన్నదని అనుకొన్నవారినే మేము ఏర్పాటు చేశాము.

Sri K. Ranga Rao:—ఇప్పుడు ఒకచిన్న విషయాన్ని ఎందుకు దృష్టిలోకి తీసుకోలేదో తెలియజేస్తారా ? అదేమిటంటే, దీనిని గురించి ఆంధ్రరాష్ట్ర రైతుసంఘం అనేక సంవత్సరాలినుంచి పనిచేస్తూ వ్యవసాయ రైతులతో సంబంధం కలిగిఉంది వారి పరిస్థితులను అవగాహన చేసుకొనేటటువంటి వారికి, అనుభవంగల రైతులకు ఇందులో ప్రాతినిధ్యం ఎందుకు యివ్వలేదో శెలవిస్తారా ?

The Hon. Sri K. Koti Reddi:— ఇందులో రైతులూ ఉన్నారు, కూలిజనుల representatives ఉన్నారు. మీలాంటి భూస్వాములున్నారో లేదోకాని భూములు కలిగినవారు ఉన్నారు, అన్ని తరగతుల మనుషులు ఉన్నారు. అన్ని విధాలైన జ్ఞానం కలిగినవారే అందరూకూడా.

Sri V. Sri Krishna:— అసలు ఈ వేసిన అయిదుగురు సభ్యులలోను ఇంతవరకు ఎప్పుడైనా land reform కావాలని చెప్పి ప్రకటించినవారు ఎవరైనా ఉన్నారాండి?

The Hon. Sri K. Koti Reddi:— కావలసినవారిని అందరిని వేసినట్లయితే, ఇదివరకే వాళ్ళకు తెలిసివుంటే అందరూకూడా వచ్చిఉందురేమో. వాళ్ళందరినికూడా నేను సంతోషపరచగలనా? అదిఒకటే criterion కాదని నా నమ్మకం.

Sri P. Pundarikakshacharyulu:— ప్రభుత్వం ఈ committee కి reference ఏమైనా ఇచ్చిందా? Reference ఇస్తే దాని gist ఏమిటి?

The Hon. Sri K. Koti Reddi:— Reference లేకుండా ఎట్లా ఉంటుంది?

4th November 1954]

Sri T Nagi Reddi—అసలు terms చెప్పకుండా కమిటీని వేశారని అనుకుంటున్నాం Terms ఇవ్వకుండా కమిటీనివే. తరవాత ఎంతు నెల్లకో మూడు నెల్లకో terms చెప్పారని అనుకుంటున్నారు అది నిజమేనా?

The Hon. Sri K. Koti Reddi —Terms లేవా?

Sri T. Nagi Reddi —ఆ కమిటి ఏమిచేయాలో చెప్పకనే, కమిటీవేసి మేము ఏమిచేయాలో చెప్పండని మెంబర్లు అడిగిన తరవాత, మీరు ఈపని చేయండని చెప్పారని వినికిడి అది నిజమేనా అని అడుగుతున్నాను.

The Hon. Sri K. Koti Reddi—ఎటువంటి terms ఏర్పాటు చేయాలో మంత్రులకి తెలిసే ఈ terms కు తగినట్లుగా సూచనలను చేయకలిగిన సామర్థ్యంకలవారినే వేశాం.

Sri G. Latchanna —ఇప్పుడు అన్ని విషయాలు తెలిసినవార్ని ఎంచి వేశాం అని చెప్పారు. ఈ land reforms కు సంబంధించి, భూస్వాములు పట్టాదారులు, కౌలువారులు వ్యవసాయ కూలీలు అనే నాలుగు వర్గాలున్నవి. ఈ నాలుగు వర్గాల తరఫున ఈ committee లో ఎవరెవరు ఏ ఏ వర్గాన్ని represent చేస్తున్నారో దయచేసి చెప్తారా?

The Hon. Sri K. Koti Reddi.—B. S. Murthy చాలాకాలంగా వ్యవసాయ కూలీలకు కావలసిన ప్రచారం చేశారు. వ్యవసాయ కూలీల conference లోను, Assembly లోను మాట్లాడారు.

ఇక తక్కినవాళ్లు ఉన్నారు. వారిలో శ్రీ రొక్కం లక్ష్మీనరసింహంగారు ఉన్నారు. మీ కందరకు తెలిసినవారే. వారు రైతులే, ఆ విషయం మీకందరకు తెలియనిదికాదు.

ఇక P. R. Rami Reddi:—రైతుగారు, Director of Agriculture గా చాలా సంవత్సరాలు పనిచేసి retire అయినారు. ఆయనకు ఈ land reforms అంతా తెలుసు

మన నాగభూషణంగారు ఉన్నారు. మీరు అనుకున్నంత పెద్ద భూస్వామికాదు. అసలు భూములు ఉన్నాయా అంటే నాకు తెలియదు. ఆయన రైతుబిడ్డ, శ్రద్ధగా పేదల తరఫున పనిచేసేవారు. అయన్ను special గా వేశాం. ఈ విషయంగురించి చర్చించి సక్రమంగా recommendation చేయకలిగినవాళ్ళనే నమ్మకంతోనే వేశాం.

Sri G. Latchanna:— భూస్వామి కౌలుదార్ల ప్రతినిధికూడా ఉండడం చాలా న్యాయంకదా? వాళ్లిద్దరూ ఉండేట్టు చేస్తారా?

(No Reply)

Sri M. Hanumantha Rao:— అధ్యక్షా! మన ఉప ముఖ్యమంత్రిగారి మాటలనుబట్టి మన మంత్రివర్గానికి దినపత్రికల సంపాదకీయాలమీద చాలా విలువ ఉందని తెలుస్తోంది. కాబట్టి ఈ land reforms committee ని గురించి దినపత్రికలేకాక, వారపత్రికలుకూడా దాన్ని reconstitute చేయడం మంచిదనీ, ఇది సరైన committee కాదని సలహాఇచ్చాయి. దాన్ని పునః పరిశీలిస్తారా?

The Hon. Sri K. Koti Reddi:— ఆ సలహా సరైనదికాదని నా దృఢ విశ్వాసం. మీరంతా చాలా తెలిసినవాళ్లు. ఈ land reforms committee లోని

members అందరు తెలిసినవాళ్లే. వారి నివేదిక అసెంబ్లీలోకూడా discussion కు రావచ్చు. మీకందరికి ప్రశ్నావళి వస్తుంది దానిమీద మీ సంగతిఅంతా తెలుపవచ్చు. ఇంతకీ ఈ land reforms committee చేసిందే మాకు వేదవాక్కు కాదు. Report వస్తే తు చ. తప్పకుండా చేయాలని ఎక్కడాలేదు కాబట్టి మీరు discuss చేయండి, మేముకూడా ఆలోచిస్తాం. అందువల్ల వచ్చే ప్రమాదం ఏమిటో నాకు తెలియదు.

Sri P. Syamasundara Rao:— రెవిన్యూ మంత్రిగారు చెప్పినట్లు ఈ committee చెప్పిందే వేదవాక్కు కానప్పుడు శాసనసభ ఇంతవరకు ఇచ్చిన అభిప్రాయంప్రకారం ఇంతకుముందు కుమారప్ప కమిటీవారు ఇచ్చిన report ఆధారంగా చేసుకొని ఈ సంస్కరణలను తీసుకురాకూడదాండి?

The Hon. Sri K. Koti Reddi — అన్ని పనులు చేయవచ్చు. ప్రభుత్వం ఒకపని చేసినప్పుడు ఎంతవరకు ఎంతమందివల్ల తెలుసుకోవాలో అంతమంది నుంచీ తెలుసుకోవలసి ఉంటుంది. అది చాలా అవసరం. ఇదివరకు వేసిన కమిటీలు ఇచ్చిన నివేదికలు సమగ్రంగా లేదని నేను దృఢంగా చెప్పగలను. అందువల్ల ఈ committee ని వేశాం. మీకందరకూ ప్రశ్నావళి వస్తుంది. మీరందరూ answers పంపించండి.

Sri P. Ranga Reddi:— ఈ కమిటీరిపోర్టు ఇంతకాలంలోపల సమర్పించాలని ఏదైనా కాలనిర్ణయం జరిగిందా? ఇంతవరకు జరిగినదాన్నిబట్టి ఎంత త్వరగా వస్తుందనేది మంత్రిగారు చెప్తారా?

The Hon. Sri K. Koti Reddi:— ఆరునెలల్లో మీ report పంపించమని చెప్పాం. ఆరుమాసాల్లో వస్తుంది.

### INAUGURATION OF THE ANDHRA HIGH COURT.

*57 Q. Sri S. Vemiah :—Will the Hon. the Minister for Finance and Law be pleased to state·

(a) the expenditure incurred by the Government for the inauguration of the Andhra High Court; and

(b) the number of State Guests invited ?

The Hon. Sri T. Viswanadham :—(a) Rs. 14,956-5-9.

(b) 106.

### POST-MORTEM CASES IN NELLORE.

*58 Q. Sri S. Vemaiah:—Will the Hon. the Minister for Planning and Public Health be pleased to state the number of post-mortem cases declared by the Medical Officers in Nellore from 1st January 1954 to 30th June 1954, as (1) murder cases with dangerous weapons, (2) suicide cases and (3) poison cases ?

4th November 1954]

The Hon. Sri N. Sanjivayya :—The information is furnished below

1. Murder cases with dangerous weapons . 1
2. Suicide cases ... 4
3. Poison cases .... .... 2

CERTIFICATE HOLDERS UNDER MINERAL CONCESSION RULES IN THE STATE.

* 59-Q-Sri S. Vemaiah: —Will the Hon. the Minister for Education and Industries be pleased to state the number of certificate holders under Mineral Concession Rules in the State during 1953-54?

The Hon. Sri S. B. P. Pattabhirama Rao :—
The number of holders is:

| | |
|---|---|
| 1953 | ...457 |
| 1954 | ...472 |

GRANT TO VISAKHAPATNAM MUNICIPALITY.

* 60-Q-Sri M. Veerabhadram :—Will the Hon. Minister for Local Administration and Agriculture be pleased to state whether there is a proposal to approach the Union Government for a grant to Visakhapatnam Municipality since the roads, municipal water, etc., are being used by the people employed in the Union Government institution whose population comprises about ⅓ of the population of the town ?

The Hon. Sri P. Thimma Reddi :—The Government of India have been addressed in the matter and their reply is awaited.

విశాఖపట్నం మునిసిపాలిటీవారు గవర్నరుగారికి ఇచ్చిన స్వాగతపత్రంలో ప్రత్యేకంగా కేంద్ర ప్రభుత్వ సహాయం అర్థించారు. ఆ విషయం కేంద్ర ప్రభుత్వానికి వ్రాశాం. ఇంకా జవాబు రాలేదు.

Sri C. V. K. Rao:—ఇంకా కొద్ది మునిసిపాలిటీలుకూడా కేంద్ర ప్రభుత్వ సహాయం అర్థించినప్పుడు ఈ State Government ఏ ఏ మునిసిపాలిటీలకు recommend చేశారో చెప్తారా ?

The Hon. Sri P. Thimma Reddi:—ఇక్కడ మనం విశాఖపట్నం మునిసిపాలిటీనిగురించి మాట్లాడుతున్నాం. విశాఖపట్నం మునిసిపాలిటీకి సంబంధించి ప్రత్యేకంగా ఆ పట్టణంలో ఉండే harbour పెద్దది. ఆ town లో ఉండే రోడ్లుగాని, నీళ్లుగాని ప్రత్యేకంగా ఆ harbour కు ఉపయోగిస్తున్నారు. అందుచేత విశాఖపట్నం

గురించి వ్రాశాం. దాని ద్వారా ఏమైనా ఉపయోగం కలిగితే మిగతా మునిసిపాలిటీలకు కూడా ప్రయత్నం చేస్తాం

Sri M. Veerabhadram.—కేంద్ర ప్రయత్నాన్ని మన ప్రభుత్వం అర్థించి ఎంతకాలం అయిందండి?

The Hon. Sri P. Thimma Reddi —కొంతకాలం అయింది

Sri L. Lakshmana Das —అధ్యక్షా! విశాఖపట్నం international city గా develop అవడానికి చాలా అవకాశాలున్నాయి అందుచేత ఈ ప్రభుత్వం ఢిల్లీ ప్రభుత్వంతో గట్టిగా చెప్పి, దాన్నిగురించి grants తీసుకువచ్చి ఆ పట్నాన్ని మంచి పట్నంగా తయారుచేయడానికి కృషిచేస్తుందా అని అడుగుతున్నాను

The Hon. Sri P. Thimma Reddi —విశాఖపట్నం మునిసిపాలిటీ యందు అభిమానం ఉన్నవాళ్ళు నన్ను ప్రత్యేకంగా కలుసుకొనిఉంటే చెప్పిఉండేవాడిని. ఈ విషయాలు కొన్ని బహిరంగంగా చర్చించడం అంటే ఇతర రాష్ట్రాలవాళ్ళు కూడా మేలుకొంటారేమో! అందుచేత రచ్చకు ఈడ్చుకుంటే మనం నష్టపోయే అవకాశంకూడా ఉంది. కొంచెం గమనం పెట్టుకోమని చెప్తున్నాను.

CASES LAUNCHED AGAINST SRI K. SUBBA REDDI, G GURUVA REDDI ETC., UNDER SECS 225 AND 143 I. P. C.

* 136-Q-. Sri D. Seetharamaiah :—Will the Hon. the Deputy Chief Minister be pleased to state:

(a) Whether cases were launched against Sri K. Subba Reddi, G. Guruvareddi and T. Narasareddi under Sections 225 and 143 I. P. C. by the Sub-Inspector of Police, Yerpadu on 2—11—1953 in the Court of the Stationary Sub-Magistrate, Kalahasti;

(b) Whether the accused surrendered before the Court after the issue of warrants;

(c) Whether they were bailed out on the day of their surrender or subsequently; and

(d) the reasons under which the above cases were withdrawn and the accused acquitted?

The Hon. Sri N. Sanjeeva Reddi :—

(a) Yes Sir, but only under Sec. 225 I. P. C.

(b) Yes, Sir.

(c) Yes, Sir on the same day.

(d) As a result of enquiry by the Deputy Superintendent of Police Tirupathi the cases were withdrawn in public interest.

Sri D. Seetharamaiah:—Police Officer విచారణ చేసినట్లు తెలియజేశారు, విచారణ జరిపి, యే కారణంపైన విడుదలచేశారో తెలియచేస్తారా?

The Hon. Sri N. Sanjeeva Reddi:—తెలియజేయవచ్చును. తెలియజెయమనికాదు. కొన్ని పొరపాట్లు చేశారని యీ Sub-Inspector retire అయ్యే అయిన, కొందరిపేర్లు చేర్చివుంటే, ఆ పేర్లుగల మనుష్యులు అసలు వున్నారా? అనేది అయన తెలిసికోలేదు. అలాంటి మనిషి ఒకడు వున్నాడా? అనె అనుమానం తోచింది ఒకరు గురవారెడ్డి, అనే ఆయన పట్టుబడలేదట. అసలు అలాంటి పేరుగల మనిషి ఒకడు వున్నాడా? అనేది తెలుసుకోకుండా, ఆ Sub-Inspector కొంచెము ముందుగా case పెట్టారని, యిది అందులోనూ 4 నెలల తరువాత charge sheet పెట్టారట అప్పుడు, యిది యేదో అవుతే ఖుద్దున Deputy Superintendent of Police గారిని పోయి enquiry చెయమన్నారు. చేసి, అలాంటి మనిషిలేడు, అని ఇందులో చాలా discrepancies వున్నాయని యీ case యే court లోనూ నిలువలేదని, ఆయన చెప్పిన తరువాత కేసును withdraw చేశారని తెలుస్తోంది.

Sri D Seetharamaiah:—అధ్యక్షా! ముగ్గురు, K. Subba Reddi, G. Guruva Reddi, T. Narasa Reddi యీ ముగ్గురూ congress ను బలపరుస్తూన్నటువంటి భూస్వాములు. యీ సారాయి case లో arrest కాబడి court కు హాజరు అయ్యారు. Arrest warrant యిచ్చివుండినప్పుడు (interruption)

The Hon. Sri N. Sanjeeva Reddi:—ఇది ప్రశ్నా? ఉపన్యాసమాండి?

Sri D. Seetharamaiah:—ప్రశ్నే. అంటే ప్రశ్నను నేను conclude చేస్తున్నాను ఈ ముగ్గురిని arrest చేసి, arrest warrant యిస్తే, arrest warrant తప్పించుకొని, కోర్టులకు హాజరు అయ్యారు. తరువాత వీరు దొరకటంలేదని వీరిని విడుదలచెస్తూన్నట్లు Sub-Magistrate వుత్తరువు చేశాడని, తెలిసింది. స్థానికంగావున్న Congress నాయకులు యిందులో జోక్యం కలుగజేసుకొనటంవల్ల యీ విధంగా జరుగుతోంది. అందువల్ల, దీనిని ప్రత్యేకంగా విచారించాలని నేను మనవి చేస్తున్నాను.

Mr. Speaker:—You are going beyond the province, of a question.

The Hon. Sri N. Sanjeeva Reddi:—అదే నా మనవి. అయినా యిది యేదో అవకాశము దొరికిందికదా అని, Congress వాదులు, (interruption)

Mr. Speaker:—The request is not meant to hold personal enquiry and go into the matters.

The Hon. Sri N. Sanjeeva Reddi:—అదే నేనూ చెపుతున్నాను. ఆ request బహిరంగం చేయడానికిగల వుద్దేశ్యము తమకు విన్నవించుకొంటున్నాను. అలాంటిది యేదైనా (interruption అదికాదు నేను చెప్పేది) Assembly లో question hour లో విన్నపంమీద తెలుసుకోవాలని వుంది. గురువారెడ్డి దొరకలేదని

[4th November 1954

D. S. P., I G. గారు సమాధానం పంపించారు Congress వాళ్లమీద చెపుతే, యిది motive కాదా? యేమిటి? It is a scandal

Sri T. Nagi Reddi:—సరే. గురువారెడ్డి దొరకకపోతే, మిగతా యిద్దరూ కోర్టులో వున్నారు కదా? వారిమీద case పెట్టడానికి యేమి యిబ్బంది వుంది? దొంకని వాళ్లు దొరికినప్పుడు case పెట్టవద్దా? వాళ్లు court లో వుండగా దొరకలేదని case పెట్టకుండా ప్రభుత్వము యెందుకు నిరాకరించింది?

The Hon. Sri N. Sanjeeva Reddi—అది ప్రశ్నే ఆది సబబుగా వుంది జవాబుచెప్పడానికి సిద్ధంగావున్నాను. కాని వారెవరో Congress వాళ్లు చేశారు ఏదో చేశారు, Congress వాళ్లు కాబట్టి వారే త్రాగుబోతులు దేశంలో యెక్కడా త్రాగుబోతులు వుండరు, ఈ రకంగా ఒక పార్టీలో ఒకడు త్రాగుబోతని, యింకొక పార్టీలో యింకొకడు త్రాగుబోతని, త్రాగుబోతులను పంచుకోవడం మొదలుపెడితే, దానికి అంతుఎక్కడ. వారు Congress వారు కాదు. Congress వారి సహకారం లేదు. ఈ case లో వున్న discrepancies ను బట్టి, యీ case ను D. S. P. ఖుద్దున enquire చేసి, case నిలువదనే కారణంచేత withdraw చేశారు.

### COLONISATION SCHEME IN THE STATE.

* 137-Q.-Sri S. Vemaiah:—Will the Hon. the Minister for Planning and Public Health be pleased to State:

(a) the number of colonisation schemes in the State now working.

(b) the amount allotted to each during 1953-54; and

(c) the number of canal colonies in the State?

The Hon. Sri D. Sanjivayya:

(a) 23, including 7 for ex-servicemen.

(b) During 1953-54, interest-free loans and free grants to three societies for civilians and advances to one society for ex-servicemen were disbursed as indicated below.

A. SOCIETIES FOR CIVILIANS AMOUNT DISBURSED

| Name of the Society. | Free grant. | Interest free loan. |
|---|---|---|
| (I) The Gandhijanasangham Co-operative Land Colonisation Society, Siddipuram (Nellore Dt.) | 1,155 | 1,300 |
| (II) The Gannavaram Co-operative Land Colonisation Society (East Godavari Dt.) | 15,300 | 20,520 |
| (III) The Jeelugumilli Co-operative Land Colonisation Society (West Godavari Dt.) | 3,795 | 6,141 |

B SOCIETIES FOR EX-SERVICEMEN

| | Advance given |
|---|---|
| Nizampatnam Co-operative Land Colonisation Society | Rs. 5,000 |

(c) Out of the number mentioned against clause (a), 11 including 5 for ex-servicemen are adjacent to canals or channels.

Sri T. Nagi Reddi·—Small representaion to you Sir. ఇటువంటి పెద్ద ప్రశ్న, యిటువంటి పెద్ద answers యివ్వవలసి వచ్చినపుడు, సాంప్రదాయం ఒకటి ఉంది అది Table మీద పెట్టటం, అది సాధారణంగా సాంప్రదాయం. ఎన్నోవరుసను లెఖ్ఖలుచెప్పి, పేర్లు చెప్పి-అన్నీ చెప్పిన తరువాత అది సభ్యులు చదువుకొనడానికి వీలులేదు, ఉప ప్రశ్నలు వేయడానికి వీలులేదు అందువల్ల, దానిని type చేయించో, print చేయించో Table మీద పెట్టించేటటువంటి పద్ధతిని. తిరుగ మీరు పునరుద్ధరించాలని నేను కోరుతున్నాను

Mr. Speaker:—Hereafter, I will make this sort of questions, unstarred questions.

Sri T· Nagi Reddi.—That will be again different, Sir. That will be troublesome ఎందుకంటె, యివి unstarred questions గా చేస్తే, ఉప ప్రశ్నలు వేయడానికి వీలులేదు.

Mr. Speaker:—ఇన్ని details కావలసివస్తే ఎలా ?

Sri T. Nagi Reddi.—ఇటువంటి ప్రశ్నకు details కావలసివచ్చినపుడు మద్రాసు అసెంబ్లీలో వున్నపుడు, అవి starred questions అయినా print చేసి Table మీద పెట్టేవాళ్లు వాటిని మెంబర్లు వస్తూనే చూచుకొన్న తరువాత, ఉప ప్రశ్నలు వేయడానికి అవకాశము వుండేది.

Mr. Speaker:—All right. I will consider that.

Sri K. Ramaiah Chowdary:—ఆ ప్రశ్నలకు, సమాధానాలను print చేయిస్తే తెలుగులోనే చేయించండి.

Sri S. Vemaiah:—నెల్లూరు జిల్లాలో సీతాపురం కాలనీకి యిచ్చినడబ్బు యే యే కార్యాలకు వుపయోగించాలని ప్రభుత్వము వుత్తర్వు చేసింది? అక్కడవున్నటువంటి society, యానాదులకు మాత్రమే exclusive గా యేర్పాటు చేయవలసిన అవసరము యేమి వచ్చింది?

The Hon. Sri D. Sanjivayya:—ఈ land colonisation societies, యేవిధంగా నడపబడాలో, దేనికి యెంతెంత ఖర్చుపెట్టారో అనేదానికి ఒకపెద్ద order వుంది. అది చదువుతే, కాలహరణం అవుతుంది. కాబట్టి వేమయ్యగారికి కావలిస్తే, దాని కాపీఒకటి యిస్తాను. అందులో చూచుకోవచ్చు. యానాదీలకే యెందుకు చేయవలసి వచ్చిందంటే, అక్కడ అవసరం వుందికాబట్టి.

[4th November 1954

Sri K Ramaiah Chowdary.—ఆ సీతాపురం కాలనీలో యింత వరకూ జరిగిన progress గురించి యేమైనా చెపుతారాండి?

The Hon. Sri D. Sanjivayya.— ప్రత్యేక ప్రశ్న వేస్తే తెలియజేస్తాను

Sri V. Sri Krishna — Nizampet Ex-Servicemen Colonisation Scheme లో యిప్పుడు రు 5,000/-లు సహాయం చేశామన్నారు ఆ Ex-Servicemen కు కేంద్రప్రభుత్వము ఒక రు 75,000/ లు sanction చేసినదన్నట్లు తెలిసింది. ఈ డబ్బును రాష్ట్రప్రభుత్వము తీసుకుని, కొంత సహకారం చేసి, యేదైనా అభివృద్ధి పర్చడానికి సహాయంగా funds యేర్పాటు చేస్తుందా? అసలు list లో కొన్ని కొన్ని Land Colonisation Schemes యివ్వక యెందుకు మినహాయించారో మంత్రిగారు చెపుతారా?

The Hon. Sri D. Sanjivayya —1953-54 వ సంవత్సరములో ఎంత సహకారము చేశారనేది ప్రశ్న అంతకుపూర్వము అన్ని సొసైటీలకు సహాయం చేసివున్నాము. అది చదవమంటే, చదువుతాను అది పెద్ద list. కావలిస్తే,అది print చేసి, Table మీద పెట్టమంటే పెడతాను.

Sri T. Nagi Reddi.— అసలు స్పీకరుగారె ఆమోదించుతున్నారుకాబట్టి, దయచేసి ఆప్రకారం చేయించండి.

RECENT FALL IN PRICES OF GROUND-NUT.

* 138-Q.-Sri V. Rama Rao.—Will the Hon. the Minister for Local Administration and Agriculture be pleased to state:

(a) Whether the Government are aware of the recent fall in prices of ground-nut; and

(b) if so, the steps that the Government propose to take to arrest further deterioration in this connection?

The Hon. Sri P. Thimma Reddi :-

(a) Yes.

(b) The Government of India have been apprised of the instability in the prices of groundnut and groundnut oil in this State and they have been requested to increase the export quota of groundnut oil (for this State) commensurate with the large surplus production of groundnut and to further reduce, if not remove altogether, the export duty on groundnut oil. Their reply is awaited.

(a) వేరుశనగ ధరలు పడిపోతున్నవని, ప్రభుత్వానికి తెలుసు, ప్రపంచానికి తెలుసు.

(b) కేంద్ర ప్రభుత్వానికి యెన్ని విధాల చెప్పాలో, అన్ని విధాల, నయాన, భయాన్న చెపుతున్నాము. తరువాత పార్లమెంటులోన మన ఆంధ్ర సభ్యులు,

4th November 1954]

ప్రతి వొక్కరూ చాలశ్రద్ధ తీసుకొని adjournment motion రూపకంగానో, లేక, ప్రశ్నల రూపకంగానో, ప్రత్యేక ప్రయత్నం చేశారు తరువాత యేకారణం చేతనో, కేంద్ర ప్రభుత్వ దృష్టిని పూర్తిగా మనం రాబట్టుకోలేక పోయినాం మరి యింకా ప్రయత్నం చేస్తాము ముందుకూడా చేస్తాము.

Sri T Nagi Reddi —మనకు మనమే, అంటే, మన ప్రభుత్వమే market search చేయడానికిగాను, యితర దేశాలకు యే రాయబారాలో పంపడానికి వీలులేదా ? లేక కేంద్ర ప్రభుత్వమునకు అటువంటి సలహా యిచ్చి అదైనా త్వరలో పంపుతే మనకు అది వుపయోగపడుతుందేమో కనుక ప్రభుత్వము ఆలోచించి, ఆ విధంగా ప్రయత్నం చేస్తుందా ?

The Hon Sri P. Thimma Reddi.—ఇది చాలా సంతోషకరమైన ప్రశ్న. ఎందుకని అంటే, పుగాకు విషయంలో, మన రాష్ట్ర ప్రభుత్వము రాయబారాలను జరిపి, దీనిని గురించి గొప్ప ప్రయత్నముచేసి, కేంద్ర ప్రభుత్వము వద్దని అంటే, మా డబ్బుతో మేము పంపుతామని, దానికి ప్రయత్నం చేశాము. మేము ఒక delegation ను పంపుదామని అనుకొన్నాము కాని పంపించే అవకాశాలు లేకుండాపోయాయి. మీరు delegation ను పంపుతారా ? లేకపోతే, రాష్ట్ర ప్రభుత్వమే పంపేదానికి అవకాశము యిస్తారా ? అని కేంద్ర ప్రభుత్వంవారిని అడిగేదానికి నేను సంసిద్ధంగా వున్నానని మనవి చేస్తున్నాను.

Sri C. Pulla Reddi·—ఈ వేరుశనగ డాల్డాపోటి చాలా విపరీతంగా వుంది. డాల్డాకు విపరీతంగా యెగుమతులు వున్నాయని చెప్పి తెలుస్తున్నది. డాల్డా పోటీనుండి శనగకాయలను రక్షించడానికి ప్రభుత్వము చర్య తీసుకుంటుందాండి?

The Hon. Sri P. Thimma Reddi:— డాల్డా ఒక్కటే కాదు. డాల్డాతోబాటు సబ్బు పరిశ్రమకూడా పెద్ద పోటీగానే ఉన్నది. ఈ సబ్బు, డాల్డా వెనుక పెద్ద భూతాలుకూడా వున్నవి. ఇది నిజంగా శనగకాయ పరిశ్రమకు చాలా యిబ్బంది కలుగజేస్తోంది. అయితే రచ్చకెక్కకుండా మన పనులను సాధించుకొందాము. రచ్చ కెక్కితే చేసేపనులుకూడ చేయలేకపోతున్నామనిచెప్పి సభ్యులకు మనవి చేస్తున్నాను.

Sri S. Narayanappa:— ఈ వేరుశనగ విషయంలో ప్రభుత్వము తీసుకున్నటువంటి శ్రద్ధ చాలా ప్రశంసనీయము అయితే ఇప్పుడు మన రాష్ట్ర ప్రభుత్వము ఇతర రాష్ట్రాలకుగాని, ఇతర ప్రాంతాలకుగాని డెలిగేషన్ పంపడానికి ప్రయత్నం చేస్తున్నదా అని అడుగుతున్నాను.

The Hon. Sri P· Thimma Reddi:— అది మనఅందరి ఉద్దేశ్యము అయినట్లుగావుంటే నాకు చాలా సంతోషము ప్రభుత్వము, శాసనసభ్యులు అందరుకూడా తీర్మానముచేసి పంపడము మంచిదే. కేంద్ర ప్రభుత్వానికికూడా వ్రాశాను. అయితే

[4th November 1954

సిడ్నీకమిటీలో వుండే ప్రతిఒక్క సమస్యనితోకూడా కరస్పాండెన్సు చేస్తాను కాని యితరదేశాల్లో గిట్టుబాటుధర వుందో లేదో తెలుపకోవాలి.

Sri D Dasaratharamiah:— ఒక వేరుశనక్కాయకాదు. రైతులు పండించే ప్రతి వస్తువుధరలు తగ్గుతూవుండే సూచనలు కనపడుతూ వున్నాయి ప్రత్యేకంగా మరము సర్చార్జీ విధించే ఈ సమయంలో ధరలు ఏమీ తగ్గవని రైతులకు ప్రభుత్వం ఏమైనా హామీనిస్తుందా?

The Hon. Sri P. Thimma Reddi :—ఒక్క పొగాకుకాదు, వేరుశనగకు కాదు, మొత్తంగా వ్యాపారపంటలలో ప్రతి ఒక్కదానిని గురించి శ్రద్ధ చేస్తున్నాను. ప్రత్తికి సంబంధించి వాళ్ల ఏరియాస్‌లో దానిని సాగించినారు వాటిల్లో కొన్ని యిబ్బందులు వుండేవాటిని గురించి కేంద్రప్రభుత్వానికి తెలియచేశాను మిరపకాయలు వుల్లిపాయలుకు సంబంధించి వుండేదానిని గురించి చెప్పాను మన రాష్ట్రానికి ప్రత్యేక కోటా ఇవ్వాలని చెప్పాను. విశాఖపట్టణం, శ్రీకాకుళం జిల్లాలకు గోగునారవుంది. ఈ గోగునారకు, జ్యూట్ చాలా పెద్ద పోటీగావుంది మామూలు రైతులు, పెద్ద రైతులతో పోటీచేసినట్లుగా వుంది దిని పరిస్థితి. దానిని గురించి ప్రయత్నం చేస్తున్నాము ప్రయత్న లోపములేకుండా చేస్తున్నాము దానిని పదిమందికి చెబితే ఇబ్బందులు వస్తాయని చెప్పి ఎక్కువగా ప్రకటనలు చేయలేదు

Sri. C. V. K. Rao:—మంత్రిగారు డొల్లా పరిశ్రమల వెనుక పెద్ద భూతాలు వున్నాయని చెబుతున్నారు. అభూతాలు ఏమిటో చెబుతారా? భూత వైద్యులను పిలిపించి వాటిని పొగొట్టడానికి వీలుంటుంది.

The Hon. Sri P. Thimma Redd :—దానికి ఏదోచెసి మంత్రము వుపశమనము నేనే చేస్తాను. మీ సహాయము అవసరమైనప్పుడు పిలుస్తాను లెండి.

## II MESSAGE FROM THE GOVERNOR.

Mr. Speaker :—The following message dated the 29th October, 1954, has been received from the Governor of the State of Andhra :

> "In pursuance of Article 207, Clause (1) of the Constitution of India, I, C. M. Trivedi, Governor of Andhra, hereby give my recommendation to the introduction in the Andhra Legislative Assembly of the Andhra Land Revenue (Surcharge) Bill, 1954".

## III. PANEL OF CHAIRMEN

Mr. Speaker :—Under Rule 15 of the Madras Assembly Rules the following persons are nominated as the members, constituting the panel of Chairmen for this session.

1 Sri G. Nagabhushanam
2. „ Rokkam Lakshminarasimham Dora.
3. „ Y. V. Krishna Rao.
4. „ G. Bapanayya.

Sri K. Ramaiah Chowdary :—మొట్ట మొదట లక్ష్మినారాయణ రెడ్డి గారి పేరు చదివారు. అది వ్రాసి కొట్టేశారా? కొట్టి వ్రాసారా? కొంచెము అనుమానము వచ్చింది చెబుతారా?

Mr. Speaker:—అది పాతపేర్లలో వున్నది ఆ పాత పేర్లుకూడా పైనే వ్రాశారు. పొరపాటున ఆయన పేరు చదివాను. తరువాత వారి పార్టీవారు యిచ్చారు G. బాపనయ్యగారి పేరు.

Sri T. Nagi Reddi :—లక్ష్మినారాయణరెడ్డిగారి కాలు కొంచెము fracture అయింది. అందువల్ల ఆ విధంగా మార్పుచేయవలసి వచ్చింది. మార్పుచేశాము.

Mr Speaker :—I consulted the Party Leaders and nominated the above members on their advice.

## IV. ADJOURNMENT MOTIONS.

### I. TRANSFER OF JURISDICTION OF SUB-COURT, NELLORE TO KAVALI.

Sri S. Vemiah:— Mr. Speaker, I am reading the adjournment motion, given notice of by me.

> "That this House stands adjourned to discuss a definite matter of urgent public importance, viz. arising out of recent transfer of jurisdiction of Sub Court of Nellore to Kavali by the Government resulting in much inconvenience and hardship to the people of Kovvur taluk."

Mr. Speaker :—I disallow the adjournment motion.

### II. ILL-TREATMENT OF GUNTUR BANJAR SATYAGRAH'IS BY THE POLICE.

Sri V. Sri Krishna :—I move :

> "That the business of the House be adjourned to discuss the following specific matter of urgent public importance, viz·

[Sri V Sri Krishna] [4th November 1954

the ill-treatment of Banjar satyagrahis and under-trial prisoners of Guntur district by the jail authorities and police officers, and the failure of the Government to intervene and set the matters right."

గుంటూరు జిల్లాలో ప్రస్తుతం జరుగుచున్న సత్యాగ్రహ సందర్భంలో 450 నుంచి 500 వరకు సత్యాగ్రహులు అరెస్టు అయివున్నారు వారికి మామూలుగా Law ప్రకారము శిక్షలువేసి జైళ్లకు పంపడము జరుగుతుంది కాని ఆ సత్యాగ్రహులు కూడా చాలా మంది అనేకబాధలు అనుభవిస్తున్నారు. ఆఫీసర్లయొక్క ill-treatment గాని జైళ్లలో ఇచ్చేటటువంటి ఇబ్బందులు గాని వీటిని గురించి ప్రభుత్వానికి చెప్పినప్పుడు వెంటనే శ్రద్ధతీసుకోవడము చాలా అవసరము. జైళ్లవిషయంలో అక్కడవున్నపరిస్థితులను గురించి మంత్రి విశ్వనాధముగారికి వుత్తరము వ్రాయడము, పరిస్థితులు బాగా వున్నాయనిచెప్పి నాకు వారు మళ్లీ ప్రత్యుత్తరము ఇవ్వడము జరిగింది ఆ వుత్తరము వచ్చినతరువాత నేను జైలుకు వెళ్లి visit చేస్తే, విజటరుగా నోటుచేయడానికి విజటరు పుస్తకము లేదనిచెప్పి మాజిస్ట్రేటుగారు చెప్పడము జరిగింది. అక్కడ పరిస్థితి ఏమిటంటే. 14 మందికి కెపాసిటవున్న జైలులో 114 మందిని పెట్టారు. అక్కడ వున్న బిల్డింగులో వర్షము లోపలపడుతోంది. ఒక ఖానాలో 29, 30 మందిని వుంచి ఆ వర్షంలో వాళ్లుపడే ఇబ్బందులు ప్రభుత్వం గుర్తించినట్లు లేదు. లాకప్పులో ఉన్న వారిని వరండాలో పెట్టేట్టుగాని, అంతేగాని శిక్షలు వేసినవారిని త్వరగా సెంట్రలు జైలుకు పంపడముగాని చేయడంలేదు. అవకాశము వున్నప్పుడుకూడా ప్రత్యేకంగా కక్ష పెట్టి అక్కడ వున్నటువంటి పోలీసు ఆఫీసర్లు అభ్యంతరాలు పెట్టడమువల్ల వాళ్లను పంపకపోవడము జరుగుతున్నది అలాంటి యిబ్బందులు న్నాయి. వాటిని ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చాము. కస్టడీలో వున్నప్పుడు జైలులో కిటికీలు లేనిచోట 5 గురిని పెట్టేచోట ముప్పయి మందిని లోపలకూర్చోబెట్టారు. 24 గంటల కంటే ఎక్కువకాలము పెట్టారని ప్రభుత్వ దృష్టికి తీసుకొనివచ్చాము. M L. A. నారాయణస్వామిగారు వెదుళ్లపల్లిలో 24 గంటల తరువాతకూడా రిమాండులోవున్న కేసులను ప్రభుత్వదృష్టికి తీసుకు రావడము జరిగింది. ఈ ఇబ్బందులను తొలగించాలని కక్షలలో ఖైదీలను హింసించడం మంచిదికాదని మనవిచేస్తున్నాను. సత్యాగ్రహులను బూతులు తిట్టడము ఇంకా అనేకరకములుగా దుర్భాషలాడటము కూడా జరుగుతున్నది. అదికూడా ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలనుకుంటున్నాను. అలాంటివి మాత్రము ఏ ఆఫీసరుగాని ఇతరులు గాని దుర్భాషలాడటము మంచిదికాదు. దానిని ఖండించాలని చెప్పి మా జిల్లా పోలీసు ఆఫీసర్లకు ఉత్తరువు లివ్వాలని తెలియజేస్తూ నేను ఈ adjournment మోషనును ప్రతిపాదిస్తున్నాను.

**Mr. Speaker**:—I disallow the adjournment motion because it is not a matter of urgent public importance.

4th November 1954]

III EVICTION OF RYOTS FROM BANJAR LANDS IN PALNAD TALUK

Sri K Subba Reddi :—I move to adjourn the Assembly to discuss a matter of urgent public importance, viz.

"the serious situation arising out of the eviction of ryots from various banjar lands of Bodiliveedu and other places of Palnad taluk, and other acts of repression against the ryots "

Mr Speaker —I disallow the adjournment motion as it is not a matter of urgent public importance.

V. MOTION UNDER RULE 24 OF THE ASSEMBLY RULES

The Hon. Sri N. Sanjeevi Reddi :-Mr. Speaker, I move:

"That Rule 24 of the Madras Assembly Rules be suspended and the Assembly do resolve to consider the motions under Rule 48 of the Madras Assembly Rules."

Mr. Speaker :—The question is:

"That Rule 24 of the Madras Assembly Rules be suspended and the Assembly do resolve to consider the motions under Rule 48 of the Madras Assembly Rules."

The motion was carried.

IV MOTION UNDER RULE 48 OF THE MADRAS ASSEMBLY RULES

MOTION EXPRESSING WANT OF CONFIDENCE IN THE MINISTRY

Mr. Speaker.—Sri T. Nagi Reddi may move the motion standing in his name.

Sri Rokkam Lakshmi Narasimham Dora :—Mr. Speaker, yesterday the House has given him leave to move the motion It was only leave to move the motion that was granted to him yesterday because for these special motions leave has got to be obtained. The leave was got by the hon. Member and now he will move the motion and points of order will be raised.

Sri T. Nagi Reddi :—I am not moving the motion standing in my name.

[4th November 1954

Sri G. Latchanna :—Mr. Speaker, I move :

"That this Assembly expresses its want of confidence in the Ministry, for they have failed to respect and implement the recommendations of Ramamurthy Committee as decided by the Assembly on 27th May, 1954."

Sri M. Hanumantha Rao :—Sir, I second the amendment.

Sri Pillalamarri Venkateswarlu :—There is another motion of mine, Sir.

Mr. Speaker :—కానీయండి, ఒకటొకటే కానీయండి.

Sri Rokkam Lakshminarasimham Dora :—Mr. Speaker I rise on a point of order. I take you to Rule 60 of the Assembly Rules: "a motion must not raise a question substantially identical with one on which the Assembly has given a decision in the same session". Our session commenced three days back and yesterday we had a motion before the House and the wording used in today's motion is substantially identical with that of yesterday. The question involved in both the motions is substantially identical. I think this House will be barred from considering the same point. Now, the motion before the House is that the Government have not implemented the recommendations of the Ramamurthy Committee. On that ground, the Mover of the motion Sri G. Latchanna wants to say that this House has no confidence in the Ministry. Yesterday substantially the same question was before the House. The motion moved by the Praja-Socialist Member Sri K. V. S. Padmanabha Raju, I may invite your attention, Mr. Speaker, involves the same question, namely, the Ramamurthy Committee Report was not implemented by this Government. He wanted to add this rider to the Motion of Thanks to the Governor and in that way he wanted to express regret or disappointment. The question before the House today is the same. I am reading the motion :

"That this Assembly expresses its want of confidence in the Ministry, for they have failed to respect and implement the recommendations of Ramamurthy Committee as decided by the Assembly on 27th May, 1954."

If the motion had not mentioned specially the Ramamurthy Committee Report and mentioned any other reason as to why they should express their no-confidence in this Ministry, of course the motion would have been in order. But the motion having taken one particular subject of the administration of the Government, namely, the implementation of the recommendations of the Ramamurthy Committee and in so far as it relates to the Prohibition policy pursued by the Government, I think no-confidence has been restricted to the main subject, namely the implementation of Ramamurthy Committee's Report. As this question has once come up before the House yesterday, I feel we shall be barred from reconsidering the same question.

There is also an important matter of procedure involved. Of course, the Government have decided to face the motion. But there is a question of procedure. This will be a precedent for future. If once this motion is allowed to be considered in the House in the same session, it will be a bad precedent for the future. This is an aspect which the Speaker has got to consider apart from the merits of the question or just in the light of other things. I am particularly interested in this one aspect, namely, we are laying down a precedent by allowing a motion which was discussed and rejected by this House, to be mooted again in the same session. We will be offending Rule 60 of the Assembly Rules which we have framed and have been following. Therefore, if the motion is allowed, I am afraid we will be committing a mistake and offending the rule which we ourselves have framed and is bound to be objected.

Sri Pillalamarri Venkateswarlu:—దొరగారు పాయింట్ ఆఫ్ ఆర్డర్ చెప్పేరనుకుంటా నిన్న మనము ఆ తీర్మానముమీద వోటు తీసుకున్నాము, అదే చర్చిస్తున్నాము అని చెప్పేరు. దీనికి ఒక ప్రిసిడెంటు ఉన్నది అని అంగీకరించాలి. కాపిటలు విషయములో కూడా పాయింట్ ఆఫ్ అర్డరు తోసిపుచ్చేరు. ఇదే విధముగా వచ్చింది. తీర్మానము చెయ్యడానికి మీరు అంగీకరించేరు. అదిగాక కొన్ని విషయాలు చెబితే పాయింట్ ఆఫ్ ఆర్డర్ నిర్ణయించుకొనడానికి అవకాశం ఉంటుంది మోషనుల గురించి కొద్దిగా చెప్పవలెనని కోరుచున్నాను. No confidence motion కు దానికీ ఉండే భేదముచూస్తే సరిగా బోధపడుతుంది. ఒరిజినలు మోషను ఏమిటి?

"That an humble Address be presented to His Excellency the Governor as follows:" అని ఉన్నదానికి అనేక కారణాలు చూపించి అమెండుమెంట్సు ఇచ్చేరు. ఈ సవరణలు substantive motions

[Sri Pillalamarri Venkateswarlu] [4th November 1954

కాని independent motions కాని కావు. ఈ విషయాన్ని దొరగారు గుర్తిస్తే ఈ point of order తెచ్చేవారుకారు.

Motion అంటే ఒక definition చెప్పారు Motion లో ఒకే ఒక issue raise చేయాలి అని చెప్పబడ్డది ఒక definite issue తీసుకురావాలి అని అందులో వున్నది ఈ definition ప్రకారం చూస్తే ఇది అంతా motion క్రిందకు రాదు. "The failure of the Government " ఇదంతా dependent motion, అనేక issues పెట్టారు It shall raise substantially one definite issue అని Rulesఉన్నది. ఒక definite issue ఇందులో involve అయిలేదు. అనేకమైనవి ఇందులో కలగా పులగం చేసి వోటింగుకు పెట్టారు ఒక amendment మీద తీసుకునే వోటింగు ఒక definite opinion express చేస్తుంది అనుకునేందుకు వీలులేదు Amendment మీద తీసుకునే వోటు గురించి May's Parliamentary pratice లో ఇలా ఉంది.

'A question may be raised again if it has not been definitely decided. Thus a motion which has been withdrawn or not been seconded, or the decision on which has been intercepted by an adjournment motion as the result of a count of the House or for some other reason may be repeated.'

ఎమెండుమెంటు కూడా ఒక మోషనే. అయితే motions లో dependent and substantive motions అని రెండు రకాలున్నాయి. Amendment విషయమే తీసుకుంటే నేను అనేకం చెప్పగలను. "The matter be referred to a select commitee" అని వున్నదనుకోండి. అంతమాత్రం చేత అటువంటి మరొక motion రాకుండా పోతుందా? ఈ రెండురకాల motions కుగల difference గమనిస్తే amendments అనేవి substantive motions కావని తెలుస్తుంది. మిత్రుడు G. లచ్చన్నగారి no confidence motion ఇట్లా వుంది.

> "That, with reference to clause (a) of sub-rule (1) of Rule 48 of the Madras Assembly Rule, leave of the House be granted for making the following motion :—
>
> "That this Assembly expresses its want of confidence in the Ministry, for they have failed to respect and implement the recommendations of Ramamurthy Committee as decided by the Assembly on 27th May, 1954."

Amendment తీసుకుచూస్తే ఈ విధంగా వుంది.

4th November, 1954]

Add the following at the end :

"but regret to note- -

(i) the failure of Government to indicate clearly the policy in regard to —

(a) the necessity of introducing legislation aiming at the total control and abolition of all intermediary feudal landlord tenures in the State of Andhra by introduction of a Bill;

(b) the necessity of bringing all types of inams (inclusive of those still pending abolition) under the definition of Clause 3 (2) (b) of the Estates Land Act of 1908;

(c) applying the Rent Reduction Act, 1947, to all types of inams (inclusive of those still pending abolition;).

(d) the necessity of giving protection and reinstatement to all categories of evicted tenants in all types of inams (inclusive of those still pending abolition) from 1947,

(e) the failure of Government to implement the decision of the Andhra Assembly on the recommendations of the Ramamurthy Committee Report; and

(f) the failure of Government to give adequate protection and employment to the ex-toddy tappers of Andhra.

ఈ రెండింటిని చూస్తే difference బోధపడుతుంది. Dependent motion reject అయిపోయింది. కనుక, అది తీసురాకూడదనే సూత్రం తీసుకు వస్తే ఎన్నో procedural matters లో చిక్కులు వస్తాయి. ఈ difference ను దృష్టిలో పెట్టుకోవలసిన అవసరం వుంది. House of the People లో కూడా ఈ difference దృష్టిలో పెట్టుకోబడింది ఈ difference ను గుర్తిస్తారని అనుకుంటున్నాను. No confidence motion move చేసే సందర్భంలో కూడా కొన్ని నియమంలు విధించారు. 216 వ రూలులో noconfidence motion గురించి చెప్పారు. ఏ ఏ పరిస్థితుల్లో విశ్వాసరాహిత్య తీర్మానం move చేయడానికి వీలు వున్నదో విశదంగా చూపించారు No confidence motion—subject to the following conditions—move చేయవచ్చునని చెప్పిన సందర్భంలో దీనిని మిగతా వాటితో confuse చేయకూడదు, ఇదివరకు మీరు ఇచ్చిన rulings దృష్టిలో పెట్టుకున్నా, పార్లమెంటులో ప్రాక్టీసు చూసినా reject అయిన ఏ amendment ను అయినా తిరిగి రావడానికి అవకాశాలు వున్నాయి. దీనికి అనేక ఉదాహరణలు పార్లమెంటరీ ప్రాక్టీసులో వున్నాయి. వీటన్నింటి బట్టి దొరగారి point of order పాటించనవసరం లేదని no confidence motion ను discussion కు పెట్టాలి అని కోరుతున్నాను.

Sri K. Varadachari:—వెంకటేశ్వర్లుగారు నిండా సామర్థ్యంతో ఈ point ఎదుర్కొన్నారు. అందులో substantially identical అనేమాట యొక్క నిజమైన స్వరూపం గ్రహిస్తే కష్టంలేదు. వారివి రెండు కారణాలు, ఏ motion కైనా form అక్కరలేదు, condition లేదు. No confidence motion కు మాత్రమే ప్రత్యేకమైన స్వరూపం స్థానంవున్నది. Substantive motion అది. మిగాతావి motions కావు అని. రెండవ point ఏమంటే motion అర్థంవేరు, amendment అర్థం వేరు, ఏ amendment అయినా motion కు అడ్డురాదు అని వారు చదివిన chapter లోనే amendment కూడా motion క్రిందే వస్తుంది అని చెప్పబడివుంది. ఇంకొక నాలుగు lines చదివితే ఆ విషయం బట్టబయలు అవుతుంది. నిన్న రామమూర్తి కమిటీ రిపోర్టు మీద మాట్లాడుతూ speaker after speaker ఈ issue క్రింద జయించినామంటే ఈదినం రాత్రే వెళ్లిపోవాలని మాట్లాడారు. Press లో కూడా వ్రాసుకున్నారు. లేదంటారా?

Sri T. Nagi Reddi:—తీర్మానం pass అయివుంటే ఏమి చెప్పేవాళ్లమో తెలిసేది.

Sri K. Varadachari:—మీరు ఏమిచెప్పారనేది proceedings లో వుంటుంది చూడవచ్చు. Amendment మీద మాట్లాడుతూ అది noconfidence motion అవుతుందని చెప్పి ఇపుడు amendment పోయింది కాబట్టి అది వేరు, ఇదివేరు అనడం అసమంజసంగా వుంటుంది. ఈ ఒక్క విషయంమీద వరుసగా అవిశ్వాస తీర్మానంక్రింద మాట్లాడినారు. నిన్నటి తీర్మానానికి దీనికి substantial agreement వుందని చెప్పడానికి ఏమి సందేహం లేదు. ఈ point of order నిండా clear అయిన విషయం; దీనిని ఉల్లంఘిస్తే అనేక అవాంతరాలు జరుగబోతాయి కాబట్టి స్పీకరుగారిని జాగ్రత్త వహించాలని కోరుతున్నాను.

Sri Vavilala Gopalakrishnaiah:—అధ్యక్షా! యిక్కడ substantially identical అన్నప్పుడు మనకు రెండు provisions వున్నాయి. ఒకటి గవర్నరుగారి address, యింకొకటి no confidence motion. కనుక నిన్నటి దానికి దీనికీ యేమీ identity లేదు. ఒకవేళ కొందరు మాట్లాడి వుండవచ్చు. కాని అదికాదు. Thanks చెప్పిన motion గెలిచినా గెలవకపోయినా దీనికి సంబంధం లేదు. Cut motion వచ్చినమాదిరిగా కాదని జరిగిన సంభాషణలు అందరకు తెలుసు. అందువల్ల substantially identical అన్నపుడు identical కానప్పుడు substance లేదు. నిన్న జరిగింది గవర్నరు యుద్రను మీద. రూలు 48 క్రింద యివాళ జరుగుచున్నది కనుక యీ రెంటికి సంబంధం లేదు. ఇదీ independent proposition అని uphold చేసి దొరగారు చెప్పినది సరికాదని మనవి చేస్తున్నాను.

Mr. Speaker:—In the debate on the amendments to the motion of thanks to be presented to the Governor in reply to his speech, all matters of policy may be discussed. But the matters discussed do not come up for decision directly but only incidentally. On the other hand, a motion under Rule 48 is a distinct motion wherein censure of, or, expression of want of confidence in the Ministry comes up directly for decision. I am therefore of opinion that the vote

4th November 1954] [Mr Speaker]

on the Address to the Governor or any matter will not operate as a bar against the motion under Rule 48 being discussed and decided

The point of order is therefore disallowed.

Sri N. V. L. Narasimha Rao:—అధ్యక్షా! మీరు చెప్పినదానిని నిన్ననే తమదృష్టికి తీసుకువచ్చాను

Mr. Speaker:—At that time the cart was placed before the horse.

Sri N. V. L. Narasimha Rao:—నేను కొంచం మనవి చేయవలసి వున్నది. ఒక సందేహం వున్నది. ఆ సందేహం తమరు పూర్ణంగా substance లేదని త్రోసిపారేశారు small cause లాగ. నేను తరువాత వెళ్లి ఆలోచించాను. నిజంగా substance వున్నదో లేదోఅని ఆలోచిస్తే అంత మరీ అన్యాయంగా తోచలేదని పించింది. మామూలుగాఅయితే discussion ప్రారంభించినదిగాని లేకపోతే తీర్మాన రూపంగా వున్నదిగాని ప్రతిమాట చూచినట్లయితే సమానంగా వున్నాయి. దాంట్లో తేడా యేమీలేదు. కాని దాని policy లో కొంత తేడా వున్నది. అర్థంలో కొంత తేడా వున్నది. ముఖ్యమైన విషయమేమిటంటే గవర్నరు యుద్రసుమీది సవరణలు pass చేసినట్లయితే Ministry resign చేయాలా లేవా అన్నది అనుమానాస్పదం. పంతులుగారు కూడా ఒకసారి cut motion, కర్నూలు buildings విషయం, pass అయితే దానిని అవిశ్వాస తీర్మానంగా తీసుకుంటాం అన్నారు. వారిపై విశ్వాసం వున్నది కనుక విశ్వాసం పరిపూర్ణంగా వున్నదనిచెప్పి వారితో ఏకీభవించి వోట్లు అర్పించుకున్నాం. గవర్నరుగారి address మీది సవరణలు no confidence క్రింద తీసుకుంటే రేపు మావారికివచ్చే ప్రమాదం నిన్న గుర్తుకు తెచ్చాను. ఇది వరకు ఒకసారి Government చాలా సమర్థతతో చేశారు. విశాఖపట్నంలో రామ మూర్తి కమిటీ నివేదిక వచ్చినపుడు చాలా పెద్ద majority తో మేము గెలిచాము. గెలిస్తే వారేమిచేశారంటే division challenge చేయలేదు, వున్నటువంటిలోపాలు బయట పడతాయికనుక, అదేవిధంగా మేము నిన్న వూరుకుంటే పోయేది. మనకు అవ సరంఅయితే 6 వ తారీఖువరకు టైముంది వాళ్లసంగతి మనం తేల్చుకునేవాళ్లం. కాని తొందరపడ్డాం. నిన్న తెచ్చిన సవరణ వుద్దేశం మీ policy మార్చాలని, నేటి తీర్మానం యీ మంత్రివర్గంమీద విశ్వాసం లేదని. నిన్న మీ policy మార్చుకుని అధికారంలో వుండవచ్చు కాని, నేటి తీర్మానం pass అయినట్లయితే మీరు policy మార్చుకుని, మీ policy ఆచరిస్తాం అన్నప్పటికీ మాకు విశ్వాసం లేదుకనుక మీరు శలవు తీసుకొనవలసి వున్నది అని. ఇందులో substantial అన్నదానికి substantially identical అన్నదానికి అర్థంవేరు, స్వరూపం వేరు. అది imitation లాంటిది. Rule 60 క్రింద యిచ్చిన motion సంపూర్ణంగా తిసివేస్తే సరి పోతుందని చెప్పడానికి అవకాశం లేదు. కొంత లోటుపాటు వున్నది. ఇదివరకు వచ్చిన తీర్మానం కేవలం policy కి సంబంధించినది దానికి దీనికి సంబంధంలేదుఅని మంత్రి వర్గం అంగీకరిస్తే waive చేయవచ్చు సంజీవరెడ్డిగారు challenge accept చేసి రూలు 60 waive చేయడానికి అంగీకరిస్తే అది sporting గా ఉంటుంది.

[Sri N V L Narasimha Rao] [4th November 1954

అలాచేస్తే point of order మీద లేకుండా Speaker గారికి రూలింగు యిచ్చే అవకాశం లేకుండా పోతుంది. ఉదాహరణ మీరు ఆలోచించుకోండి.

Mr Speaker —The motion moved is

"That this Assembly expresses its want of confidence in the Ministry, for they have failed to respect and implement the recommendations of Ramamurthy Committee as decided by the Assembly on 27th May, 1954."

Sri G. Latchanna —అధ్యక్షా !

Sri C Pulla Reddi —ఇది మూడు రోజులు జరుగబోయేటటువంటి చర్చ. చాలా ముఖ్యమైనటువంటి చర్చ. అనేక జిల్లాలనుంచి.. ..

Mr. Speaker:—I have already arranged for the mike.

Sri G. Latchanna:—అధ్యక్షా! తీర్మానం సభవారి యెదుట వున్నది. దానిని మరొకసారి చదువనవసరం లేదనుకొంటాను. ప్రత్యేకంగా ఈ motion ను చర్చించే సందర్భంలో ఒక విషయాన్ని, వెనుకటి చరిత్రను సభవారికి జ్ఞప్తి చేయదలచుకొన్నాను. ఈ రామమూర్తి కమిటి అనేది ఎట్లా వచ్చింది అనే విషయం ముందు సభ్యులు గమనించాలని తమద్వారా ప్రార్థిస్తున్నాను. జనవరి నెలలో మన బడ్జెటు సమావేశం జరిగినప్పుడు..... ..

Mr. Speaker:—The Mover can speak afterwards. He need not speak once now, and again afterwards.

Sri G. Latchanna:—అధ్యక్షా! దీనికి మామూలు సాంప్రదాయమున్నది. ప్రతిపాదన చేసేవాడు.. .....

Mr. Speaker.—You will get the chance.

Sri G. Latchanna:—కాని, సాంప్రదాయాన్నికూడ తమరు కొద్దిగా గమనించాలి. ప్రతిపాదన చేసేటప్పుడు వచ్చే సమస్యలు, దానిమీదవచ్చే సమాధానాలు, అధికారంలో ఉన్న ప్రభుత్వపక్ష సభ్యులకు ఎక్కువ ఉపయోగముగా ఉంటుందేమోనని చెప్పుచున్నాను.

Mr. Speaker:—సరే, మాట్లాడండి.

Sri G. Latchanna: —ఈ రామమూర్తి కమిటీ అనేటటువంటిది, ప్రభుత్వము తనంతట తానుగా ప్రతిపాదించింది. ఇది జనవరి నెలలో మన బడ్జెట్ సమావేశములో జరిగింది. ఈ రామమూర్తి కమిటీని appoint చేసినప్పుడు Prohibition మంత్రిగారు శాసనసభలో చేసిన ప్రకటన ఒకసారి మనమందరం గమనించవలసి యుంటుందని నా మనవి.

4th November 1954]

The Hon Sri T. Viswanatham —అధ్యక్షా! తాము పలానా question discuss చేయవలసించవని చెప్పేటట్లయితే, లచ్చన్నగారు ఉపన్యాసము ఆరంభించవచ్చునను కొంటాను

Mr Speaker —The question proposed is that this Assembly expresses its want of confidence in the Ministry, for they have failed to respect and implement the recommendations of the Ramamurthy Committee as decided by the Assembly on the 27th May, 1954.

Sri G Latchanna.—మన శాసనసభ proceedings ఇంతవరకు నవంబరు 30వ తేదికి సంబంధించినవే అచ్చువేయబడినవి ఇంకా డిసెంబరువి అచ్చుకాలేదు. కాబట్టి ప్రభుత్వము అచ్చువేసినటువంటి proceedings ద్వారా మన Prohibition శాఖా మంత్రిగారు రామమూర్తి కమిటిని appoint చేసిన సందర్భంలో వారు శాసనసభలో చేసినటువంటి ప్రకటనను చదివే అవకాశము లేకపోయినందుకు మన్నించాలని సభవారిని కోరుతున్నాను అందుచేత నేను పత్రికలయొక్క ప్రకటనను తీసుకోవలసిన అవసరమేర్పడినది ఇది 54 జనవరి 8వ తేది పత్రికలోని ప్రకటన. 7వ తేదిన ఈ చర్చలు శాసనసభలో జరిగాయి. 8వ తేది పత్రికలో మన మంత్రిగారు సెలవిచ్చినటువంటి విషయాలు ప్రకటింపబడ్డాయి చదువుతాను.

"మద్యనిషేధ విధాన సంఘము-గత రెండు నెలలలోను రాష్ట్రములో అనేక మంది ప్రజలు ఈ చట్టము తీవ్రంగా అమలు జరగడంలేదని, మద్యనిషేధ శాఖ లంచగొండిగా ఉన్నదని ఫిర్యాదులు చేశారని, వెంటనే ఈ చట్టాన్ని రద్దుచేయాలని కొందరు, మరికొందరు మద్యనిషేధ చట్టాన్ని రద్దుచేస్తే ఆమరణ నిరాహారదీక్ష పూనగలమని బెదరిస్తున్నారు. తనకుకూడ చట్టముపట్ల అసంతృప్తి ఉన్నా, ఏదోఒక నిర్ణయానికి రాలేకపోయామని, అందువలననే తగుసూచన చేయమని కమిటీని నిర్ణయించామని" అన్నారు.

Sri N. V. L. Narasimha Rao.—అధ్యక్షా! ఈవేళ ఈ తీర్మానంపైన మేము ఏమైనా సవరణలు పంపించుకొవచ్చునా? ఈ రోజు తీర్మానంపైన నేను Rules చూశాను. Prohibition ఎక్కడా లేదు Rules లో చూశాను.

Mr. Speaker.—మీరు సవరణ పంపించారు.

Sri N. V. L. Narasimha Rao:—ఆ సవరణ నాగిరెడ్డిగారి తీర్మానం పైన పంపించాను. అదిపోయింది గనుక ఇదీపోవచ్చు. అందుచేత ఇప్పుడు లచ్చన్నగారి తీర్మానమునకు సవరణ పంపించవచ్చునా ?

Mr. Speaker.—The House is now aware that you have sent an amendment.

Sri N. V. L. Narasimha Rao:—అందుచేతనే నేను అడగలేదు. లేకపోతే అడిగేవాణ్ణి.

Mr. Speaker.— I am not allowing any amendments now.

(At this stage Sri Y. V. Krishna Rao occupied the Chair)

Sri G. Latchanna:—

మూడు జిల్లాలలో, పోలీసులు ఈ చట్టాన్ని అమలు జరుపుతున్నారని ప్రకటించారు. ఆరోగ్య కారణాలవల్ల కొంతమందికి మద్యాన్ని మంజూరు చేస్తున్నామని, నీరాకు, బెల్లము తయారుచేయడానికి, పర్మిట్లు ఇస్తున్నామని చెప్పారు. సల్లమందు వాడకంలో మద్యనిషేధ సంఘము నివేదిక February 15th లోగానే ప్రభుత్వానికి రాగలదని అంటే మద్యనిషేధ విషయంలో రాజకీయపార్టీలకు రకరకాల అభిప్రాయాలు ఉన్నందున వాటిని శాసనసభ్యులతో సంబంధంలేని కమిటీని ప్రభుత్వము నియమించిందని తెలియజేశారు.

ప్రభుత్వమే, మంత్రివర్గమే తనంతట తానుగా ఈ దేశంలో ఉన్నటువంటి ప్రజాభిప్రాయాన్ని గమనించి ఈ శాసనంయొక్క మంచిచెడ్డలు పరిశీలించడానికి ఒక కమిటీని ఏర్పాటు చేశారని, ఆ కమిటీవారిని గురించి అపర్థాలు, అపోహలు పడటం న్యాయంకాదని శాసన సభ్యులకు హామి ఇస్తూ, ఆ కమిటి రిపోర్టు మేము శాసనసభలో ప్రవేశపెడుతామని, చెప్పారు. శాసనసభవారు ఒకవేళ ప్రజాభిప్రాయానికి అనుకూలంగా లేనప్పుడు తేల్చవచ్చునని, ఈ కమిటీలోని వారు ఏ రాజకీయ పార్టీకి సంబంధంలేనివారు; చాలా ఉత్తములు, ప్రవీణులు ప్రజ్ఞావంతులు, ప్రత్యేకముగా వారు చెప్పిన లక్షణాలకు సరిపోయినటువంటి ఉత్తమ వ్యక్తులు, విజ్ఞాన వేత్తలు, పండితులు, అని అన్నారు. ఆ కమిటీలోని సభ్యులెవరో అందరికీ తెలిసిన విషయమే అయినా చెప్పుతాను. (1) శౌంరి రామమూర్తిగారు; ఈ రోజున పలుమారు నెహ్రూ ప్రభుత్వానికి అనగా ఢిల్లీ ప్రభుత్వానికి, ముఖ్యమైన సలహాదారుగా ఉంటున్నారు. అంతర్జాతీయ ప్రఖ్యాతిపొందినటువంటి, మరియు పరిపాలనాదక్షత గలిగినటువంటి పెద్దలు. రెండవవారు సత్యనారాయణగారు. వారు retire కాకపోతే, ఈనాడు మన High Court కి Chief Justice గా ఉండవలసినటువంటి మహావ్యక్తి. మూడవవారు రంగనాథంగారు. సంఘ సంస్కర్తలలో, ఆంధ్ర దేశములో అత్యుత్తమమైన వ్యక్తిగా, నిరాడంబర జీవిగా, నేటికంటె Justice Party కాలములో temperance movement అనే మద్యనిషేధ ప్రచారాన్ని ఒక జిల్లాలో ప్రభుత్వము ఏర్పాటు చేయాలని పట్టు పట్టినటువంటి పెద్దలలో ఒకరని నేను ప్రత్యేకంగా చెప్పవలసిన పనిలేదు. ఇటువంటి ప్రవీణులను ముగ్గురిని వేశారని ఈ మంత్రిగారు సెలవిచ్చారు. ఈ చట్టము అసంతృప్తికరంగా ఉన్నదని ఆ అసంతృప్తిని తొలగించడానికి ఈ కమిటీని వేశామని అన్నారు. ఆ కమిటీని వేసి వారియొక్క రిపోర్టు అడిగారు. ఆ కమిటీ రిపోర్టు ఇచ్చింది శాసనసభకు దాన్ని వెంటనే అందచేస్తామని అన్నారు. శాసనసభలో దాన్ని ప్రవేశపెట్టా అని మార్చి సమావేశములో అడిగితే వచ్చే శాసనసభ అని అన్నారు. తరువాత సమావేశములో దాన్ని పరిశీలిస్తున్నామని అన్నారు. ఈ సమావేశంకూడ అయిపోతూంటే పరిశీలన ఇంకా సాగుతున్నదని అన్నారు. అది బుట్టదాఖలా చేసే ప్రయత్నం జరిగింది అనే విషయం చెప్పుకోవలసిన అవసరంలేదు. మొన్న విశాఖపట్నం శాసనసభలో అడిగితే తప్పకుండా ఇస్తాము, మాకటువంటి జంకులేదు, అటువంటి వైఖరి ఏమిలేదు, దానిని ముందు పెడతానని జెప్పి 27 వ తేదీన ప్రవేశపెట్టారు.

శాసనసభ చర్చించింది, శాసనసభ ఒక నిర్ణయంచేసింది. ఈనాడు ఆ నిర్ణయం, అనధికార నిర్ణయం అని, ఇది అభిప్రాయ మాత్రమే అని వ్యాఖ్యానం చేస్తున్నారు ప్రకాశం పంతులుగారికి, సంజీవరెడ్డి గారికి, కాంగ్రెసు పెద్దలకు, మంత్రివర్గ [illegible], ఇది ఎంతవరకు సమంజసమైన విషయమో తెలియజేయ దలచు

4th November 1954] [Sri G Latchanna]

కున్నాను. ఆరోజు May 27 వ తేదీ, ఈరోజు మాదిరిగానే గురువారమే అయిందన్న సంగతి, ప్రభుత్వానికి నేను చెప్పవలసినపనిలేదు. అది అనధికార దినము, ఆ అనధికార దినం నాడు ప్రభుత్వ కార్యకలాపాలను, ప్రభుత్వ కమిటీ రిపోర్టును చర్చించడం మన శాసనసభ rules కే వ్యతిరేకమని, ముఖ్యమంత్రిగా ఉన్న ప్రకాశం పంతులుగారు అపుడు లేచి "ఈరోజున ప్రభుత్వ రిపోర్టును చర్చించడానికి గాను ఈ అనధికార దినాన్ని అధికార దినంగా మార్చాలని, అనధికార దినంగా నిర్ణయించి నటువంటి rule ను suspend చేయవలసినదిగా, ఈరోజు Deputy Chief Minister గారు తెచ్చిన విధంగానే ఆ రోజున ముఖ్య మంత్రిగా ఉన్న ప్రకాశం పంతులు గారు motion తెచ్చినారు. శాసనసభ ఏకగ్రీవ ఆమోదంపైన, Speaker గారు అది అధికారదినం అని ప్రకటించారు తరువాత Prohibition శాఖకు మంత్రిగా ఉన్న పట్టాభి రామారావుగారు, కమిటీ రిపోర్టు శాసనసభ ముందు చర్చకు గాను ప్రవేశపెడుతున్నాను" అని ఒక ప్రతిపాదన తెస్తే ఆ ప్రతిపాదన మీద చర్చలు జరిగి నిర్ణయం జరిగితే, అది అనధికార దినం అని వ్యాఖ్యానించిడం ఆంధ్రరాష్ట్ర చరిత్రలో, ప్రపంచానికి చూపించిన ఒక నూతన ఘట్టమని చెప్పక తప్పదు. ఇది ప్రజాస్వామిక ప్రభుత్వంలో వున్న అపురూప లక్షణం. ప్రపంచంలో ఎవరూ చేయని పని, అని చెప్పడానికి, చూపించడానికి ఇది ఒక నిదర్శనముగా తీసుకోవచ్చు. అవిధంగా అధి కార దినంగా తామే declare చేయించుకొని తామే తమ కమిటీఇచ్చిన రిపోర్టును శాసనసభలో ప్రవేశపెట్టి దానిమీద ఒక తీర్మానం జరిగితే అది అనధికార దినమని వ్యాఖ్యానం చేశారు. ఇందులో ప్రజలు ఎక్కడో, స్వామికం ఎక్కడో పంతులుగారే చెప్పాలి. వారియొక్క వ్యాఖ్యానాలు వారి యొక్కరికే తెలియాలి అని మనవి చేస్తు న్నాను. ప్రకాశం పంతులుగారు ఉమ్మడి మద్రాసు శాసనసభలో United Democratic Front కి నాయకత్వం వహించి ఇది ప్రజాస్వామికమా అని బల్ల గుద్ది, బల్లలు పగిలేటట్టుగా గోడలు దద్దరిల్లేటట్లుగా ఉపన్యాసాలు చేసి, "ఎవరు"? ఈ గవర్నరు అని దిక్కరించి walk out చేసినటువంటి ప్రకాశం పంతులుగారు ఈనాడు ప్రజాస్వామికానికి, తన ప్రజలకు నూతన వ్యాఖ్యానాలను చేస్తున్నారంటే ఇంతకంటె విపరీతం ఉండదు. సూర్యుడు అటునుంచి ఇటు మారాడో, ఇటునుంచి అటు మారాడో, ఆకాశానికే ఎగిరాడో, అసలు ప్రకాశంగారి యొక్క ప్రజాతత్వం ప్రకాశంగారిలో ఉన్నదా? అనేవి మాలాంటి అల్పులకు అర్థంకాదు. గ్రహించలేము! గ్రహించలేము !! అని మాత్రమే నేను ముఖ్య మంత్రిగార్కి మనవి చేస్తున్నాను. మద్యనిషేధం ప్రభుత్వ పోలిసీ అని చెప్పవచ్చు. ప్రభుత్వం policy అని సంజీవరెడ్డిగారు చేసిన statement లు ఎవరూకూడా ఆంధ్రదేశంలో మరచి పోవడానికి వీలులేదు. రామమూర్తి కమిటీ సిఫార్సులను శాసనసభ ఆమోదిస్తే నేను నా అధికారము, నా మంత్రిత్వము విసిరి పారేస్తాను అని లోకానికి వారు ప్రకటించిన సంగతి ఎవరూ కాదనడానికి వీలులేదు. ఏమైనా సరేమద్యపానానికి అంగీకరించమని శాసనసభలో తాను, తన కాంగ్రెసు పక్షం, అంతా కూడా తీవ్రంగా మరి వాదించారు. కాని voting సమయానికి వచ్చినపుడు, నరశింహంపంతులుగారు చెప్పినట్లుగా, "అబ్బే" మేము ఆమోదిస్తున్నాము ప్రకటించండి pass అయినట్లుగా అని స్పీకర్‌గారిని కోరి ప్రకటింప చేసుకొని తరువాత ఒక క్షణమైనా వ్యవధిలేకుండా హాలునుండి వరండా లోనికివచ్చి ఇది శిఫార్సు అని వ్యాఖ్యానం చేశారు. అదివరకు వారు చేసిన challenge, ఇచ్చిన statements, అవి అన్నీ కూడా ఉన్నాయి. వారికి వ్యతిరేకంగా శాసనసభ తీర్మానం చేస్తే "మేము రాజీనామా యిస్తామని" లోకానికి పదే పదే ప్రకటించినటు వంటి సంజీవరెడ్డిగారు వారి ప్రకటనలను విస్మరించిఇది సిఫార్సుమాత్రమే అని వ్యాఖ్యా నం చేశారు. అయితే పంతులుగారిని ఈనాడు అనుసరిస్తున్నాము అని అన్నారు.

ఈవిధంగా రామమూర్తి కమిటి report ను అమలుపరచమని ఆనాడు శాసనసభ తీర్మానం చేస్తే ఎప్పుడూ అమలు పరచము అని ఆరోజుననే అన్నారు. ఆ మరునాడు 28 వ తేదీన మేమందరం వెళ్లి గవర్నరు గారిని దర్శించాము 'అయ్యా ఇదేమి సాంప్రదాయం ఇదెక్కడి సాంప్రదాయం? ఇంత రాద్ధాంతమై, ఇంత గందరగోళమై, వాదోపవాదాలు జరిగిన తరువాత, శాసనసభ తీర్మానంచేస్తే ఇది 'పాద్సు' మాత్రమేనని, ఇది దేశ క్షేమానికి కాదు అని వ్యాఖ్యానం చేస్తున్నారు, సంజీవరెడ్డిగారు. ఇది ధర్మంకాదు, మీరు రాష్ట్రానికి constitutional head, కాబట్టి శాసనసభా సాంప్రదాయం, మర్యాదలు మంత్రివర్గం పాటించనపుడు జోక్యం కల్పించుకోవాలి అని మనవి చేస్తే, నేనేమి చేయ లేను అనే స్థితిలో గవర్నరుగారు సమాధానం చెప్పారు అటువంటి ఏమీ చేయలేని స్థితిలో ఆనాడు మన ఆంధ్రరాష్ట్ర గవర్నరుగారు ఉండడం మన అదృష్టమో, దురదృష్టమో, విపరీతమో మీరె ఆలోచించండి ఇంక దానిని గురించి ఈరోజు చెప్పవలసిన పని లేదని మనవిచేస్తున్నాను ముఖ్యంగా ఆరోజున గవర్నరుగారు మరొకసారి సంజీవ రెడ్డిగార్ని, ప్రకాశం పంతులుగారిని చూడమని సలహాయిచ్చారు చూడమంటె నేను ఆ 28 రాత్రే వెళ్లి ప్రకాశం గారిని దర్శించాను. నేను ఒక్కడినే కాదు, గత సత్యాగ్రహ action కమిటీకి సంబంధించిన సభ్యులందరినీ కూడా తీసుకువెళ్లి వారి దర్శనం చేస్తె చూస్తున్నాములే, ఏమి చేయాలో ఆలోచిస్తున్నాములే అని వారు సెలవిచ్చారు. వారి సెలవులను, సలహాలను స్వీకరించిన తరువాత ఉదయం సంజీవరెడ్డిగారిని కూడా దర్శించాము. అపుడు సంజీవరెడ్డిగారు ఈ శాసన సభ ఆఖరయేలోగా ఏదో ఒకటి చెప్తామన్నారు. కాని వారు ఏమీ చెప్పలేదు. అందు వల్ల 29 వ తేదీన, మేము జూన్ 10 వ తేదీలోగా ఈ శాసనసభ తీర్మానాన్ని మీరు అమలుపరచనపుడు రాష్ట్ర వ్యాప్తంగా సత్యాగ్రహం చేయకతప్పదు, ఇంతకంటే ఘోరము మరొకటి లేదు అని వారికి మనవిచేసుకుంటే, దానికి, అతీ గతీ కాని, ఆ ఉత్తరం వచ్చిందీ లేదు అనే సమాధానంకూడా లేదు సరికదా, ప్రకాశం పంతులు గారు, అప్పట్లో వారి బెంగుళూరు ప్రయాణం సందర్భంలో అసలు ఆకమిటీ ఎక్కడ ఉన్నదో నాకు తెలీదు అనే ధోరణిలో పత్రికా విలేఖరులతో ముచ్చటించారు అది వారి సహజమైనటువంటి గంభీరత్వము, గంభీరధోరణి, అది వారికి అలవాటుగా ఉన్న విధానము. ఇన్ని ఘట్టాలు జరిగిన తరువాత అబ్బో ! ఇదంతా పాపం, ఇది అంతా అధర్మం, అనే ధోరణిలో వ్యాఖ్యానాలు, ఉన్నాయి. ఆనాడు, కల్లుకొట్లు పోవాలని, కల్లు పోవాలని పికెటింగులు చేసి, వీపులు పగలగొట్టించుకొని జైళ్లకు వెళ్లినటువంటి మనం ఈనాడు కల్లు కావాలని ఆందోళన చేయడంలో, ఇంతకంటే మహాపాపం ఉన్నదా? గాంధీగారి ఆత్మకు, గాంధీగారి సిద్ధాంతానికి ఇంతకంటె అపచారము, దుర్మార్గము, మరొకటి ఉన్నదా? ఇంతకంటే ఘండాలం మరొకటి లేదని పెద్దలు అంతా వ్యాఖ్యానం చేస్తున్నారు. గీత పనివారి సత్యాగ్రహానికి, లచ్చన్న ఏదో వికారంలో పడి ఉన్నాడు, పాపం కాస్త గీతపనివారిని మరచిపోయి, నేను ఏర్పాటు చేసిన ప్రాజెక్టులను ఒకసారి చూస్తే లచ్చన్నకు పుణ్యం వస్తుందేమో'' అనే ధోరణిలో సంజీవరెడ్డిగారు సలహా యిచ్చారు. వారియొక్క ఆ సలహాకు కూడా నేను తప్పకుండా వారిని అభినందించాలి. కృతజ్ఞత చూపించాలి. నాకింక ఒక నిమిషం వ్యవధి మాత్రమే ఉన్నది. House adjourn అవుతుంది. అందుచేత ఇపుడు నేను ప్రధానమైన విషయం యొకటి చెప్పి మళ్ళీ సాయంత్రం మిగతా విషయాలను అన్నిటిని మనవిచేస్తాను.

Prohibition చట్టమును గాంధీగారి సిద్ధాంతం ప్రకారంగా, త్రికరణ శుద్ధిగా అమలు పరచాలని విశ్వాసం ఉన్నటువంటి ఏ సభ్యుడైనా తన పార్టీలో, తన బంధువర్గంలో, తన కుటుంబంలో త్రాగిన వారు ఎవరూ లేరని గుండెమీద చేయి వేసుకొని చెప్పగలరా అని అడుగుతున్నాను. వంటసారా ఉత్పత్తిచేసి కుటీర పరిశ్రమగా పెంచి, ప్రజలను ఉద్ధరించమని గాంధీగారు Prohibition చట్టము పెట్టమన్నారా? అని అడుగుతున్నాను. దానిని కాదనే వాళ్లే లేరు. ఏమిటి మీ Prohibition చట్టం సాధించింది. గౌతు లచ్చన్న చెప్తే త్రాగుబోతు కావచ్చు అవినీతిపరుడు కావచ్చు, దుర్మార్గుడు కావచ్చు. కాని కొంరి రామమూర్తిగారు త్రాగుబోతా ? సత్యనారాయణరావుగారు, High Court Judge, ఈరోజున Chief Justice గా ఆంధ్ర దేశానికి వుండవలసిన పెద్ద మనిషి. న్యాయం పరిశీలించి, యదార్థాన్ని ఋజువు చేస్తారని, ఏది సవ్యమో, ఏది అపసవ్యమో సలహా యివ్వగల్గుతారని, నిర్ణయించి మీ చేతులమీద మీరు వారిని తెచ్చి ఒక కమిటీగా ఏర్పాటుచేసి వారు యిచ్చిన సలహాలను త్రాగుబోతు సలహాలు అని చెప్పడం కంటె మహాపాపం, దుర్మార్గం వేరెలేదని, ఆవిధంగా చెప్పడం ఎంత ద్రోహమో మీరు ఆలోచించాలని చెప్తున్నాను అందుచేత దీనికొక వికృతవేషాన్ని తెచ్చి కల్లుత్రాగమని లచ్చన్న చెప్తున్నాడు, తిండిలేక బ్రతుకుతుండేటటువంటి ఓ మానవులారా మీరు వంట సారా త్రాగితే గాంధీగారి ఆత్మకు సన్నిహితులై పోతారని చెప్పే ఈ వ్యాఖ్యానం సరియైన వ్యాఖ్యానం కాదని చెప్తూ సాయంత్రం మిగతా విషయాలను మనవిచేస్తానని తెలియజేస్తూ విరమిస్తున్నాను.

**Mr. Chairman:**—(Sri Y. V Krishna Rao) The House will now adjourn for lunch and meet again at 2-00 P. M.

After Lunch (2 P. M.)

[Mr. Deputy Speaker (Sri P. Suryachandra Rao) occupied the Chair.]

**Sri G. Latchanna:**—ఉపాధ్యక్షా! ఉదయం నేను తమకు రామమూర్తి కమిటీ ఏవిధంగా ఏర్పడిందనే విషయం మనవిచేశాను. తరవాత దీన్నిగురించిన పూర్వపు సందర్భాన్నికూడా మనం జ్ఞాపకం చేసుకోవలసిన అవసరం వుంది. ఈ రామమూర్తి కమిటీ రిపోర్టు ఇచ్చినవెంటనే మంత్రివర్గానికి ఈ మద్యపాన నిషేధ విధానం అనేది మార్చడానికి వీలులేదనే అభిప్రాయం కలిగింది. అయితే రామమూర్తికమిటీ ఎట్లా ఏర్పడిందనే విషయంకూడా సభ్యులు గమనించాలని మనవిచేస్తున్నాను. ఈనాడు ఈ విధానం మంత్రివర్గం తనంతట తానుగా అవలంభించిన విధానమా? లేక మంత్రివర్గంలో ఉన్నటువంటి కొంతమంది సభ్యులకు సంబంధించిన రాజకీయపార్టీ ఒత్తిడివల్లనే తమ విధానం మార్చుకోవలసిన అవసరం కలిగిందా అనేవిషయం కూడా గమనించవలసిన అవసరం వుంది. ఈ రామమూర్తి కమిటీని ఏర్పాటుచేసిన సందర్భంలో మంత్రివర్గంలో 8 మంది మంత్రులు ఉన్నారు. అందులో 8 వ గ్రహం నాదే అని నేను ప్రత్యేకంగా మనవిచేయవలసిన అవసరంలేదు. అప్పుడు చర్చలు జరిగాయి. ఆ చర్చలు ఏవిధంగా జరిగాయో నేను చెప్పవలసిన పనిలేదు. కాని, అప్పుడు ఆ 8 మందిలోను నలుగురు కాంగ్రెస్ పార్టీవారు. తిమ్మారెడ్డిగారు అయిదవ

కాంగ్రెస్ మంత్రిగా ఇటీవల ఎన్నుకోబడారు రామమూర్తి కమిటీని ఏర్పరచి, prohibition చట్టంలోని లోతుపాతులు తెలుసుకొని, అందులో ఏదైనా సవరించుకోవలసిన విషయం ఉంటే సవరించుకుందాం అనే ఆ రోజున మంత్రివర్గంవారు ఆలోచించారు. ఈ Congress party లో ఉన్న నలుగురు మంత్రులకు ఆ విధమైన దృక్పథం లేనప్పుడు ఈ committee ఏర్పాటుఅయ్యే అవకాశం ఉండేదా అనే విషయం గమనించాలి. ఈ కమిటీ ఏర్పాటుకి కాంగ్రెస్‌పార్టీ సభ్యులుగా ఉన్నటువంటి సంజీవ రెడ్డిగారు, వారి సహచరులు ప్రధానమైన కారకులని, పట్టాభి రామారావుగారి ఉపన్యాసంలో స్పష్టంగా వెల్లడి అవుతున్నది. తామే మద్యపాన నిషేధ విధానంలోఉన్న లోతుపాతులను సవరించడానికని సంకల్పించి కమిటీని వేశారు అసలు మద్యనిషేధం రద్దు చేయడం అవసరమా? లేదా? అనేది చర్చించబడ్డదనే సంగతి నేను ప్రత్యేకంగాచెప్ప నవసరంలేకుండానే పట్టాభిరామారావుగారు తమ ఉపన్యాసంలో, కొంతమంది సభ్యులు దీన్ని రద్దుచేయాలని కోరుతున్నారు. కనుక దీని మంచిచెడ్డలు తెలుసుకోడానికి మేము ఈ committee ను ఏర్పాటుచేశాం- అని చెప్పారు ఈ విధంగా కాంగ్రెస్‌పార్టీ prohibition విధానంలోఉన్న మంచిచెడ్డలు తర్కించి తెలుసుకోడానికి ఆ కమిటిని ఏర్పాటుచేస్తే, ఆ చేయడంలోనే ఆటంబాంబులు బయలుదేరాయి ఆంధ్రదేశంలో. కళా వెంకట్రావుగారిపేరు నేను ఇక్కడ ఉచ్చరిస్తుంటే వారి చర్యను విమర్శించడానికి కాదు, వారి statement జ్ఞాపకం చేయడానికిమాత్రమే. వారు ఆంధ్ర కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా ఈ మద్యనిషేధ విధానంలో మార్పు వచ్చిందంటే జాగ్రత్త! నేను రాజీనామా ఇవ్వబోతున్నాను అని ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు. మరొకప్రక్క, స్వామీ సీతారాంగారు, పట్టాభి రామారావుగారు తమ ఉపన్యాసంలో చెప్పినట్లుగానే ఆ మరణ నిరాహారదీక్ష ప్రారంభిస్తారు. ఈ రెండు ఆటంబాంబులూ రెండు మూలలనుంచీ వచ్చే టప్పటికి ప్రజాస్వామిక మంత్రివర్గం అని, ప్రజాప్రభుత్వం అనీ చెప్పుకుంటున్న ఈ మంత్రివర్గం ఏర్పాటుచేసిన కమిటిగురించి, ఈ ప్రభుత్వానికి Deputy Chief అని, Chief తరువాత Chief అనీ, అసలు సారథ్యమే వీరిదనీ చెప్పుకొంటున్న సంజీవ రెడ్డిగారు కృష్ణాజిల్లా నందిగామ తాలూకాలో పర్యటనచేస్తూ మొదటిసారిగా హెచ్చరిక చేశారు. ఎవరైనా పొరపడతారేమో జాగ్రత్త. మద్యనిషేధ విధానం మారుతుందని అనుకుంటారేమో అనుకోకండి. అసలు మారుతుందని అనుకుంటే పొరపాటు. ఒక వేళ అటువంటి తప్పుడు సలహాగాని, ఆ కమిటీ ఇచ్చినా మేము అంగీకరించేదిలేదు సుమా అని, మంత్రివర్గంలో ప్రధాన వ్యక్తిగా ఉన్నటువంటి సంజీవరెడ్డిగారు, కమిటీ వారు విచారణ చేస్తూంటే ఇంకా Judgment రాకముందే, ప్రకటనలుచేసిన సంగతి ప్రపంచానికి అంతకూ తెలుసు.

ఇది ప్రజాస్వామిక సాంప్రదాయాలలో ఒక ఘట్టం. అక్కడితో ఆగలేదు వారి ప్రకటనలు. నెల్లూరు జిల్లాలో సంచారంచేస్తూ (నెల్లూరుపట్నం అని నాకు బాగా జ్ఞాపకం), "ప్రజలెవరైనా మద్యపాననిషేధం మారాలని అంటే, అవసరమైతే తుపాకులు కాలుస్తాముగాని, మార్చేదిలేదు సుమా, కబడదార్ !" అని, వారొక కేక యిచ్చివున్నారు దేశానికి! ఆ విధంగా ఒక బాధ్యతాయుతమైన మంత్రి, తాను ఒక కమిటీని యేర్పాటు చేస్తూనే, committee చర్చలు, విచారణలు ప్రారంభంకాకుండా, committee report అనేది వ్రాత ప్రారంభంకాకుండా ప్రకటనలుచేయుట, యే ప్రజాస్వామిక విధానమో బోధపడుటలేదు. ఇది ఒక అపూర్వరూపమైన ఘట్టం. 'Seven wonders of the world' తరువాత యిది 8 వ wonder గా తీసుకొనవలసిన విషయ మేమో నేను చెప్పలేనుగాని, మరి శ్రీ సంజీవరెడ్డిగారు యీ ధోరణిలో ప్రకట నలమాత్రం చేశారు. అప్పుడు తప్పనిసరి అయి మార్గంలేక February

4th November 1954] [Sri G Latchanna]

16 వ తేదీన, ఆంధ్రరాష్ట్ర మాజీ గీతపనివారు బందరులో సభ చేసుకొన్నారు. సభ చేసుకొనడానికి ఆహ్వానసంఘం యేర్పడినది నన్ను అధ్యక్షులుగా రమ్మనమన్నారు నేను వెళ్లెముందు, "అయ్యా వెనుకటి 7 సంవత్సరాల సాంప్రదాయములరీత్యా, ఒకటో, రెండో సభలు చేసుకొని, ఒక sub-committee ని యేర్పాటుచేసుకోని, అయ్యా, యింత మాకు వుపాధి చూపించమని విన్నపాలు చేసుకొనిన, పాత ధోరణితో లాభంలేదు. సంజీవరెడ్డిగారి statement మీరు గమనించి వుంటారు. నిజంగా మీకు వృత్తులు కావాలంటే యీయేడు సంవత్సరములలో మాదిరిగా కాకుండా, వెంటనే ఆంధ్రరాష్ట్రములో యీ ప్రకాశంగారి ప్రభుత్వములో మీ కేదైనా యింత భిక్ష కలగాలంటే, అవసరమైతే త్యాగాలకైనా సిద్ధపడే ధోరణిలో మీరు సభ చేసుకొనండనీ, నాకు రావడానికి అభ్యంతరములేదనీ" వారికి నేను సమాధానం యివ్వటం, "యే అవసరమైనచర్య అయినాసరే, చేయడానికి సిద్ధంగా వున్నాము, మీరు రావాలి" అని, వారు అంటే, నేను సభకు హాజరుకావడం జరిగింది. ఆ సభలో "అవసరమైతే, మేము ప్రభుత్వానికి విన్నపం చేసుకొనీ యీయేండ్ల అనంతరముకుడా, ప్రభుత్వము మా మొర ఆలకించనప్పుడు, మాకు సత్యాగ్రహముతప్ప వేరు శరణ్యములేదు. మా కేదీ ఖచ్చితమైన మార్గములేదు. కనుక, మాకు ఖచ్చితమైన మార్గమును చూపించండి" అని ఒక తీర్మానము చేసుకొని, ఆ తీర్మానమును అందజేయడానికి March నెలలో యిక్కడకు రాయబారవర్గంవారు వచ్చారు. పంతులుగారిని, సంజీవరెడ్డిగారిని చూచారు. మెమోరాండంను అందిచ్చారు వెనుకటి సాంప్రదాయ సిద్ధమైనటువంటి, ఆ నేతి బీరకాయలాంటి ఆ తియ్యని పలుకులు తప్ప, వారికి సంక్రమించినటువంటి, దొరికినటువంటి సమాధానముగాని, మార్గంగాని లేదు. "అబ్బే, మీరు "ప్రజలు, ప్రజల" నేటటువంటి సంగతి మేము మరచిపోలేదు". "ఈ ప్రజలందరూ మా వారే" అన్నట్లుగా, నిన్నటిరోజున శ్రీ సంజీవరెడ్డి గారు చెప్పివున్నారు. "ఈ ప్రజలు యెవరి అబ్బగారి సొత్తుగాదని" మనవి చేస్తున్నాను. ప్రజలు ప్రజలు గనే వుంటారు అందరూ ప్రజలలోనుంచి వచ్చినవారమే ఈనాడు కన్నాలను త్రవ్వుచున్న గజదొంగకూడా ఆ ప్రజలలోనుండి వచ్చినవాడే! "కాదని" చెప్పడానికి అవి యెవరి అబ్బసొత్తు గాదు అది నిజం వారికి మీరు "ప్రజల" ని చెప్పి, ఆ ప్రాతమాటే తప్ప మరొక మాట వారికి విన్నవించుకొనక పోయినందువలననే, "ఏమండీ, మీరు వేసినకమిటీ రిపోర్టును అమలు చేస్తారా లేదా" అని ప్రజలు అడుగుతున్నారు. "ఈ report చూడరానిదని కొందరు అంటరానిదని కొందరు, యింతకంటె ప్రజాద్రోహము, పంచ మహాపాతకము లేవ" నే ధోరణిలో ప్రభుత్వమును పరిపాలిస్తునటువంటి, ప్రధానమైన పక్షానికి చెందినటువంటి పెద్దలందరూ ఒక్కొక్క పెద్దపెద్ద statement లు యిస్తూవుంటే, వారికి గత్యంతరములేక March 24 వ తేదీన తిరిగి వారు సమావేశమై "రామమూర్తి కమిటీ సిఫార్సులను, ప్రభుత్వము యిదివరకు యిచ్చిన హామీ ప్రకారంగా, అమలు జరుపనప్పుడు, May 17 వ తేదీనుండి మేము సత్యాగ్రహము ప్రారంభించుతే తప్ప, వేరొక గత్యంతరములేద"ని మరొకసారి విన్నవించుకొన్నారు.

అసలే పెద్దలైన ప్రకాశం పంతులుగారు "ఎక్కడిదిరా ఈ కమిటీ?" అనేటటువంటి ధోరణిలోవుంటే సమాధానం వస్తుందని అనుకోవటం అసలు మాదే పొరపాటు కావచ్చు. సమాధానం రాలేదు. సమాధానం రాకపోతే, వేరు శరణ్యములేక, May 15 వ తేదీన కృష్ణాజిల్లాలో వున్నటువంటి కమిటీవారు సత్యాగ్రహాన్ని ప్రారంభించారు. అప్పటికి శాసనసభ జరుగుతోంది. శాసనసభ May 15 వ తేదీన ప్రారంభము అయినది, విశాఖపట్నములో.

ప్రథమంగా ఆ రోజుననె ప్రతిపక్షంవారు రామమూర్తి కమిటీ రిపోర్టు ఎప్పుడు చర్చిద్దాము అని అడుగుతే, అవసరమైతే, అవకాశంవుంటే ఆఖరున ఆలోచించుదామని మన సంజీవరెడ్డిగారు సెలవిచ్చారు. అంతకంటె రెండుమెట్లు యెక్కువగా ప్రజాస్వామిక విధానమును ప్రకటించడానికి, శ్రీ పట్టాభి రామారావుగారు యిచ్చిన సమాధానము ప్రపంచ చరిత్రలో మరొక అపురూప ఘట్టం. శ్రీ పట్టాభి రామారావుగారు వచ్చే meeting లో ఈ తీర్మానము రిపోర్టు ప్రతిపాదిస్తామన్నారు. "ఏమండీ దాని సంగతి యేమిటు"ని ప్రశ్నిస్తె, నేను వచ్చె meeting అన్నానా? వచ్చే session అన్నానా? అని, వారియొక్క రాజకీయ విజ్ఞానాన్ని శాసనసభా ప్రజాస్వామిక సాంప్రదాయాన్ని ప్రకటించివేశారు శ్రీ పట్టాభి రామారావుగారు

ఈ రెండు నిదర్శనలనే నేను మనవిచేస్తూ, అవసరమైతె బుట్టదాఖలు చేయడానికి మంత్రివర్గము ప్రయత్నిస్తుందనే విషయానికి యిది ప్రబల నిదర్శనము అని తెలియచేస్తున్నాను. అవిధంగా ప్రారంభమైనది ఆ చర్య అప్పటికీ మేము తొందర పడలేదు. మేము యీ సత్యాగ్రహమును కృష్ణాజిల్లాకు సంబంధించినంతవరకూ పరిమితముచెసి, విశాఖట్నం శాసనసభా నిర్ణయముమీద దానియొక్క భవిష్యత్తు ఆధారపడివుందనే స్థితిలో మెము వ్యవహారము చేశాము శాసనసభ్యు లందరూకూడా రామమూర్తికమిటీ రిపోర్టును (కూలం) కషంగా చర్చించారు. ప్రారంభమునుండి కొనవరకూ గూడా దానియొక్క మంచి చెడ్డలనుగురించి తీవ్రమైన వాదోపవాదాలు జరిగాయి. సభ్యులందరూకూడా, అధిక సంఖ్యాకులు యీ రామమూర్తి కమిటీ రిపోర్టులో చెప్పబడిన విషయాలన్నీగూడా, అబద్ధమని చెప్పడానికి సాహసించలేదు. పూర్తి విచారణ చేయలేదని కొంతమంది సభ్యులు వ్యాఖ్యానించారు. తొందర తొందరగా report వ్రాశారు కాబట్టి, యీ report సరియైనదిగా తీసుకొనడానికి వీలులేదని చెప్పినారు వాదించారు. వారు తొందర తొందరగా report వ్రాయడానికి, ప్రభుత్వము యిచ్చిన గడువు కారణంకాదని యెవరూ చెప్పడానికి వీలులేదు. February 15 వ తేదీన మాకు report అందివ్వమని కమిటీని యేర్పాటు చేసినప్పుడు ప్రభుత్వము ఒక గడువు యిచ్చింది వారికి ఆ గడువులో తెలుసుకోడానికి, అవకాశము వున్నన్ని జిల్లాలలో రాత్రింబవళ్లు సంచారము చేశారు. గ్రామాలలోగూడ పర్యటన చేశారు. కాని యింటిదగ్గర కూర్చుని report వ్రాసినారని చెప్పలేదు. వారు తీసుకొన్న సాక్ష్యాలు చూస్తే, కాంగ్రెస్ వాదులలో యే యిద్దరి, ముగ్గురినో మినహాయించి, కాంగ్రెస్ సభ్యులూ, కాంగ్రెసేతర శాసనసభ్యులే కాకుండా, ప్రభుత్వోద్యోగు లందరూ కూడా Prohibition Department వుద్యోగులతో సహితంగా వారందరిదగ్గరా సాక్ష్యాలు పుచ్చుకొన్నారు. Statement తీసుకొన్నారు, ఈ prohibition విధానమువల్ల ప్రజలకు కలుగుతున్న ఫలితం అని వారందరూ యిచ్చిన statements వున్నాయి. ఈనాటికకూడా, యిది యెవ్వరు కాదనడానికి వీలులేదు. అది బహిరంగ సత్యం. శ్రీ సంజీవరెడ్డిగారితో సహా ప్రతి వ్యక్తి తన హృదయంమీద చేయి వేసుకొని ఆలోచించుకుంటే, "యీ పాడు Prohibition పద్ధతి పోతే, ప్రజలకు కొంత మేలురా, దేవుడా" అనేది వ్యక్తిగతంగా ప్రతివారు తమ అభిప్రాయమును ప్రత్యక్షముగానో, పరోక్షముగానో ప్రకటించినటువంటి పెద్దలే. వారు కాదనడానికి వీలులేదు. ఈవిధంగా శ్రీ రామమూర్తి కమిటీకివచ్చిన సాక్ష్యములతో సహితంగా, యీ వ్యవ

హారములన్నీ చూస్తే, యేమిటి తేలింది? శ్రీ రామమూర్తికమిటీ రిపోర్టులోవున్న విషయాలే కాని, లచ్చన్నో లేకపోతే బుచ్చెన్నో, రామన్నో, యెల్లన్నో చెప్పిన విషయాలుకావు. యిక్కడ మనకు అవసరము, వాదోపవాదాలు, శుష్కవాదాలు కావని నేను మనవి చేస్తున్నాను. వీరు చాలా ప్రవీణులని, పండితులని, పరిపాలనాదక్షులని, న్యాయాన్యాయ విచక్షణాపరులని, భారతదేశానికేకాకుండా, అంతర్జాతీయంగా పేరుపొందినటువంటి పెద్దలు అని అందరకు తెలిసినదే అందులో ముఖ్యమైన పెద్ద యీనాటికికూడా యీ నెహ్రూ ప్రభుత్వానికి ముఖ్య సలహాదారుడుగా వుండిన పెద్ద, వారు వ్రాసియిచ్చినటువంటి యదార్థ విషయాలను, తప్పని ఖండించండి, ఋజువుచేయండి.

త్రాగుడు తగ్గించడానికి మనము పెట్టిన ప్రాహిబిషను పద్ధతి త్రాగుడును తగ్గించలేదు. అధికారరీత్యా డాక్యుమెంట్లలతో వానిని రుజువు చేశారు. గాంధీగారి మాట ఈ రోజువద్దని చర్చించడానికి ఎవరికి హక్కులేదు. గాంధీగారు మద్య నిషేధం కావాలని అన్నారు దేశంలోవున్న కోటాను కోట్ల ప్రజలు తాము సంపాదించుకొన్న 4 దమ్మిడీలు కల్లు, సారాక్రింద ఖర్చుపెట్టి తిండిపెట్టక భార్యా బిడ్డలను బాధలుపెట్టి, శరీరాలు పాడుచేసుకొని సంఘంలో పతితులు అవుతున్నారు అని చెప్పారు. అయితే ఈ త్రాగుడు దురభ్యాసాన్ని తగ్గించడానికిగాను మీరు పెట్టిన ప్రాహిబిషను పద్ధతి త్రాగుడు తగ్గించలేదని, మీరు ఏర్పాటుచేసిన కమిటీ నిదర్శనాలతో, వివరాలతో, డాక్యుమెంటలతో ఋజువు చేసింది, ఋజువు చేస్తున్నది. త్రాగుడు అనేది చెడ్డ అలవాటుకాదని ఈ ప్రపంచంలో ఏవ్యక్తి చెప్పలేదు. కనీసము త్రాగి రోడ్డుమీద దొర్లుతున్న వ్యక్తిని, నాయనా త్రాగావా అంటే, వాడు కర్రపట్టుకొని లేస్తూ నేనా నువ్వా అంటాడు. ఎవడూ అంగీకరించడు. అందువల్ల త్రాగుడు మంచిదని చెప్పేవారు ఎవరూ లేరు. కాని ఈ త్రాగుడు అనే దుర్మార్గాన్ని నివారించడానికి మీరు పెట్టిన ప్రాహిబిషను చట్టము ఒక పెనుభూతంగా తయారు అయినదని సంఘంవారు కాలదన్నారు. అది త్రాగుడు తగ్గించలేదు. కల్లు, సారా కొట్లు వేలాము పోగొట్టారని చెప్పకుంటే చెప్పుకోవచ్చుగాని కల్లు లేదు. కుటీర పరిశ్రమ అయింది. అది వంటసారాగా విపరీతంగా తయారౌతుందని రామమూర్తి కమిటీ రిపోర్టులో స్పష్టంగాఉన్నది. అది యీనాడు దేశంలో గ్రామీణ ప్రజలకు, బస్తీలలో నాగరికము ప్రజలకుకూడా లభ్యమవుతోంది. దేశంలో త్రాగుబోతుతనాన్ని పెంచుతూ, పాపాలను పెంచుతూ హత్యలను పెంచుతూ, ఈనాడున్న ఎన్నోరకాల చావులకు, ఈయొక్క వంటసారా వుత్పత్తి కారణం. ప్రాహిబిషను చట్టం ప్రసాదించినటువంటి వంటసారా వుత్పత్తివల్ల దేశం, సంఘం, నాశనము కాలేదని ఎవరు చెప్పడానికి అవకాశం లేదు. అది బహిరంగంగా సాధ్యముకాదు. బస్తీలలో నాజూకు పద్ధతులలో జరుగుతుంది. పల్లెటూళ్లలో కాస్త అనాగరికంగా జరుగుతోంది. పల్లెటూళ్లకంటె బస్తీలలో అది ఒక విశ్వరూప సందర్శనం అయి ప్రతి యింట, ప్రతి వంటకూడా తాండవం కాలేదని చెప్పడానికి ఎవరికీ ఆస్కారం లేదు. ఈ ప్రాహిబిషను విధానం నిజంగా గాంధీగారి సూత్రాలమీదనే, సిద్ధాంతాలమీదనే జరుగుతోందని నమ్మి అమలుపెట్టాలని ఆ ప్రాహిబిషను చట్టంలోనే వుంది, పర్మిట్లు వుంటే గాంధీగారి ఆత్మకు అది ఏమీపట్టదు.

[Sri G. Latchanna] [4th November 1954

పరితాపము చెందదు. తృప్తి పొందుతుంది. సారాయి పర్మిటు పుచ్చుకొని త్రాగితే ఆ పాపము వుండదు. పర్మిట్టు లేకుండా త్రాగితే పాపమువస్తుంది అంటున్నారు. గాంధీ గారి పేరుచెప్పి మీరు చేసిన ప్రొహిబిషను చట్టంలో ఒకప్రక్క నీరా, రెండవ ప్రక్క సారా అవుతుంది. సారాఅంటే అది స్వదేశ భాషలో చెపితే సారా. నాజూకుగా విదెశ భాషలో చెపితే బ్రాందీ. ఈ బ్రాందీ త్రాగేవారంతా మేము గాంధీగారి సూత్రాలను అవలంబిస్తున్నామని చెప్పడము చూస్తే మన ఆత్మలను మనం మరచిపోతున్నాము, ప్రపంచాన్ని మరచి పోతున్నాము అని మేము చెప్పాము. మంచిదని మాత్రమే నేను మనవి చేస్తున్నాను. బ్రాందీ పర్మిట్టు యిస్తున్నారు. పూర్వకాలం దేవతలు సురాపానము చేసేవారు. పెద్దలకు వారి యోచనలకు తగినట్టు అవకాశం యివ్వాలని అనుకున్నారు. దేవతలు త్రాగితే సురాపానం అయింది. కాని పెద్దలు త్రాగితే బ్రాందీ అవుతుంది. అది పాపంకాదని మీరు అంటున్నారు. ఇది మా గాంధీగారి సూత్రం అని మాత్రం చెప్పవద్దు. రామమూర్తి కమిటీ సిఫార్సులు, చట్టముకు వ్యతిరేకంగా వున్నవని సంజీవరెడ్డిగారు పత్రికా విలేఖరుల గోష్ఠిలో మాట్లాడుతూ సెలవిచ్చారా లేదా అని నేనడుగుతున్నాను. ప్రొహిబిషను సూత్రాలు వృధాకావని చెప్పిన సంజీవరెడ్డిగారు ఈనాడు శాసనసభ అంతా రాజీనామా పెట్టాలిగాని రామమూర్తి కమిటీ రిపోర్టును అంగీకరించడానికి వీల్లేదని ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు కమిటీ చేసిన తీర్మానాన్ని తప్పించుకొంటానికిగాను శాసనసభలో చేసిన ప్రకటనలు గాలికెగరగొట్టే స్థితికి వచ్చారు. మన యొక్క ప్రజాస్వామ్య ధర్మం, సాంప్రదాయం ఇది కాదని మనవి చేస్తున్నాను. అధికారంలో వుండి మీరు ఎన్నోమాటలు చెప్పవచ్చు. ప్రపంచ చరిత్ర మీరు మార్చలేరు. యధార్ధ స్థితిని మీరు మార్చలేరు. నిన్న సంజీవరెడ్డిగారు మాట్లాడుతూ ప్రపంచములో ఎవరూ మాట్లాడనంతగా చాలా ఛలోక్తులతో, చిందులాడుతూ మాట్లాడారు. ఏమిటి మీరు చెప్పేది, నేను వినేది అన్నారు. నిజమే. సర్వజ్ఞానం సంపూర్ణ పరిజ్ఞానం కలిగిన సంజీవరెడ్డిగారు ఆ విధంగా అన్నది తప్పుకాదని చెప్పడం లేదు. సకల సంపూర్ణ విజ్ఞానంగల సంజీవరెడ్డిగారు చేసినటువంటి ప్రకటనలు చేయలేదని చెప్పగలిగారా అని అడుగుతున్నాను. ప్రకాశంగారికి శిష్యులైనటువంటి మీరు నిన్నటిదాకా ఆయనకు పాఠాలు చెప్పారు.

**Deputy Speaker:**—మీరు ఆ విధంగా వ్యక్తిగత దూషణలు చేయవద్దు.

**Sri G. Latchanna :**—నిన్నవారు చెప్పినవేనండి. అది తప్పుఅయితే వదలివేస్తా. నిన్న వారు చెప్పినారు నేను ప్రకాశంగారి శిష్యుడనని.

**The Hon. Sri N. Sanjeeva Reddi :**—నేను వారికి సమాధానము చెప్పవలసి వచ్చింది. నిన్న చెప్పినది ఈనాడు మళ్లా చెప్పవలసి వచ్చినది. నిన్నకూడా వారు అన్నారు, విధిలేక నేను చెప్పవలసి వచ్చింది. ఈనాడు వారు మళ్లా మొదలుపెడితే మళ్లా చెప్పవలసి వస్తుంది. I can only say it will all be unfortunate.

4th November 1954]

Deputy Speaker :—శాసనసభలో గౌరవసభ్యులు మాట్లాడేప్పుడు కేవలం సాంప్రదాయ సిద్ధంగాను శాసనసభ గౌరవ మర్యాదలు నిలబెట్టేట్లుగాను మాట్లాడాలిగాని వ్యక్తిగత విషయాలు, సంబంధబాంధవ్యాలు మాట్లాడకూడదని ఒకసారి సభానభ్యులకు చేబుతున్నాను.

Sri G. Latchanna :—స్పీకరుగాదు రూలింగు యిచ్చారు కాబట్టి దానిని తప్పనిసరిగా శిరసావహించవలసి వుంది.

The Hon. Sri N. Sanjeeva Reddi :—లచ్చన్నగాదు మరచిపోతున్నారు.

Deputy Speaker :—నేను వుభయులకూ చెప్పినాను, మీరు వుభయులు మరచిపోయినట్లున్నారు.

Sri G. Latchanna:—వ్యక్తిగత ద్వేషము వుంటే క్షమించాలని నేను మనవి చేస్తున్నాను. ప్రకాశంగారు మనందరికి గురుతుల్యులు అని వారు అన్నారని నేను చెబుతూ మాట్లాడాను.

ముఖ్యంగా ఈ సారా, నీరా గురించి ప్రభుత్వం ప్రచారం చేస్తుంది. రామమూర్తి కమిటీ చర్చించినపుడు పటాభి రామారావుగారికి ఎలక్షన్సులో ఎంత ఖర్చు అయినదో తెలుసుకోడానికి కమిటీని వేస్తాము అని వాగ్దానం ఇచ్చారు. ఇంకా వేయలేదు. వాగ్దానం పెండింగులో ఉంది.

The Hon. Sri S. B. P. Pattabhirama Rao :—అయ్యా, ఇది స్వవిషయం.

Sri G. Latchanna:—తప్పైతే withdraw చేసుకొంటాను. క్రిందటి మే నెలలో విశాఖపట్టణంలో తీర్మానం జరిగింది. గాంధిగారి పేరు చెప్పి రాజేశ్వరరావుగ్గారు బ్రహ్మాండమైన ఉపన్యాసము ఇచ్చేరు. హరిజనులు నలిగిపోతున్నారు అని శాంతప్పగ్గారు, సంజీవరెడ్డిగారు చెప్పేరు. ఏడు సంవత్సరాల క్రిందట ఈ ప్రోహిబిషను చట్టము పెట్టేరు. ఈ ఏడు సంవత్సరాలలో శిక్షలు పొందినవారు ఎవరు. రాజమండ్రి జైలు రికార్డులు, కోర్టుల రికార్డులు చూస్తె తెలుస్తుంది. అదృష్టహీనులు, దురదృష్టవంతులు ఎంతమందిని ఎన్ని కుటుంబాలను ముంచుతున్నది ఈ ప్రొహిబిషను చట్టం. చట్టాన్ని వ్యతిరేకించినవారు గర్భదరిద్రులూ ఉన్నారు ఉన్నవారూ ఉన్నారు. నాలాంటి పొడుగు చేతులవారూ ఉన్నారు. రాజకీయపార్టీ నాయకులకు ప్రభుత్వపరిపాలనలో ప్రాధాన్యం వహించిన వారికి వంటసారాతో సంబంధం ఉంటే ప్రొహిబిషను S. I. గారు ఆమడ దూరానికి కూడా రారు. వేలకొలది పెట్టుబడి పెట్టిన దొంగ సారా బట్టీలవారిమీద ఒక్క కేసైనా పెట్టిందా. ఏడు సంవత్సరాల చరిత్రలో ఎంతమందికి శిక్ష వెయ్యకల్గింది. అని అడుగుతున్నాను. అది గీతపనివారి సమస్యకాదు కులానికి సంబంధించినది కాదు.

[Sri G Latchanna] [4th November 1954

నాలుగు కులాలవారికి సంబంధించినది. ఇది పుల్లారెడ్డిగారు లేవతీస్తున్న సమస్య అని అంటున్నారు ఇది వర్గానికిచెందిన సమస్య కాదు. నాలుగు వృత్తులవారూ ఉన్నారు. ఈనాడు ప్రొహిబిషను చట్టము క్రింద శిక్షలు పడినవారి జాతుల లెక్కలు చూడండి. రామమూర్తి కమిటీవారు ఏమి చెప్పేరు? అగ్రజాతులు అనిపించుకొనే బ్రాహ్మణులు, క్షత్రియులు కూడా ఈ చట్టంక్రింద జైలుకు వెళ్లుతున్నారు. రెండు బాటిల్సు అమ్మితే 3/- రూపాయలు వస్తే ఒక రూపాయి పోలీసు వారికి చెల్లిస్తూ ఉన్నవారిని ప్రొహిబిషన్ చట్టం నేరస్థుల జాతుల క్రిందతయారు చేస్తూ ఉంటే ఇది భూలోకస్వర్గం అని ఎలాగ ఉపన్యాసం చెయ్యడం. ఇది ఏమి ప్రజాస్వామికమో ఆలోచించవలసినదని మనవి చేస్తున్నాను. నిజముగా మద్యపాన నిషేదచటం మీద మీకు విశ్వాసం ఉంటే అన్న, బావమరది సహచరుడు, పార్టీ సభ్యుడుగాని త్రాగుతూ ఉంటే వద్దు అని చెప్పి మాన్పించడానికి ప్రయత్నించండి. నువ్వు ఏమిచేసినావయ్యా అని అడగవచ్చును. గర్వంగాకాదు, వినయపూర్వకముగా మనవి చేస్తున్నాను. ఆంధ్ర దేశములో మద్యపాన నిషేదము రావలెను అని, వచ్చిన తరువాత ఇది జయప్రదము కావలెనని నేను ప్రయత్నము చేసినాను. 1930 లో జైలు నుంచి వచ్చిన తరువాత గాంధి ఇర్విను పాక్టు వచ్చినప్పుడు మూడు తాలూకాలలో 8 మాసములు కొట్ల దగ్గర పికెటుంగ్ చేసినాము. 300 కుటుంబాలు అలోలక్షణా అని ఏడుస్తూ ఉన్నా 100 కి 10 మంది గీతపనివారు ఉంటే ఉండవచ్చును, గాని 90 మంది బాగుపడితే బ్రతకవచ్చునని కృషిచేసిన మనుష్యులలో నేను ఒకడను. ఇది కాంగ్రెసు పెద్దలకు తెలిసిన విషయమే. మద్యపాననిషేద చట్టము వచ్చిన తరువాత సేవాదళ సభ్యుడనుగా సలహాసంఘాలు పెట్టి ప్రొహిబిషను డిపార్టుమెంటు ద్వారా మా జిల్లాలోను, అన్ని జిల్లాలలోను ప్రొహిబిషను సిద్ధాంతముల గురించి కృషి చేసినవారిలో నేను తక్కువవాడను కాదని మనవి చేస్తున్నాను. సామాన్య ప్రజలు సర్వనాశనం అగుచున్నారని రామమూర్తి కమిటీ డాక్యుమెంటులతో, నిదర్శనములతో చెబుతూఉంటే కాదు, కాదని అంటూ ఉష్ట్రపక్షి సామెత ప్రకారము ఇసుకలో తలదాచుకొని ఏమిలేదన్నట్లు ప్రజలు అందరు బాగున్నారంటే ఆ సామెత క్రింద వస్తుందా రాదా మీరే ఆలోచించవలెనని మనవి చేస్తున్నాను. ఈ ప్రొహిబిషను చట్టమువల్ల చాలామంది నేరస్థుల జాతిగా తయారగుతున్నారు. చట్టమువల్ల బాగుపడినవారూ ఉన్నారు. బాగుపడినవారు మూడు వర్గాలు. ప్రొహిబిషను డిపార్టుమెంటు అఫీసర్లు, వేలకొలది పెట్టుబడులుపెట్టి వంటసారా బట్టీలు పెట్టినవారు బాగుపడవచ్చును కొంతమంది కాంగ్రెసు పెద్దలు బాగుపడవచ్చును. కాని సామాన్యప్రజలు బాగుపడ్డారని చెప్పడం ఆత్మద్రోహమని మాత్రము మనవిచేస్తున్నాను. ఒక రాజకీయ పార్టీ ఆదర్శము కోసము చేస్తున్నపని తప్ప ఇంకేమి కాదు. ప్రొహిబిషను మంత్రిగారు గొప్ప ఉపన్యాసము చేసినారు. రామమూర్తి కమిటీ విషయమై ఎందుకి చలగాటం. గవర్నరుగారి సందేశములో తెలియచేసింది ఏమిటి? నీరా భవనాలన్నారు. ఒక అంతస్థు భవనమా ? ఆ వివరాలు ఎక్స్‌ప్లైను చెయ్యడానికి ఏమి అడ్డు వచ్చిందని నేను అడుగుతున్నాను. జిల్లాకు ఒక కేంద్రము పెడతామని, అది జయప్రదము అయితే రాష్ట్రం అంతటా వ్యాపింప చేస్తామని అంటున్నారు. [illegible] తిండిలేకపోతే ఎంతకాలము ఉండగలము అని మనవి చేస్తున్నాను. కొంతమంది మిత్రులు మేము చేస్తున్నది సత్యాగ్రహము కాదు, దురాగ్రహము అని చెబుతున్నారు. ఈ భాష్యం చెప్పేవారి విషయం నేను వేరే చెప్పనవసరంలేదు. దురాగ్రహము ఇష్టములేని వారు చెప్పే మాట అని నేను చెప్పగలను. మరి వ్యభిచార నిషేధ

శాసనము ఉన్నా వ్యభిచారము జరుగుతూ ఉన్నది కాబట్టి ఆ చట్టము తీసివేయ కూడదా అని అంటున్నారు ఆ మాదిరిగానె ప్రొహిబిషనుకూడా రద్దుచేయమంటారా అని అడుగుతున్నారు అనెకమంది పెద్దలు, జడ్జిలుకూడా అంటున్నారు మేము ముట్టుకోము అంటున్నారు ఒక అణా రెండణాలు లాభం తీసికొనే గీత వారిని వ్యభిచార వృత్తితో పోల్చడం ఎంత అన్యాయం యుక్తి వాదముతో చేస్తున్న వాదన తప్ప ఇంక ఏమి కాదు చరిత్రను మనము మరచిపోకూడదు. బ్రిటీషు చరిత్రకాదు, ముస్సొలీనీ చరిత్రకాదు, హిట్లరు చరిత్రకాదు, గత చరిత్ర జ్ఞాపకం ఉంచుకొనవలెనని మనవి చేస్తున్నాను.

ప్రజలు ఎవరి అబ్బసొత్తుకాదు. అది మనం కాదనడానికి వీలులేదు. ముఖ్యంగా నేను మనవి చేసేది ఏమిటంటే ఈ ప్రొహిబిషన్ చట్టాన్ని మీరు అమలుపరచడం సరిగ్గా లేదని. మీరు గెలుచుకోగలము అనుకొని, మీ వాగ్దాటితో చిందులాటతో వ్యవహారం సాగించుకుందాం అనుకున్నా సాగదు అని మనవిచేస్తున్నాను. ఇపుడు వున్న మనోజ స్థితిలో, మానవప్రకృతిలో ఊరికి ఒక గాంధీగారు వచ్చినా ఈ కల్లు సారాయి సమస్యను జయప్రదంగా సాధించలేమని వెనుకటి చరిత్ర రుజువు చేసినది. మంత్రిపుంగవులలో విశ్వనాథంగారు, తిమ్మారెడ్డిగారిని మినహాయిస్తే మిగిలిన అయిదుగురు మంత్రులు పాత పెద్దలేకదా అని అడుగుతున్నాను మీరు ఎంతవరకు జయప్రదంగా అమలు చేశారు? కఠినంగా అమలుచేయాలని చేసిన ప్రతి ప్రకటన, ప్రతి G. O. క్రొత్తక్రొత్త లంచాలను సృష్టించిందేతప్ప ఎంతవరకు అమలు కాబడ్డాయి మన కర్నూలులో బైలు దేరిచూచిన ఎన్నిచోట్ల సారాయిబట్టీలు దొరుకుతాయో చూపవలసినపని వున్నదా? విశ్వనాథంగారు నాతోవస్తే మిజైళ్లలో చూపిస్తాను సారాయి, బ్రాందీ మీ డిపార్టుమెంటుద్వారా మీ విధానాలద్వారా, ప్రతివారి ఇంటా, వంటా, ఇరుగునా పొరుగునా కంటికి ప్రత్యక్షంగా కనిపిస్తుంటే, అబ్బెబ్బె, ఇది అంతా భూలోకస్వర్గం, ఆదర్శప్రాయం ప్రజాస్వామికం, పేదల రక్షణ అని ఉపన్యాసాలు చేయడం సబబుకాదు. గీతపనివారు మనుష్యులని గుర్తించాలంటున్నాను.

(AT THIS STAGE Mr. SPEAKER RESUMED THE CHAIR)

మూడు తరాలవరకు కృతజ్ఞతా ధన్యవాదాలు, ఏడు సంవత్సరాలుగా నిషేధించి నపుడు హామీ ఇచ్చివున్నారు, వారికి ఒక గౌరవమైన వృత్తిని ఇస్తాము అని, భూలోక స్వర్గం చూపిస్తాము అని, ఏడు సంవత్సరాలనుంచి ప్రతి సంవత్సరం వరుసగా రెండు మూడుసార్లు విన్నపాలు, విజ్ఞాపనలు, దర్శనాలు చేస్తుంటే మీ ఆశీర్వాదాలుతప్ప వారికి ఏమిటి దక్కింది అని అడుగుతున్నాను వారు సత్యాగ్రహం చేసే త్రాగుబోతుల సత్యాగ్రహం అంటున్నారు. మంచిది, కల్లు త్రాగటానికి సత్యాగ్రహం అంటున్నారు, కాని వంటసారా చేసి బ్రతికేలి అనుకోటంలేదు, మీరు నిష్పాక్షికమైన విచారణ చేయించండి. S. B. P. Pattabhirama Rao గారు కాంగ్రెసు పెద్దలు. K. Apparao గారు గ్రామాల్లోతిరిగి జైళ్లకు వెళ్లడం ఎందుకు, ఈ అల్లరి మనకెందుకు, మనపని జరుగుతున్నప్పుడు సత్యాగ్రహం ఎందుకు అని ప్రచారం చేసినసంగతి రుజువు చేయక పోతే నా శాసనసభా సభ్యత్వాన్ని exparte decree క్రింద రద్దు చేయవచ్చునని మనవి చేస్తున్నాను. ఇదేనా గాంధీగారుచెప్పిన సత్యాగ్రహం; ఏదోవిధంగా మనపని జరుగుతోంది కాబట్టి సత్యాగ్రహం ఎందుకనేనా? గడబిడలు ఎందుకనేనా? ఈ సత్యాగ్రహం విఫలమైనది అంటున్నారు. విశ్వనాథంగారు విశాల హృదయంతో, కనికరంతో, చెంపలు వాయించుకుంటే, గుంజీలు తీస్తె ఖైదీలను విడుదల చేస్తాము అన్నారు. విడుదల చేశారు, చాలా విశాలహృదయం, కనికరం కలవారు. ఈవిషయం విచారణచేయాలి అని అడుగుతున్నాను. సమాధానం ఇచ్చారు. మళ్లీ ఈరోజు సమాధానం వ్రాస్తున్నాను. నేను incidents ఇస్తాను. రాత్రిపూట జైలురూల్సుకు వ్యతిరేకంగా 90 మంది

ఖైదీలను పెట్టేచోట 730 మందిని lock up చేయించి, రాజమండ్రిలో 1340 ఖైదీలు వుండేచోట 3800 మందిని lock up చేయించిన ప్రజారాజ్యం ఈ ప్రకాశం పంతులుగారు బ్రతికివుండగా నడుస్తొంది మేము ప్రజలమా, నరరూప రాక్షసులమా అర్థం కావడంలేదని మనవి చేస్తున్నాను 1932 లో ప్రకాశం పంతులుగారు జైల్లో వుండగా ఎవరికో ఏహస సంస్కారాలు అధికారులు చేయనివ్వలేదని తెలిసినపుడు జైలుగోడలు బ్రద్దలు కొట్టండిరా అన్న ప్రకాశంగారు రాజ్యంచెస్తుంటే జైలు అధికారులు అయిదు గురిని పట్టిపెట్టుకున్నారయ్యా అంటే statement ఇవ్వరు ఇది బ్రిటీషు సామ్రాజ్యవాదంకంటే మితిమించిపోయిన దుర్మార్గం అని మనవిచేస్తున్నాను నలుగురు చచ్చిపోతున్నవారిని విడుదలచేస్తే, ఇంటికి చేరేటప్పటికి చచ్చిపోయారు ఇది ఏమంటే ప్రకటన లేదు బ్రిటిషు సామ్రాజ్యవాదమైనా ఇటువంటి పాపానికి ఒడిగట్టిందా? మీకు జాగా లేకపోతే ఖైదీలను జైళ్లలో పెట్టే నైతిక, రాజకీయ హక్కు మీకు వున్నదా? ఈ సమస్య ఈనాటితో వదలదు. కట్టండి, తొందరగా జైళ్లను కట్టండి, ఇంకా జైళ్లు కట్టుకోవాలి మీరు ఈ శాసనసభ వస్తోందని కనికరిస్తున్నాం అంటున్నారు. ఆ కనికరం కాస్త కట్టిపెట్టండి. సిద్ధంగా వున్నాము మాబోటి దుర్మార్గులు బైట వుండకూడదు. జైళ్లు కట్టుకోండి. అనవసరంగా అధికారంలోనివాళ్లంకదా అని ఏమోమాట్లాడి లాభంలేదు ఈ శాసనసభలో ఈ తీర్మానాన్ని గారడిచేసి, పిల్లి గాంధిచేసి, మార్పించలేమా అనుకోవద్దు. కాలం ఎపుడూ ఒకమాదిరిగా వుండదు. కాలమాన పరిస్థితులు మనకుమించిన మహా ప్రభువులకె పాఠాలు చెప్పాయి, మనకుకూడా చెబుతాయి అని మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

**Mr. Speaker:**— ఈ తీర్మానాన్ని ఎల్లుండి సాయంత్రం 5 గంటలకు వోటింగు పెడతాము.

**Hon. Sri N. Sanjeva Reddi:**— అయిదుగంటల లోపుగా ఓటు ముగిస్తే రైలుకు వెళ్లేవాళ్లు వెడతారు. అందుచే అయిదుగంటలకే వోటు ముగిస్తే మంచిది.

**Mr. Speaker:**— చాలా speakers వున్నారు మా ఇబ్బంది మీకు తెలుసు. 5-45 గంటలకు పూర్తిచేస్తాము.

**Sri K. Rajagopala Rao:**—అధ్యక్షా! మంత్రివర్గంపైన ప్రతిపాదింపబడిన ఈ అవిశ్వాస తీర్మానాన్ని కమ్యూనిస్టు పార్టీ తరపున నేను బలపరుస్తున్నాను. ఇది మద్యపాన నిషేధ సమస్యపై మంత్రివర్గం నిజాయితీకి, వారి ప్రజాస్వామ్య పద్ధతులకు ఒక గీటురాయిగా పరిణమించింది. శాసనసభ తీర్మానం చేస్తే, ప్రజలు మద్యపాన నిషేధమును రద్దుచేయుమని ఎంతో ఆందోళన చేసినా మొండికేసి తమ చిత్తం వచ్చినట్లు పరిపాలన సాగించిన పద్ధతి. ప్రభుత్వం శాసనసభా నిర్ణయం పాటించడం అనే సామాన్య ధర్మం కూడా మంత్రివర్గం అవలంబించడం లేదు. దీనివల్ల కలిగినటువంటి ఫలితాలు చూస్తూనేవున్నాం 5 నెలలయినది శాసనసభ తీర్మానంచేసి, దానికి తగిన విలువ యివ్వాలనేటటువంటి అభిప్రాయం గాని ఆలోచనగాని యీ మంత్రివర్గానికి రావటంలేదు. అందువల్ల యీ మంత్రివర్గంపైన విశ్వాసంలేదని తీర్మానం చేయడం కంటె శాసనసభకు మరొక మార్గం కనబడకుండా పోయింది. ఎన్నోవందల మంది వృత్తులు పోయినటువంటివారు యీ మద్యపాన నిషేధ చట్టం రద్దుచేయమని చెప్పి చేసిన శాసనసభా తీర్మానం అమలుపరచమని ఆందోళన చేసి ఎందరో జైళ్లకు పోయి బాధలకు గురి అయినారో యీ నాలుగు మాసాలుగా చూస్తూనే వున్నాం. ఆగస్టు 16వ తేదీన ప్రారంభించబడిన సత్యాగ్రహంలో మాజీ కల్లుగీత పనివారల

సంఘం సాగించిన పోరాటంలో కమ్యూనిస్టు పార్టీ తరపున అనేకమంది పాల్గొన్నారు. కొన్నివేల మంది జైలుకు పోతే శాసనసభయొక్క తీర్మానాన్ని కాలరాయడమే కాకుండా వారిని జైలులో పెట్టి అనేక బాధలుపెట్టి బ్రిటిషు సామ్రాజ్య వాదుల పరిపాలన మర పించాయి. వృత్తులుపోయి రక్షణ కల్పించమని, శాసనసభ తీర్మానాన్ని అమలుపరచమని సత్యాగ్రహ పద్ధతుల ద్వారా జైలుకుపోయిన వారికి తిండి పెట్టకుండా బ్రిటిషు సామ్రాజ్య వాదుల నాటి దేవతా పులుసులు పెట్టి, బలవంతంచేసి క్షమాపణ పత్రాలు సంపాదించే విధానం అమలుపరచడంలో ప్రభుత్వం వెనుకాడడంలేదు. మిత్రులు లచ్చన్నగారు ఈ విషయమైచెప్పారు. జైలులో ప్రభుత్వం అవలంబించిన విధానం మూలంగా అయిదుగురు ఏవిధంగా ప్రాణాలను గోల్పోవలసివచ్చిందో మనం చూచాము. ఇంతకంటె దారుణం మరొకటి వుండదు. శాసనసభ తీర్మానం చేసింది మద్యపాన నిషేధం చట్టం రద్దుచేయ మని మీకందరకు తెలుసు. ప్రభుత్వం ఆ తీర్మానాన్ని దిక్కరించడమే కాకుండా ఆ శాసనం అమలుపరచాలని న్యాయ ప్రకారం వాదించినవారిని జైలులో పెట్టి హింసించి, క్షమాపణ పత్రాలు సంపాదించ చూచినది. ఆవిధంగా ఇది ప్రజాస్వామ్య సూత్రం పాటించడానికి పూనుకోలేదు. అందువల్ల యీ ప్రభుత్వం మైన విశ్వాసంలేదు అని వెల్లడించడం కంటె శాసనసభకు మరొక మార్గం కనపడడం లేదు అని తమకు మనవి చేస్తున్నాను. ఈ శాసనసభ చేసినటువంటి నిర్ణయాలను కాలదన్ని, యీ మద్యపాన నిషేధ విషయంలో మొండి కెత్తడంకంటె యీ ప్రభుత్వం పరిపాలనా పద్ధతులలో శాసనసభయొక్క గాని, ప్రజలయొక్క గాని విశ్వాసం సంపాదించ లేక పోతుంది. ఈ ప్రభుత్వం, యీ మంత్రివర్గం అధికారంనుంచి దిగితేనే తప్ప మన రాష్ట్రం బాగుపడదని, ప్రజాస్వామ్యంకు విలువ ఏర్పడదని, స్పష్టంగా కనపడుతున్నది. దానికి నిన్నా మొన్న శాసనసభలో జరిగినటువంటి చర్చలు మనకు తార్కాణం. ఎంత సేపూ ప్రతిపక్షం చెబుతూన్నటువంటి విమర్శలుగాని శాసనసభ చేస్తున్నటువంటి నిర్ణ యాలు వేటినీ మన్నించడం అనే ఆలోచన అసలు యీ మంత్రివర్గానికి రాలేదు. చేస్తున్న విమర్శలను సహృదయంతో అర్థం చేసుకుందామనే అభిప్రాయం లేకుండా పోయింది. అందుచేత కాంగ్రెసు పార్టీ ద్వారానే పరిపాలన చేసుకోవచ్చునని మొన్న హనుమంతరావుగారు తమకు విన్నవించారు. కాంగ్రెసు పార్టీ నిర్ణయాలు ప్రకారం రాష్ట్ర మును పరిపాలించ దలచుకున్నట్లయితే శాసనసభను రద్దుచేసి కాంగ్రెసు పార్టీ ద్వారానే పరిపాలన చేసుకోవచ్చు. అంతేగాని ప్రజాస్వామ్యం అని పేరుపెట్టి శాసనసభ నిర్ణయాలు న్యాయంగా, ధర్మంగా పరిపాలించలేక పోయింది. ఎంతసేపూ ప్రతిపక్షంమీద రాళ్లు వేయడం, వారు దుమ్మెత్తి పోస్తున్నారనడమే గాని వారు చేస్తున్న నిర్మాణాత్మకమైన సూచనలు, చేస్తున్న విమర్శలు పాటించే పద్ధతి కనపడ్డంలేదు. సంజీవరెడ్డిగారు ఒకసారి కాదు అనేకసార్లు చెప్పారు. మన రాష్ట్రంలో ప్రజల్ని ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి ప్రతిపక్షం సూచనలు చేసిందని తమకు అనేక సందర్భాలలో కనబడుతుంది. బంజర్ల సమస్య తీసుకోండి. బంజర్ల సమస్య పరిష్కారం చేయడం కోసం వివిధ ప్రజాప్రతినిధులతో కూడిన సంఘాన్ని నియమించి ఆ సంఘం యిచ్చే సలహాల ప్రకారం పంపకం చేయాలని సలహాయిస్తే అది నిర్మాణాత్మకమైన సూచన కాదా? ఇండ్ల స్థలాలున్నాయి. మన ఆంధ్ర దేశంలో అనేకచోట్ల అనేక బీద ప్రజలు యిండ్ల స్థలాలకు పట్టాలు లేకుండా వున్నారు. వారికి పట్టాలు యివ్వమని శాసనసభ తీర్మానం చేస్తే అది నిర్మాణాత్మకమైన సూచన కాదా? కౌలుదారీ చట్టం చేయమని సూచన చేస్తె అది విమర్శా? నిర్మాణాత్మకమైన సూచనకాదా? ఇనాందారీ చట్టం చేయాలి, దానికి అనుకూలమైన సవరణలు చేయాలంటే అది నిర్మాణాత్మకమైన సూచన కాదా? నిర్మాణాత్మకమైన సూచనలు చేయడంలేదనే చకబారు ఆరోపణ చేయడం జరుగుతున్నదిగాని, చేసిన సూచనలు అమలు పరచడానికి పూనుకోవడం లేదు.

మనకు దీని ఫలితంగా ఏర్పడుతున్నటువంటి అవలక్షణాలు అనేకం వున్నాయి శాసన సభ నిర్ణయాలను అమలుపరచడంలేదు విమర్శలను స్వీకరించడంలేదు దీని ఫలితం ఒకే ఒకటి కనపడుతున్నది. అది నిన్న సంజీవరెడ్డిగారు వుపన్యాసం చూచినపుడు కనపడుతుంది. కొంచెం పరుషపదం అని వెనుకాడు తున్నాను. కాని అది చాల ఉచిత మైన పదం అనుకుంటాను. ఆ ఉపన్యాసం చూస్తే కెవలం అహంబావం ప్రతిబింబిస్తు న్నది తప్ప శాసనసభయొక్క నిర్ణయాలు అమలుపరిచే వుద్దేశం ఎక్కడా కనపడడం లేదు. లేకపోతే ఏమిటి చెప్పండి. పుల్లారెడ్డిగారు యీ యుగములో మంత్రికాలేరా సంజీవరెడ్డిగారున్నారు. ఆయనవల్ల అయేటటువంటి పనా అది? ఇంతకంటె పెద్ద వారు విర్రవీగినవాళ్ళు హిట్లరు, ముసొలినీ, చాంకైషెక్ జివితాలు చూస్తే వారు కమ్యూ నిస్టులను అధికారంలోకి రానివ్వకుండా చేదామనుకుంటే వాళ్ళగతి యేమయింది ఇక ఇది సంజీవరెడ్డిగారివల్ల అయ్యే వ్యవహారమా? అందుచేత యిటువంటి అహంభావ పూరితమైన ప్రసంగం చేయడం మంచిదికాదు. ప్రజల సమస్యలమీద శాసనసభ చేసిన తీర్మానంను అమలుపరచకుండా వుండడం శోచనీయం. అందుచేత యీ మంత్రివర్గం మీద విశాస్వరాహిత్య తీర్మానం ప్రతిపాదించడం తప్ప ప్రతి పక్షానికి మరొక మార్గం లేకుండా పోతున్నది.

ఈ విశ్వాసరాహిత్య తీర్మానాన్ని ప్రతిపాదించడానికి మరొక కారణం అవసర మవుతున్నది. మీరు ప్రకటనల మూలంగా చేస్తున్నటువంటి పరిపాలనా పద్ధతుల మీద చాలా విమర్శలు సూచించాము. ముఖ్యంగా నిన్న వారు చేస్తున్నటువంటి ప్రసంగంలో, మోపిదేవి ఘట్టనలు గురించి, ఇంకా ఇతర చోట్ల వారు చేస్తున్నటువంటి ప్రసంగాలు గురించి కూడ ప్రసక్తికి తెచ్చారు. మోపిదేవి ఘట్టనలు గురించి, వారు ఒక statesman spirit తో రాష్ట్రానికి ఉప ముఖ్య మంత్రిగా ఉన్నటువంటి ఈ పెద్దమనిషి ఏదైనా ఒక ఘట్టన జరిగిందని చెప్పితే, అక్కడికి పోయి న్యాయాన్యాయాలను విచా రించి తమకు తోచినట్లు చేస్తె మాకు అభ్యంతరంలేదు. కాని సంజీవరెడ్డిగారు ఒకచోటే గాదు, అనేక చోట్లకు పోయి ఆ ఘట్టనలు గురించి ఉపన్యాసాలు చేస్తున్నారు. గ్రామాల లో మోపిదేవి పైన ఆయన చేసినటువంటి ఉపన్యాసాలు చూస్తె, అవి ఏవిధంగా ప్రజలను రెచ్చగొడుతున్నాయో, అశాంతిని రేకెత్తిస్తున్నాయో తెలుస్తుంది. వారు చెప్పే మాటలు— ఎవరైనా కొట్టితే, వారిని తిరిగి కొట్టమన్నారని గాంధీ చెప్పారట. ప్రభుత్వం కోసం పోలీసుల బలగం కోసం, ప్రజల క్షేమాన్ని చూడనవసరంలేదు. ఎక్కడికక్కడ, కత్తుల తోను, కటార్లతోను, వాళ్ళమీద తిరుగుబాటు, హింస చేస్తె ప్రభుత్వము అటువంటిదానికి మద్దతు ఇస్తుందట. ఈవిధమైన ఉపన్యాసాలు చేస్తూ ఉంటే, దేశంలో అశాంతి ఏర్పడు తున్నదంటే ఆశ్చర్యంలేదు. ఎంత సేపు చూచినా ప్రజలను రెచ్చగొట్టడం, పార్టీ కక్షలను హెచ్చుచేయడం, ప్రజలమీదపడే పోలీసులకు ప్రభుత్వము మద్దతు ఇస్తుందని చెప్పడం జరుగుతున్నది. ఏదైనా ఘట్టనలు జరిగితే, వాటిని పరిష్కరించే ఆలోచన శూన్యము. ఒకే ఒక మోపిదేవి ఘట్టనను గురించి అనేకంగా చెప్పారు. అక్కడ వచ్చిన తగాదా ఏమిటంటే, ఒక విద్యార్థి సంఘానికి ఎన్నికలు జరుగుతున్నటువంటి సంద ర్భంలో, ఆ పిల్లలలో తగాదా వచ్చింది. ఒకడు ఆ సంఘానికి, Students' Federation తరఫున నాయకుడుగా ఎన్నుకోబడితే, అవతల పక్షంవారు వారిని కొట్టడం, దుర్భాషలాడడం, వారిమీద దౌర్జన్యానికి పూనుకొనడం జరిగితే, వారుపోయి Headmaster కు చెప్పుకొన్నారు. అపుడు Headmaster అవతల పక్షంవారిని మంద లించాడు. ఏ పక్షమువారికైతే సంజీవరెడ్డి మద్దతు ఇచ్చి, వారిమీద పురిగొల్పాడో, ఆపక్షం వారి దౌర్జన్య చర్యలను వారిని ఆ Headmaster మందలించాడు. అపుడు ఆ పిల్లల తల్లిదండ్రులు, ఈ Headmaster కు మా పిల్లలను మందలించే సాహత్తు ఉన్నదా అని ఆయనమీద పడి, ఆయనను బెదరించి మరల తీసుకువెళ్ళారు. వారిచేత మళ్ళీ గల్లం తులు లేవదీశారు, హింసలు చేయించారు. ఎక్కడైన ఒక ఘర్షణ జరిగినా, దెబ్బలాడడం

జరిగినా, అక్కడికి పోయి దానిని విచారించి, న్యాయంగా దానిని పరిష్కరించుటకు బదులు పోలీసులకు మద్దతు ఇవ్వడం, ప్రజలను రెచ్చగొట్టటం, హింసలు చేయించడము, వీరు చేస్తున్న పని! ఇందుకైనా ఈ ప్రభుత్వము బలపడుతున్నది. ప్రతి విషయంలోను, సంజీవరెడ్డిగారు ప్రతిపక్షంమీద దౌర్జన్యాలను రెచ్చగొడుతున్నారని చెప్పుతున్నాను ఆ సందర్భంలో దెబ్బలు తినినటువంటి వారు ఇంకా ఆస్పత్రిలో ఉన్నారు D. M O ను తప్పడు certificates ఇవ్వాలని అడిగితే అతను ఇవ్వలేదు. అపుడు వారిమీద complaint చేశారు అప్పుడు దానిమీద departmental గా enquire చేసి సరిగా పరిష్కరించుటకు బదులు, ఆ hospital లోనే పదిమంది ఎదుట ఆ D. M. O. ను మీరు పుంచలించడం జరిగిందంటే, ఇందులో ఏమి న్యాయముందో ఆలోచించమని తమకు మనవి చేస్తున్నాను Head of the State గా ఉండేటటువంటి వారు, న్యాయా న్యాయాలను విచారించి సరిగా పరిష్కారం చేయుటకు బదులు, ఇష్టం వచ్చినట్లు అశాంతి, కల్లోలం వ్యాపించే పద్ధతులకు పూనుకోవడం తప్ప మరొకటి కన్పించడం లేదు. ఈవిధంగా పరిపాలన సాగుతూ ఉంటే, మంత్రివర్గం మీద మాకు విశ్వాసంలేదని వెల్లడించవలసిన అవసరం ఏర్పడింది. ఏపద్ధతి తీసుకొన్నప్పటికీ, అమాయకమైనటువంటి ప్రజలకు కష్టము, కలిగించే టటువంటి పద్ధతులు అవలంబిస్తున్నారు. సజీవమైనటువంటి పద్ధతులమీద, శాసనసభ యొక్క నిర్ణయాలనుగాని, ప్రజా సంస్థలు, ప్రజలు చెప్పేటటువంటి సలహాలను గాని పాటించే పరిపాలన కన్పడడంలేదు. అందువల్ల, ఈ మంత్రివర్గంపైన విశ్వాసం లేదనేటటువంటి తీర్మానాన్ని బలపరస్తున్నాను శాసనసభ్యు లందరు కూడ దీనిని బలపరచి, మన రాష్ట్రంలో సరియైన పద్ధతులలో, సరియైన పరిపాలన జరిగేటందుకు కృషి చేస్తారని ఆశిస్తూ విరమిస్తున్నాను.

**Sri D. Seetharamiah** —అధ్యక్షా! వాల్టేరు సమావేశంలో రామమూర్తి కమిటీ సిఫార్సులను వెంటనే ఆచరణలోకి తీసుకురావలెనని తీర్మానించి నప్పటికిని, కాంగ్రెసు ప్రభుత్వము ఆ శాసనసభా తీర్మానాన్ని కాలదన్ని ఇంకా తాను ప్రజాస్వామిక పద్ధతులను అనుసరిస్తున్నదని ప్రపంచానికి చాటడానికి ప్రయత్నిస్తున్నది. ఇంకను, గ్రామాలలో భూస్వాములు ఏవిధంగా దౌర్జన్య పద్ధతులలో కార్యక్రమాలను కొనసాగిస్తూ ఉన్నప్పటికీ, అవన్నీ ప్రజాస్వామికమని చెప్పకొంటూ ఉండే పద్ధతిలో తమ పరిపాలన సాగిస్తూ ఉన్నారు గాని నిజమైన ప్రజాస్వామిక పద్ధతులమీద లేదు. దేశంలో, గ్రామాలలో ఉన్న పరిస్థితులు గురించి ప్రజలలో ఒక అభిప్రాయ మున్నప్పటికీ, అదికాదు అని తమ అభిప్రాయాన్నే వాళ్లమీద రుద్దేటటువంటి పద్ధతులు ఈ శాసనసభలో కాంగ్రెసు మంత్రులు ప్రవేశపెడుతున్నారు. ఇదంతా చూస్తె ఇది భూస్వాముల యొక్క ప్రజాస్వామికం గాని ప్రజలకు కావలసిన, ప్రజలకు లాభకరమైన ప్రజాస్వామికం కాదు అనేది మనమంతా గుర్తించవలసి యున్నది.

ఇక మద్యపాన నిషేధ చట్టము వలన 18 కోట్లు రూపాయలు ప్రభుత్వానికి నష్టము వస్తునట్లు తెలుస్తున్నది. అంతే కాకుండా, ఈ చట్టము వలన, పేద ప్రజలు ఎన్ని లంచాలకు గురి అగుచున్నారో, గమనించవలసి యున్నది. మొత్తంమీద 20 కోట్లకు పైపెచ్చుగానే ఈ లంచాలు వసూలు చేయబడుతున్నదంటె ఇందులో ఏ మాత్రము ఆశ్చర్యం లేదని నాయొక్క అభిప్రాయము. ఉదాహరణకు: మదనపల్లికి 5 మైళ్ళ దూరములో ఒక హరిజన పల్లె ఉన్నది. సాయంకాలము 6 గంటలకు మదనపల్లి తాలూకా పోలీసు స్టేషను staff, అక్కడి హరిజనులకు చుట్టు ముట్టడివేసి, వారి బిడ్డలు, స్త్రీలు, ముసలివాళ్లతో సహా ఒక్కొక్కరు 20 రూపాయలు లంచము కడితే సరి లేకపోతే మీపైన కేసులు పెట్టి జైలుకు వేస్తామని బెదరించడం జరిగినది. కాని వారి పరిస్థితి చూస్తే చాలా దుర్భరంగా ఉంటుంది. వారు భూములు లేనివారు. ఉన్నాకూడ

పంటలన్నీ ఎండిపోయాయి. మదనపల్లి తాలూకాలో లక్షల ఎకరాలకు పైగా రాగి, సజ్జ పంటలు ఎండిపోయాయి, చెరువుల క్రింద వరి పంట కూడ లేదు అటువంటప్పుడు ఈ పేద ప్రజానీకం వద్ద, అందులోను హరిజనుల వద్ద ఏమి డబ్బుంటుంది ఏరీతిగా ఇవ్వగలరు. అటువంటివారిని, మీరు లంచాలు ఇస్తే సరి, లేకపోతే మీపైన కేసులు పెడతామని వారిపైన దౌర్జన్యం చేస్తె, వారు భయపడి, తమ బిడ్డలను పెద్ద రైతుల వద్ద జీతాలకు పెట్టి 15, 20 రూపాయలు తెచ్చి, తమకు ఉన్న దూడలు కూడ అమ్ముకొని లంచాలు కట్టి కేసులనుంచి తప్పించుకొంటారు ఈ విషయం మదనపల్లిలో అందరికి తెలిసినదే. అంతేకాదు అక్కడికి దగ్గరలో సుగాలి గ్రామంలో వీళ్లు స్త్రీలను మానభంగం చేయడం కూడ జరుగుతున్నది కనుక ఈ చట్టము ఎటువంటి పనులకు, ఎటువంటి కష్టాలకు దారితీస్తున్నదో ఒక తూరి అందరు యోచించవలసిన అవసరమున్నది.

ఈ విధంగా బీదప్రజలు, అందులోనూ హరిజనులు బాగా బాధపడుతున్నారు ఈ మద్యపాన నిషేధ చట్టం వుంటే హరిజనులు, బాగుపడతారని వల్లెవేస్తున్నటువంటి హరిజన్ M. L. A. సోదరులకు, అందరికీ నామనవి ఏమిటంటే, ఈ చట్టంవల్ల, ఈ దినం హరిజనులు జైళ్లలో కూర్చొని ఉన్నారు ఇదివరకు లచ్చన్నగారు తెలియ జేసినట్లుగా ఈ దినం Vellore జైలుకాని, Rajahmundry sub-jail కాని చూస్తే అంతాకూడా హరిజనులు, పేదలు ఉన్నారుకాని ఈ నాడు తాగుతున్నటువంటి భూస్వాములు లేరు. కావాలంటే పోనీ ఈనాడు విచారణచేసి చూస్తే భూస్వాములు, పెద్ద పెద్ద ఉద్యోగస్థులు తాగుతూ ఉన్నారుకదా, వారిపైన ఒక కేసయినా ఉందా? నిన్న నేను ఈ విషయమునకు సంబంధించిన ప్రశ్నను వేశాను దానిని చలోక్తిగా తప్పించటానికి ప్రయత్నించారు. కాని అందుకు అవకాశం కల్గలేదు మాకు ఆ ప్రశ్నపై supplementary లు వేసేదానికి, ఒకతూరి ఆ విషయాలనన్నింటిని చెప్పడానికి అవకాశం లేదు. ఇక కాళహస్తిలో ఏమి జరిగింది? ఆ వేసిన ప్రశ్నలో ఉన్నటువంటి పేరుగల, ముగ్గురు, నరసారెడ్డి, గురవారెడ్డి, ఇంకొక క్రిష్ణారెడ్డి అనేటటువంటి వారు భూస్వాములు. ఈ ముగ్గురు సారాబట్టి పెట్టి కాచి అమ్ముతుంటే, కాంగ్రెస్ ప్రభుత్వం మద్యపాన నిషేధ చట్టాన్ని ఆచరణలో పెట్టమని instructions యిస్తూందిగదా? అనుకొని పాప పాటుపడి స్థానికంగా ఉన్న sub-inspector వారిపైన కేసు పెడితే, తరువాత ఆకేసు విచారణకు వస్తే, స్థానికమైనటువంటి కాంగ్రెసు నాయకులు జోక్యం కల్పించుకొని "ఆ కేసును withdraw చేయించ"మని పట్టుబడితే, ఆ sub-inspector గట్టిగా నిలబడి పెట్టినటువంటి కేసును withdraw చేసుకుంటే నాకు అవమానం అవుతుంది, నన్ను కాపాడండి అని కాంగ్రెసు నాయకులను కోరితే వారు అందుకు అంగీకరించక పైకివెళ్లి, తిరిగి విచారణకు పెట్టించారు. అపుడు sub-magistrate ఆ విషయంలో ఒక తీర్పుకూడా ఇచ్చారు. ఏమిటా తీర్పు అంటే, ఇది యదార్థంగా జరిగినటువంటిది కాని, ఈ విధంగా కాంగ్రెసు వాదులు చెప్పవలసినటువంటిది కాదు కాంగ్రెస్ వాదులు త్రాగుబోతులందరినీ కమ్యూనిస్టులనడం కాని, P. S. P. వారు అనడంకాని కాదు అని. ఇది యధార్థంగా కోర్టులో జరిగినది, record మూలకంగా ఉన్నటువంటిది. ఆముగ్గురు దొరికి కోర్టులో హాజరు అయ్యే సమయానికి వారిని bail పైన విడిచిపెట్టమని చెప్పారు. ఇంక తరువాత కేసులు విచారణ చేసినపుడు, ఆ ముగ్గురు కోర్టులో హాజరు కాలేదు. కోర్టుకే రాలేదు. అపుడు, వారు మాకు దొరకడంలేదు, పోలీసులకే దొరకడంలేదు, కాబట్టి మేము ఈ కేసును రద్దు చేస్తామని ఒక Dy. S. P. విచారణ జరిపించి యిచ్చినటువంటి రిపోర్టుపైన ఆధారపడి sub-magistrate తీర్పు చెప్పవలసి నటువంటి అవసరం ఏర్పడింది. ఈ విధంగా కోర్టుల్లో కాంగ్రెస్ నాయకులు జోక్యం కల్పించుకొని ప్రజాస్వామ్యాన్ని భంగపాటు చేస్తున్నారు అనేటటువంటి విషయాన్ని మీకు మనవి చేస్తున్నాను. ఈ విధంగా ఉన్నటువంటి మద్యపాన నిషేధ చట్టాన్ని ఒకప్రక్క దుర్వినియోగం

చేస్తున్నటువంటి మీరు, రెండవ ప్రక్క ఏ విధంగా దీనిని అమలు జరిపించడానికి ప్రయత్నం చేస్తున్నామంటూ, సామాన్య ప్రజానీకంపైన దీని భారాన్నంతను వేసి, వారిని నాశనంచేస్తున్నారని, వారిపతనానికి కారకులౌతున్నారని చెప్తున్నాను అందుచేత మీరు ఈ చట్టాన్ని వెంటనే రద్దుచేస్తే గాంధిగారి ఆత్మకు శాంతి కల్గుతుందని, ఇప్పుడు గాంధిగారి ఆత్మకు నిజమైన శాంతి కల్గాలంటే ఈ చట్టాన్ని రద్దుచేయాలి అని చెప్తున్నాను ఈ చట్టాన్ని రద్దుచేస్తేనె వారి ఆత్మకు శాంతి కల్గుతుందేమోగాని, ఈ చట్టం ఉండేంతవరకు వారికి శాంతికల్గదు. బ్రతికి ఉన్నటువంటి వారికే శాంతి లేకుండాపోతె చచ్చి ఎక్కడో ఉన్నటువంటి వారికి శాంతి ఎక్కడినుంచి వస్తుంది? కాబట్టి ప్రజాస్వామిక పద్ధతుల ననుసరించి ఇప్పటికైనా ఈ కాంగ్రెస్ మంత్రివర్గం తగుశ్రద్ధ తీసుకొని ఈ రామమూర్తి కమిటీ చేసినటువంటి సిఫార్సులను ఆచరణలో పెట్టాలి అట్లా పెట్టడానికి మీరు వీల్లేదంటే ప్రజానీకం ఈ నాడె మీ మంత్రివర్గం మీద విశ్వాసం లేదని, నమ్మకం లేదని అంటోంది మీరు వెంటనే రాజీనామా పెట్టవలసిందే లేకుంటె మిమ్మల్ని అందర్నీ ప్రతిపక్షంలో ఉంటే వారంతా ఐక్యమైఓడించి, మిమ్మల్నిదించి ప్రతిపక్షులతో కూడినటువంటి ప్రభుత్వాన్ని ఏర్పరచవలసిన అవసరం వుందని మనవిచేస్తూ విరమిస్తున్నాను

Sri P. Venkatasubbaiah—అధ్యక్ష మహాశయా! ఈనాడు మనముందర ఉన్నటువంటి విశ్వాసరాహిత్య తీర్మానము అనేటటువంటిది ఏ విషయంపైన తీసుకురాబడిందో మనం ఆలోచన చేసినట్లైతే ప్రతిపక్షంలో ఉండేటటువంటివారు, వారి నాయకులందరూ ప్రజా సౌకర్యాన్ని, ప్రజల మేలునుకోరే వారేనా అని అనిపిస్తోంది. ఎందుకంటే ఏదైనా ఒక ప్రాజెక్టు కట్టలేదని చెప్పి ఈ ప్రభుత్వంపై విశ్వాసరాహిత్య తీర్మానాన్ని పెట్టిఉంటే అది సబబుగా ఉండేది, ప్రజలు అంతా దానిని విశ్వసించియుండేవారు. ఆ విధంగా కాకుండా రామమూర్తి కమిటి report ను అమలుజరిపి కల్లుత్రాగమని, సారా విరివిగా పంచిపెట్టమని, వారు చేసినటువంటి తీర్మానాన్ని ప్రభుత్వం అమలుపరచలేదు అందుకని మేము విశ్వాసరాహిత్య తీర్మానమును తీసుకు వస్తున్నాము అని అంటే అది చాలా హాస్యాస్పదంగా ఉన్నటువంటి విషయం వారు కూడా ఇదివరలో కల్లంగడుల దగ్గర పికెటింగులు చేసినవారే. అందులోనూ ముఖ్యంగా లచ్చన్నగారు ఇదివరలో కల్లంగడుల దగ్గర కల్లు త్రాగవద్దని పికెటింగ్ చేసి, కల్లు త్రాగవద్దని ప్రకటించారు. తన మనోబలం, తన అభిప్రాయంపైన నమ్మకం లేనిదే ఆయన పనిచేసి ఉండేవారుకారు కాని ఈ దినం మళ్లీ వెనుకకుపోయి వారు అంత గాఢంగా నమ్మినటువంటి ఆ ఒక విషయాన్ని విమర్శించి ప్రజలను అందరిని కల్లు త్రాగమని, సారాయి త్రాగమని చెప్పడంలో ఆయన తన మనోబలాన్ని, నమ్మకాన్ని క్షీణింప చేసుకొని, వెనకకు పోతున్నారేగాని, ముందుకు సాగిపోవడంలేదని మనకు నిశ్చితంగా తెలుస్తోంది. ముందుగా వారు నమ్మినటువంటి అభిప్రాయాలను నిశ్చయంగా అనుసరిస్తే సత్పరిపాలన జరుగగలదు. Prohibition Act ఇప్పుడు ఉన్నది. అది సరిగా అమలు జరగడంలేదు. దానిని సరిగా అమలు జరపటానికి ఎటువంటి సూచనలనైనా చేస్తే బాగుంటుంది. ఈ విధంగా చేస్తె అది చక్కగా అమలుపరచగలం అనేటటువంటి సూచనలిచ్చి అది సక్రమంగా అమలు జరిగేటట్లు చూడాలి. అదీ నిష్ప్రయోజనమై సాగకపోతే తాను సత్యాగ్రహంచేసి, ప్రజలముందుకు వెళ్లి త్రాగవద్దు, మంచి వాళ్లుకండి అని ప్రచారము చేయుడం సబబుకాని, ఆ విధంగా కాకుండా మీరంతా కల్లు త్రాగండి, చచ్చిపోండి బట్టలు విడచి బహిరంగంగా వీధుల్లో తిరగండి అని చెప్పడంలో అది చాలా హాస్యాస్పదంగా కనపడుతున్నది. Pre-prohibition days లో మేము హరిజన పాలెములు తిరుగుతూ ఉంటే ఒక రూపాయి కూలీ చేసుకొనేటటువంటి వాడు రూపాయిన్నరకు త్రాగి అర్ధరూపాయి అప్పుతో యింటికి వచ్చేవాడు. భార్య అన్నంపెట్టకపోతే "ఎందుకు అన్నం చేయులేదు?" అని గద్దించేవాడు.

[Sri P. Venkatasubbaiah] [4th November 1954

"నీవు కూలి డబ్బులు నాచేతికిస్తే కదా నేను అన్నంచేసి పెట్టడానికి! ఏమీలేదు మరి ఎట్లా చేయడం" అని భార్య అంటె, వాడు భార్యా, బిడ్డలను అందరినీ తన్నడం, ఇంట్లోకి రాకపోవడం, తరువాత అనేకచోట్ల కోర్టు లెక్కడం, ఒక్కొక్కచోట కూనీలు జరగడం మన కంటికి కన్పిస్తూ ఉండేవి మీరు ఇవి అన్నీ విస్మరించకూడదు ఈ Prohibition చట్టంవల్ల పేద జనానీకం, హరిజనులు, వ్యవసాయ కూలీలుకూడా బాగుపడినారని, వాళ్లు కాస్త ఆస్తిపాస్తులు కల్గి ఉన్నారని నేను చాలా ధీమాగా చెపుతున్నాను. కొన్ని ప్రాంతాల్లో, urban areas లోను, వాటి సమీపంలో వుండేటటువంటి కొన్ని ప్రాంతాల్లోనుమాత్రం జరగపోవచ్చు. అయితే మారుమూలల్లో ఉన్నటువంటి పల్లెలలోకి వెళ్లినట్లయితే ఈ శాసనోల్లంఘన చేసి జైలుకు పోవాలనే గుండె నిబ్బరంతోకాని, ధైర్యంతోకాని ఎవరూ లేరు ఈ చట్టం అంటే భయపడేటటువంటి వారు, జైలుకు పోవాలంటె మానాభిమానాలు గలవాళ్లు, జైలుకుపోతే "మనకు చిన్నతనం కల్గుతుంది" అనేటటువంటి వాళ్లు ఇప్పటికీకూడా చాలామందీ అచట ఉన్నారు ఒకవేళ ప్రతిపక్షులు పరిపాలన చేసేటటువంటి కాలంలో, భవిష్యత్తులో కాకపోవచ్చునేమోకాని, ఈనాడు వుండేటటువంటి ప్రజానీకంలో అనేకమంది నీతిపైన నిలబడేటటువంటి వాళ్లు ఉన్నారని నేను మనవి చేస్తున్నాను. మీరంతా నీతిని బహిష్కరించి, అవినీతిని మనస్సులో పెట్టుకొని, ఆ అవినీతినే ప్రజల్లో ప్రచారం చేయమని, ప్రచారం చేయడం బాగాలేదని మీకు మనవిచేస్తున్నాను. కనుక ఈ విధంగా ఈ చట్టం దుర్వినియోజనం అవుతోంది అన్నపుడు, దీనిని సరిగా అమలుపరచడం లేదన్నప్పుడు ప్రతిపక్షంలో ఉన్నటువంటి సభ్యులంతా కూడా ప్రచారంచేసి దీనిని చక్కగా అమలుపరచడానికి ప్రభుత్వానికి సాధ్యమైనటువంటి మద్దతు యివ్వడం సబబుకాని, మళ్లీ వెనకకు పోయి ఈ Prohibition చట్టాన్ని రద్దు చేయవలసినదని కోరడంలో సబబు ఏమాత్రం లేదని నేను మనవిచేస్తున్నాను. తరువాత, మానవులు పాషాణదశ, వృక్షదశ, మృగదశ, మానవదశ, దైవమానవదశ అని ఐదు దశలుగా విభజింప బడతారు. పాషాణదశ అంటె పాషాణ దశలో ఉండే మానవుడు-తనపాట్ట తనే చూచుకుంటూ ఉంటాడు. వృక్షదశలో ఉండేటటువంటి మానవుడు తనవారు, బంధువర్గం వారు మేలుపడాలని చూస్తూంటాడు. మృగదశలో ఉండేటటువంటి వాడు తాను, తన జాతివాళ్ల క్షేమాన్ని కాపాడాలని మాత్రమే చూస్తూ ఉంటాడు మానవదశలోని వాడు సర్వమానవ ప్రయోజనానికి పాటుపడుతూ ఉంటాడు. దైవమానవ దశలో ఉండేటటువంటి వాడు ఇంకా ఇహపర సుఖములు రెండింటికినీ సాధించటానికి ప్రయత్నం చేస్తారు. మనం నిజంగా మనుజులమైతే ప్రజోపకారం చేయవలసిందే అని, అట్లా లేకుండా ఉన్నట్లయితే మనం పాషాణ దశలో ఉన్నామా, వృక్షదశలో ఉన్నామా కాకపోతే మృగదశలో ఉన్నామా అనేటటువంటి పరిశోధన చేసుకోవలసిన అవసరం ఏర్పడింది. ఇప్పుడు ఈ చట్టంవల్ల అనేకమంది సుఖపడ్డప్పుడు దీనిని పరోపకార దృష్టితో ఇంకా చక్కగా అమలుచేస్తే, ఇంకా ప్రయోజనం ఉంటుందికాని, ఈ విధంగా కాకుండా, మృగదశలో ఉండి పోతామని చెప్పి ప్రయోజనం లేదు. మీరు అంతా మానవులు కావాలని నా అభిప్రాయము. అందువల్ల మీరు అంతా మానవులు కావాలని ప్రార్థిస్తున్నాను.

**Sri K. Krishna Rao:**—(English) Point of order Sir! Are we not men is the imputation. I want the Member to withdraw those remarks.

**Mr. Speaker:**—మానవులుకావడం అంటె ideal men అని.

**Sri K. Govinda Rao:**—ఈ దశలు నిర్వచనం చేసినటువంటి సభ్యులు ప్రస్తుతం ఏ దశలో ఉన్నారో మాకు కొంచెం తెలియజేస్తారా? మాగురించి మేము తరువాత ఆలోచిస్తాము.

4th November 1954]

**Sri P. Venkatasubbaiah:**—మేము సత్యాన్ని ప్రచారం చేస్తున్నాము. కాబట్టి మేమంతా మానవదశలోనే ఉన్నామని మా అభిప్రాయము కనుక మీరు అందరూ సత్యాన్ని ప్రచారం చేయవలసినదనీ, అహింస, ధర్మము, నీతి అనేటువంటివాటికి అంటిపెట్టుకోవాలని మనవిచేస్తున్నాను మీరు ఏక, ఏక సమ్మదంచేత పరిస్థితులు ఏమీ మారవు. Pandit Jawaharlal Nehru గారు, మీరు అంతగా అపేక్షించేటటువంటి చైనాదేశానికి పోయివచ్చి, పత్రికా ప్రతినిధులకు చూచివచ్చినటువంటి సంగతులు చెప్పారు. ఈ దినం Mail Editorial లో వ్రాయబడింది. అది మీరు చదివినట్లయితే అక్కడ జరిగేటటువంటి పరిస్థితులు, సంగతులు అన్నీ మీకు చక్కగా అవగాహన అవుతాయి. ఇక్కడ నిరంకుశ పరిపాలన ఉన్నదనే భయంతో అనుమానించుతూ ఎక్కువగా విరగబడి చూస్తున్నారు. అక్కడ చైనాదేశంలో ఏవిధంగా నిరంకుశ పరిపాలనా వ్యవహారాలు జరుగుతున్నాయా అది చదివినట్లయితే మీకు అర్థం అవుతుంది.

ఇక్కడ నిరంకుశ పరిపాలన ఉందనీ, ప్రజాభిప్రాయాన్ని మన్నించడంలేదనీ ఇక్కడ మీరు ఎక్కువగా విరగబడి ప్రచారం చేస్తున్నారే, అక్కడ చైనాదేశంలో ఏవిధంగా నిరంకుశ పరిపాలన అమల్లో ఉన్నదీ, మీరు ఈదినం మెయిల్ ఎడటోరియల్ చదివితే చక్కగా అర్థం అవుతుంది. నెహ్రూ ఇచ్చిన statement మీద వ్యాఖ్యానం అక్కడ వ్రాయబడివుంది. దాన్ని మీరు చూచుకోమని మనవిచేస్తున్నాను. నేను ఇక్కడ చెప్పడం అంటే నాకు ఇచ్చిన 10 నిమిషాలు time చాలదు ఎక్కువ time ఇస్తే చెప్పగలను. చెప్పలేననికాదు. కనుక "యతఃశీలః తతః సుఖం". ఎక్కడైతే శీలం ఉంటుందో అక్కడ సుఖం ఉంటుంది. కనుక మీరంతా శీలం కలిగినవాళ్లుగా ఉండమనీ, ప్రభుత్వంచేసిన మహా కార్యాలను మనస్సులో పెట్టుకొని ఈ ప్రభుత్వాన్ని ఇంకా జయప్రదం చేసేదానికి తోడ్పడాలని ప్రార్థిస్తూ మీకు నేను ఈ చిన్న పద్యం చదివి వినిపిస్తాను.

బంజరుభూముల పంపకమును పది
  రూప్యములగు పన్ను త్రోసివేత
పదునేడు ప్రాజెక్టుల ప్రారంభ కార్యము
  సామాజిక వికాస స్కీము వారు
ఒకవర్షమందు మహోత్సాహ మినుమడింప
  చేసె ప్రభుత్వము చిత్తశుద్ధి
భారతోపాధ్యక్ష పండిత నెహ్రూల
  ఆశీస్సులనుబొంది అడుగడుగున్
ప్రజల మన్ననలను పొంది అభ్యుదయము
గూర్చునట్టి ఈ కార్యకలాపములకు
కొలది జయమునుకొనితెండు
చిక్కునిడక సాగనీయుడి శాసన సభ్యులారా!

(Laughter),

**Sri S. Narayanappa:**—అధ్యక్షా! మిత్రులు వెంకటసుబ్బయ్యగారు రాష్ట్రప్రభుత్వము గడచిన సంవత్సరంలో సాధించిన కార్యాలనుగురించి చక్కని పద్యం చదివి సభ్యులకు చాలా ఆనందదాయకంగా వినిపించారు. అందువల్ల సభ్యులు కూడా హర్షధ్వానాలు చేస్తున్నారు

అయితే ప్రభుత్వంమీద అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ శ్రీయుత గౌతు లచ్చన్నగారు చాలా గంభీరంగా, శాసనసభ ప్రతిధ్వనించేటట్లు మాట్లాడారు. ఇంకా వారు

[Sri S Narayanappa] [4th November 1954

మాట్లాడిన మాటలు, ఉద్బోధించిన వాక్యాలు చాలా విపరీతంగా చెప్పారు. ఈ సందర్భంలో ప్రభుత్వంపైన అవిశ్వాస తీర్మానాన్ని తెచ్చేదానికి కారణం ఒక్క రామమూర్తి కమిటీమాత్రమే వారు చెప్పిన సిఫార్సులను, వారు ఇచ్చిన సూచనలను ప్రభుత్వం ఆమోదించనందువల్ల ఈ ప్రభుత్వంమీద మాకు విశ్వాసంలేదని చెప్పుతున్నారు. ఇంతవరకూ ఈ ఒక్క సంవత్సరంలో ప్రతిపక్షీయులుగాని, లేక ప్రభుత్వ పక్షీయులుగాని ఇచ్చిన నిర్మాణయుతమైన సూచనల ప్రకారం గమనించి చేసిన నిర్మాణ కార్యక్రమాలను దృష్టిలో ఉంచుకొని వారు ఈ తీర్మానం తెచ్చారా? లేక ప్రభుత్వంపై ఒక అభిశంసన తీర్మానాన్ని తీసుకొనివచ్చి, సక్రమంగా, సత్యంగా ప్రజామోదకరంగా, ప్రజాస్వామ్య సూత్రాన్ని అనుసరించి సాగిపోతున్న ప్రజాప్రభుత్వాన్ని బ్రద్దలుకొట్టించి, దీన్ని రచ్చకు ఎక్కించి పత్రికలలో ఎక్కింపచేసి, దీన్ని బజారుకుఎక్కించి ఒకవిధమైన నిరంకుశ ప్రభుత్వాన్ని దేశంలో తెచ్చిపెట్టాలని, అరాచకాన్ని తెచ్చిపెట్టేటటువంటిదానికి దోహదం ఇచ్చే తీర్మానాన్ని తెచ్చిపెట్టడానికి ఇది సమయమా అనేది ఈనాడు సభ్యుల ఎదుట ప్రశ్నరూపంలో ఉంది. లచ్చన్నగారు అవిశ్వాస తీర్మానంతెచ్చి దానికి దేశంలో అరాజకకరమైన ఉద్యమాన్ని తీసుకొచ్చారు. కల్లు త్రాగిస్తాం, మత్తెక్కిస్తాం, మయిమరిపిస్తాం. దోపిడీలు చేయించేదానికి కూనీలు చేయించేదానికి మహామ్మారీగా ఉన్న ఈ మత్తుపదార్థాన్ని తిరిగి తెచ్చి బజారులో అమ్మిస్తాం అంటునార్ను. అవిశ్వాస తీర్మానాన్ని తీసుకువచ్చి ఈనాడు ఈ శాసనసభలో పెట్టి ఒక విధమైన ఉద్రేక పరిస్థితిని తీసుకు వచ్చేదానికి ప్రయత్నించారు. ఇది క్రమమా? అక్రమమా? అనేదాన్ని విమర్శించడానికి ప్రజానీకం ఈనాడు ఎదురుచూస్తోంది. లచ్చన్నగారు తెచ్చిన తీర్మానంలో ఏవిధమైన పవిత్రత ఉంది? దేశానికి లాభమా? దేశానికి ఏవిధంగా శ్రేయోదాయకం? అనేది ప్రజానీకం గుర్తిస్తున్నది. ఈ నాడు తెచ్చిన తీర్మానానికి రేపు అరవ తేదీన పర్యవసానం తెలుతుంది. ఈ తీర్మానం తెచ్చేదానికిబదులు, రాష్ట్రప్రభుత్వం ఏ అభివృద్ధి కార్యక్రమమైనా చేయలేకుండా వెనుకబడిఉంటే దానిమీద ఈవిధమైన తీర్మానం తెచ్చివుంటే ప్రజానీకం ఏమైనా గుర్తించి ఉండేది. అట్లాకాకుండా కల్లుదుకాణాలు పెట్టిస్తాం. రామమూర్తి కమిటీ సిఫార్సులు అమలుజరగలేదు కాబట్టి ఈ ప్రభుత్వాన్ని త్రోసివేయాలంటే ప్రజలు త్రోసివేయడానికి తయారుగా లేరు. అది మేము గుర్తించుకుంటాం.

తరవాత రాజగోపాలరావుగారు మాట్లాడారు. ఉపముఖ్యమంత్రి అయిన సంజీవరెడ్డిగారు అప్రస్తుతమైన ప్రసంగాలు రాష్ట్రంలో అక్కడక్కడ చేశారనీ, అందుకోసమే మేము ఈ ప్రభుత్వాన్ని త్రోసివేస్తున్నాం అని చెప్పారు. పాపం ఇంకేమీ అక్రమాలనుగురించి చెప్పలేదు. కాని, రాయమూర్తికమిటీ రిపోర్టునుగురించి అప్రస్తుతమైన ప్రసంగాలు ఎక్కడెక్కడో కొన్ని చేసినారని నిందావాక్యములు వారిమీద కల్పించారు. బంజరుభూముల పంపకాన్ని ప్రభుత్వం ఆచరణలోనికి తీసుకువస్తే ఎర్రజెండాలు పట్టించి, లాటీలను పట్టించి భూములలోనికి ప్రవేశింపచేసింది ఎవరో ఆంధ్ర ప్రజానీకం గుర్తించకపోలేదు. అది ప్రజాస్వామ్యమా? ప్రజాస్వామ్యంకాదా? అనేది ప్రజలు గుర్తిస్తున్నారు. ఎక్కడికక్కడ జవాబు చెప్తున్నారు. ఏవిధంగాను శాసనసభ్యులమయిన మనం శాసనసభద్వారా మనం ఆంధ్ర ప్రజానీకాన్ని మభ్యపెట్టడానికి వీలులేదు. ఈ విధమైనటువంటి అల్లరులు, అరాజకాలు పట్టించే పరిస్థితికి తెచ్చారు. ఆంధ్ర ప్రభుత్వం ఏర్పడిన ఒక సంవత్సరములో ఒక్కుమ్మడిగా మాజీ కల్లుగీతవాళ్ళ సత్యాగ్రహం, ఒకప్రక్క ఎర్రజెండాలు పట్టాభూములలో ప్రవేశించే ఉద్యమం మరొకప్రక్కన. కృషికార్‌లోక్ పార్టీవారు మాజీ గీతపనివారు ప్రారంభించిన ఉద్యమానికి మద్దతు, పిల్లికి గంటలు కట్టినట్లుగా వీళ్లు కూడా వాళ్లకు తోడై భూముల్లో ప్రవేశించే సత్యాగ్రహం ఉద్యమానికి దోహదంఇచ్చే ఈ కార్యక్రమం చేయడం చాలా శోచనీయం. శాసనసభ్యులమైన మనం అటువంటి అరాజకానికి దోహదంచేసే కార్యక్రమానికి పూనితే ఇది చాలా విచారకరమైన

విషయం. ఇది ప్రజా సోషలిస్టుపార్టీవాళ్లు చేశారు, వాళ్లుకూడా వాళ్లపార్టీ ఔన్నత్యాన్ని రాష్ట్రంలో నిలుపుకోడానికి, రాబోయే ఎన్నికలదృష్ట్యా, లేకపోతే శాసనసభలో ఒక ప్రజా ప్రభుత్వముద్వారా మేముకూడా కొన్ని కార్యాలను సాధించామని పేరు సంపాదించే ఉద్దేశంతోనే వారుకూడా ఒక ఉద్యమాన్ని లేపారు ఇట్లా ఇన్ని ఉద్యమాలు ఒక్కుమ్మడిగా ప్రభుత్వంపై తెచ్చి, నీవు ప్రజాస్వామిక పరిపాలన చేయలేదు, నీవు దౌర్జన్యం చేస్తున్నావు, నీవు అక్రమంగా ఈ రామమూర్తి కమిటీ రిపోర్టును అమలుపరచలేదని ఒక్కుమ్మడిగా ప్రభుత్వంపై నిందవేస్తె ఏమైనా న్యాయంఉంది? సవ్యంగా ఉంవా! ఇది శాస్త్రయంగా ఉందా! యోచనచేయండి. ఈనాడు ప్రభుత్వం ఎన్నో మనకార్యాలు చేశారు. భారతదేశంలో బ్రిటిష్ పతాకం ప్రజ్వలంగా ప్రకాశించినప్పుడు మనం రైతాంగానికి ఇచ్చిన వాగ్దానాన్ని ఏ ప్రభుత్వం ఈ భారతదేశంలో అమలుచేసిందో లెక్కవేయండి. అక్టోబరు ఒకటవ తేదీన కోటీ ఇరవైలక్షల రూపాయల నష్టంతో 10 రూపాయలు శిస్తుకట్టే రైతాంగానికి కమిషన్ ఇస్తున్నాం, అని ప్రతి పల్లెన, ప్రతి పట్నాన ఉన్న రైతాంగం మేలు కోరి ఉత్తరువులుచేస్తే ఆ చేసిన మహత్కార్యాన్ని హర్షించకుండా ఈనాడు గర్హించడానికి ప్రయత్నిస్తె ఏమైనా ఉపయోగం ఉందేమో ఆలోచించండి $13\frac{1}{2}$ లక్షల బంజరులను పంచడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఆ పంపకం ఆ Collector సక్రమంగా చేయలేదనీ, తహశీల్దార్ సక్రమంగా చేయలేదనీ అధికారులమీద నిందలువేస్తె ఏమి లాభం? ఏ అధికారి సక్రమంగా చేయలేదో ఆ అధికారిని శిక్షించే ప్రయత్నంచేయవచ్చు. భూములలోకి ప్రవేశించేదానికి ముందుగా అధికారులతో రాకుండానే దౌర్జన్యపూరితమైన కుట్రలు సాగించి పొలాలలోకి ప్రవేశించి అక్కడఉన్న రైతాంగానికి, అక్కడఉన్న అమాయకపు వ్యవసాయ కూలీలకు పోరాటం కల్పించేటటువంటి ప్రయత్నంచేసి దేశంలో అరాచకాన్ని రేకెత్తించే ప్రయత్నం జరుగుతుంటే ప్రభుత్వం జోక్యం కలుగచేసుకొని, దేశంలో శాంతిని కాపాడ్డం తప్పా? అది ప్రజాస్వామ్యం కాదా? ప్రజలపై దోపిడీలుజరిగి, దౌర్జన్యం జరిగేప్పుడు జోక్యం చేసుకోవలసిన ధర్మం ప్రభుత్వంమీద ఉంది. ప్రభుత్వం సకాలంలో సరైన చర్య తీసుకోవలసిఉంది. తీసుకోబోతున్నది. తీసుకుంటుంది

ఇటువంటి కార్యకలాపాలను, మనం చేసినవాటిని గుర్తెరిగి, ప్రభుత్వముపైన నిందలువేసి, అభాండాలనువేసి, ఉద్రిక్తముతో మనం ప్రభుత్వముపైన ఆక్రోశమును కక్కుచ్చేది, విషాన్ని వెలిబుచ్చేది, ధర్మంకాదని నేను వక్కాణించి చెబుతున్నాను.

ఇంతేకాకుండా రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి స్కీములను యెంతో అభివృద్ధిచేశారు. పల్లెపల్లెనా విద్యుచ్ఛక్తి తీగెలు ప్రాకిపోతున్నాయి. ఇందుకు తగుమైనటువంటి శ్రద్ధ తీసుకొంటున్నారు ఇవేకాకుండా, మనం వుమ్మడి రాష్ట్రంలోకూడా పొందనటువంటి సౌకర్యాలను యెన్నిటినో సమకూర్చి, అభివృద్ధి చేశారు పల్లె పల్లెలో యీనాడు ఆంధ్ర ప్రభుత్వము యెంతో శ్రమతీసుకొని యీ కార్యకలాపాల నన్నిటిని సాధించారు.

పదునేడు ప్రాజెక్టులను ప్రారంభించారు. శంకుస్థాపనలు చేశారుగాని, అక్కడ పనులేమీ జరగటంలేదని కొంతమంది సభ్యులు అపహాస్యం చేశారు. అది చాల పొరపాటు. చురుకుగా పనులన్నీ సాగుతున్నవి. దాదాపు 1, 2 సంవత్సరముల లోపుగనే, మనం ఆ నీరును పారించుకొని, ఈ క్షామప్రాంతాన్ని సస్యశ్యామలంగా చేసుకొనే భాగ్యం మనకు కల్గుతుందని, చెబుతున్నాను. ఇటువంటి కార్యకలాపాలను జరుపవలసినది యీ ప్రభుత్వమేనని ఆశిస్తున్నాను.

ఇటువంటి వృత్తమెహోత్తమ కార్యకలాపాలను జరిపి, యింకా తీవ్రమైనటువంటి మార్పులు తీసుకువచ్చి దేశంలోని బీదతనాన్ని పోగొట్టి సుస్థిరమైనటువంటి ప్రజాస్వా

మ్యముద్వారా ఆంధ్రరాష్ట్రము యేర్పడి భారతదేశములో మణిగా, ఆదర్శప్రాయమైనటువంటి ఒక రాష్ట్రంగా యిప్పడు తయారైనది దీనికి రూపురేఖలను తీర్చి, దిద్ది, వ్యవహరించినటువంటి ప్రభుత్వాన్ని, యీనాడు కూలద్రోయడానికి ప్రయత్నం చేయటం, యిది ఒక నియంతృత్వమేగాని, వేరుకాదు. ఒకవిధమైనటువంటి నిందారోపణలువేసి, ప్రభుత్వాన్ని కూలద్రోసేటటువంటి ప్రయత్నమును సాగిస్తే, యిది దేవుడుగాని, లేకపోతే, ధర్మంగాగాని, న్యాయంగాని, కాదని మనవిచేస్తున్నాను ఈ అవిశ్వాస తీర్మానమును వాళ్లు ప్రతిపాదన చెస్తున్నది యేవిధంగా చూచినా అన్యాయమని గుర్తించి ప్రభుత్వానికి తప్పకుండా సభ్యులందరూ వోటుచేసి, మళ్ళీ రేపు జనరల్ యెన్నికలు వచ్చేవరకు, యీ ప్రభుత్వాన్ని నిలుపుకొని మన రాష్ట్రాభివృద్ధికి అన్నివిధాలా ప్రయత్నపడుతారని చెప్పి ఆశిస్తూ నేను యింతటితో విరమిస్తున్నాను.

Sri T Lakshminarayana Reddi.—Mr. Speaker Sir. Yesterday I requested you to give me ten more minutes. Will you kindly (Interruption)

Mr. Speaker:—I will give you only ten minutes.

Sri. T. Lakshminarayana Reddi:—Yesterday, I did not speak Sir.

అధ్యక్షా, ప్రత్యేకంగా శాసనసభ్యులు యిచ్చినటువంటి అధికారాన్ని యీ మంత్రివర్గము సక్రమంగా సద్వినియోగం చేస్తున్నదా? లేదా? అనేటటువంటిది మన యెదుట వున్న సమస్య. రామమూర్తికమిటీ సిఫార్సులను అమలుపర్చవలసిందని అక్కడ వారేరు సమావేశములో శాసనసభ్యులు చేసిన తీర్మానమును ప్రభుత్వము యెందుకు అమలుపర్చలేదనేటటువంటిది ముఖ్యమైన సమస్య కమిటీ సిఫార్సులను, శాసనసభా తీర్మానమును ప్రభుత్వం పూర్తిగా తిరస్కరించింది దానికంతా జవాబుదారీ మన యీ మంత్రివర్గమే. అక్కడ వుండగా, వారు పెద్దగా చెప్పే దేమిటంటే, శాసనసభ చేసిన తీర్మానమునుకూడా "మేము లెక్కించవలసిన అవసరము లేదు" అని దీనికి యెంత విలువ యివ్వవలసివస్తుందో అంత విలువ యిస్తామని వారు అంటున్నారు. నైతికంగాగాని, మరేవిధంగాగాని ప్రజాస్వామ్యంలో ప్రభుత్వానికి నమ్మకం వుండివుంటే, తప్పకుండా యీ తీర్మానాన్ని అమలుపర్చి, తరువాత వారికి యిష్టంలేకుండావుంటే, వారు రాజీనామా యివ్వవలసిందే. మంత్రివర్గము రాజీనామాను యిచ్చిగాని, లేకుంటే ప్రజాస్వామ్యమును గుర్తించిగాని వ్యవహరించలేదు కాబట్టి, యీ ప్రభుత్వము గద్దెనుంచి దిగవలసిన అవసరంవుందని, ప్రతిపక్ష సభ్యులేగాక, ప్రజలు చాలమంది అంటున్నారనే విషయంకూడా యీనాడు ప్రభుత్వంలో ముఖ్యముగా వున్నటువంటివాడైన శ్రీ సంజీవరెడ్డిగారు తెలుసుకోవాలి. అయితే సంజీవరెడ్డిగారినిగురించి మాత్రమే చెవుతున్నామంటే, ప్రతిపక్షమువారమైనా మామీద వారికి వ్యక్తిగతంగా ద్వేషంలేదో, మాకుగూడా వ్యక్తిగతంగా వారిమీద ద్వేషంలేదు. అయితే, వారు ప్రభుత్వాధినేతగా వున్నారు కాబట్టి, వారినిగురించి యిక్కడ మాట్లాడక తప్పదు. ఇక్కడ శిఫార్సులనేకాదు వారు అమలుపర్చకుండావున్నది. వారికి యిచ్చినవారు సక్రమంగా వినియోగించలేదని చెప్పక తప్పదు. జవహర్‌లాల్‌గారు చైనా పోయివచ్చి "చైనాలో నాలుగుయేండ్ల పరిపాలన

యెంతో ముందుకుపోయినది'' అని చెప్పారు ఏడు యేండ్ల నుంచీ కాంగ్రెస్ ప్రభుత్వము అధికారంలో వున్నప్పటికీ, ఆనాడు ప్రభుత్వములోవున్న సంజీవరెడ్డిగారు యీనాడుకూడా మంత్రిగా వున్నప్పటికీకూడా, యీనాడు మన ఆంధ్రరాష్ట్రం పోవలసినంత ముందుకుపోలేదని చెప్పక తప్పదు అక్కడక్కడ కొద్దికొద్ది మార్పులు, కొద్దికొద్ది మేళ్ళు జరుగుతూ వచ్చింది కాని ఆ మార్పులు, ఆ మేలు పెద్దగా చెప్పకొని, యిక్కడ చిరస్థాయిగా వుండటంకోసమే ఆల్లిక అల్లుకొని వుండేదానికి వీలులేదని మాత్రం చెపుతూ, దానికి బాధ్యులు వారేనని చెప్పకోక తప్పదని మేము యిక్కడ హెచ్చరిస్తున్నాము.

అయితే, వుదాహరణలు కొన్నిటిని చెప్పవలసివస్తే, అనంతపురంజిల్లాలో యీనాడు మన గవర్నమెంటు అధికారంక్రింద వున్నటువంటి వుద్యోగులు చేస్తూన్నటువంటిది నిజంగా చెప్పకుండావుంటే మేము ద్రోహం చేసినవాళ్లం అవుతాము. నిన్ననే చెప్పారు, సంజీవరెడ్డిగారు. పెరిగిల వెంకటరంగారెడ్డిగారు అంటే శ్రీ పుల్లారెడ్డిగారి, ప్రధాన కార్యదర్శిగారి భావమరిది ఆయనకు పుల్లారెడ్డిగారికి సంబంధము యేమున్నదో, సంజీవరెడ్డిగారికి దీనితో యేమీ సంబంధమువున్నదో వారు చెప్పారు. వెంకటరంగారెడ్డిగారు అచ్చట గొర్రెలువున్న రైతులుపైన అక్టోబరు ఒకటవతేదీన అకస్మాత్తుగా రౌడీలతో చేయించిన దౌర్జన్యము,ఆ రైతులు యెన్ని, దెబ్బలుతిన్నారో చెప్పడం బాధకరంగా ఉన్నది. అయినప్పటికి పోలీసులుగాని, మరి యితరులుగాని జోక్యం కలుగజేసుకోలేదంటే, వారు యెంతగా జంకుతున్నారో బోధపడుతుంది. అది శ్రీ వెంకటసుబ్బారెడ్డిగారు చేశారనికాదు, శ్రీ సంజీవరెడ్డిగారు చేశారనికాదు. శ్రీ సంజీవరెడ్డిగారిని చూచి శ్రీ పుల్లారెడ్డిగారినిచూచి, పోలీసులు భయపడుతున్నారని తెలియజేస్తున్నాను. Dy. S. P., D. S. P. లు కూడా, మరి వారుకూడా, భయపడుతున్నారంటే దానికి కారణం యిదే. నేను D. I. G. గారికి యీ విషయంగురించి వ్రాశాను. ఇదంతా వ్రాసినాగాని, మీరు చర్యతీసుకొనడానికి భయపడుతున్నారంటే, దీనికి కొంత ప్రత్యేకమైనటువంటి బాధ్యత వారిమీద వుందని శ్రీ సంజీవరెడ్డిగారు గుర్తించుకోవాలి. ఇది యెంత దాచబూనినా దాగేది కాదు. ఇది సత్యం. ఇటువంటిది ఒకటేగాదు. ఆ ప్రాంతాలలో వున్నటువంటి రైతులు యీనాడు నివసించేదానికోసం వారికి యెలాంటి సాధారణమైనటువంటి పౌర స్వతంత్రాలు కూడా లేకుండా వున్నవి. పెద్దపెద్ద ఖూనీకేసులు కొన్ని వందలాది చెపుతాను. కొట్టాల ఖూనీకేసులో 29 వేల రూపాయలు లంచం తీసుకోబడింది. అది యెవరెవరికి యెంతెంత ముట్టిందో, శ్రీ సంజీవరెడ్డిగారు గనుక మాకు అవకాశమిస్తే, అదంతా వారికి తప్పకుండా నివేదిస్తాను. ఒకటిగాదు ఆ అనంతపురం జిల్లాలో జరుగుతున్నది! అక్కడ కళ్యాణదుర్గంలో Revenue Inspector గారిని శ్రీ సంజీవరెడ్డిగారి స్నేహితుడు ఎక్కితే, ఆయనకు bus లో front seat యివ్వలేదని ఒక మెట్టుతో కొడితే, అందుకు ఆ జిల్లా కలెక్టరుగారు చర్యతీసుకుంటే, అక్కడ వున్న Sub-Inspector ను మారుస్తూ, మరుదినమే యిక్కడవున్న D. I. G. గారి నుంచి వుత్తర్వు వచ్చింది. ఇదంతా శ్రీ సంజీవరెడ్డిగారి పరిపాలననుగూర్చి చెప్పచున్నది. అక్కడ అనంతపురంజిల్లాలో ఒక విధమైనటువంటి విధానంతో ప్రజలను అణచిపెట్టాలని, అక్కడ పాలిస్తున్నవారందరూ ప్రజలను దాసులుగా భావిస్తున్నారని, అధికంగా యీ వుద్యోగులు ప్రవర్తిస్తున్నారనిమాత్రం చెప్పక తప్పదు. అదేకాదు.

[Sri T Lakshminarayana Reddi] [4th November 1954

ముఖ్యంగా యీనాడు శ్రీ సంజీవరెడ్డిగారి స్నేహితులు ఒకాయన శ్రీ బుక్కరాయల సముద్రం లక్ష్మన్న అనే అతను, High School Committee డబ్బును వాడారు. ఆ డబ్బును అంతా ఆయన దుర్వినియోగం చేశాడు. దుర్వినియోగం చేశారనే నేరంపైన Collector గారు విచారిస్తే, శాసనసభ్యులకు వీలైనరీతిగా వారు చెప్పిన దంతా వినలేదనె నెపంపైన ఆ Collector గారిని అక్కడనుంచి మరుక్షణమే మార్చటం జరిగింది. యిదంతా శ్రీ సంజీవరెడ్డిగారు కాదనగలరా? వారు కాదని చెప్ప వచ్చునుగాని, అనంతపురం పౌరులుమాత్రం యిదంతా శ్రీ సంజీవరెడ్డిగారిద్వారా జరుగుతున్నదని చెప్పకోక తప్పదు. అవిధంగా అనుకొంటున్నారుకూడా. కాబట్టి యీనాడు ప్రత్యేకంగా శ్రీ సంజీవరెడ్డిగారికి నిజంగా ప్రజలయొక్క అభివృద్ధి మనసులో నేవుంటే, అటువంటి సంఘటనలను ఆయన ధైర్యంగా ఎదుర్కోవాలి, ధైర్యంగా మాన్పుకోవాలి. మాన్పిన తరువాత ప్రజానీకంపేర మాట్లాడితే అంతా బాగుంటుందని నేను హెచ్చరిస్తున్నాను. అయితే ఆయనగారు "ఒక వెంకటరంగారెడ్డిగారేకాదు, మేము, నువ్వుకూడా దౌర్జన్యపరులమే అని, నేను సవాలు చేస్తున్నాను" అని అంటారు. నేను కాదు. అక్కడ మా వెంకట సుబ్బారెడ్డిగారిపైనకాని, మా party కి సంబంధించిన ఎవరిపైనిగాని, నాపైనగాని, వెంకటరంగారెడ్డిగారి పైనగాని మీరు అనుకొనేటటువంటి యెవరిపైనగాని, నిష్పక్షపాతమైన కమిటీని వేయండి. ఆ కమిటీ యెవరెవరు యెంతెంత దౌర్జన్యాలు చేశారో, యెవరెవరి జీవితాలు యెన్నివిధాలుగా వున్నాయో, విచారణ చేయాలి. దానికి నిలబడుతామని వారికి ప్రత్యేకంగా యీనాడు యిక్కడ చెపుతున్నాం. అయితే, ప్రత్యేకంగా యీ మంత్రివర్గంలోవున్న శ్రీ సంజీవరెడ్డిగారిపైన యింకా చాలా వున్నాయి. అవన్నీకూడా చెప్పటకు Speaker గారు ఇచ్చిన అవకాశం చాలదు. శ్రీ తిమ్మారెడ్డిగారు యీనాడు ప్రభుత్వపక్షంలో మంత్రులలో ఒకరైనారు, Kadiri Panchayat Board రద్దుచేయించేముందు "ఆ పంచాయతీబోర్డు అధ్యక్షులకు notice యిచ్చాము, అక్కడ efficient గా పరిపాలన జరుగుటలేదని, చెప్పారు. దానికి ముఖ్య కారణంచెప్పాము. శ్రీ వేమారెడ్డిగారి తమ్ముడు నారాయణ రెడ్డి అనే అతను రవూఫ్ అనే అతనితో పోటీచేసి వోడిపోయారనే టటువంటి సంగతి ఇందుకు కారణం. ఆ election సందర్భం తీసుకొని, స్నేహసంబంధం తీసుకొని మంత్రిగారు వేమారెడ్డిగారిని లేక ఆదినారాయణరెడ్డిగారినీ కాదనలేక, ఆ పంచాయతీ బోర్డు అధ్యక్షులను తీసివేశాము, అని చెప్పారు. పంచాతీబోర్డులో communist గాని, communist party వారి సానుభూతిపరులుగాని, వుంటే, మీరు వోర్చుతారా? వోర్చరు. ఇదే ప్రజాస్వామ్యం అంటారు.? ఈ విషయమై శ్రీ వెంకటేశ్వర్లుగారు గవర్నరుకు వ్రాశారు. అటువంటి సంఘటనలు మీరంతా జరిపిస్తూ "మేము తిష్టవేసుకొని కూర్చుంటాం, ఆంధ్రప్రజలను అభివృద్ధికి తీసుకుపోతామంటే" ఆంధ్రప్రజలు, కోరే విధంగా చేయుటంలేదని, మీకు చెప్పక తప్పదు. అక్కడ communist party చూచిచూచి, మీరు communist party కి అండగావున్న కొంతమందిని తీసి వేసేదానికి ప్రయత్నం చేశారు. రాజగోపాలాచారిగారి tactics అవలంబిస్తే యెవ్వరూ మిమ్మల్నిమాత్రం మన్నించరు. దేశంలోని ప్రజలూ మీ మీ లోపాలను మన్నించరు.

ప్రజల అభివృద్ధి ప్రజాస్వామ్యం కోరేది Comunist Party. కమ్యూనిస్టుపార్టీతో ఒక నిర్ణీతమైన కార్యక్రమమును ఏప్పుకొని ప్రజాస్వామిక పక్షాలన్నీకూడా ముందుకు పోతారు. కాబట్టి, యీ ప్రభుత్వము గద్దె దిగాలని నేను కోరుతున్నాను.

Mr. Speaker:—నిన్న శ్రీ సంజీవరెడ్డిగారు చెప్పిన speech కి యిది సమాధానమా ?

Sri Pıllalamarri Venkateswarlu.—అధ్యక్షా ! ఒక్క విషయము. ఇది seperate రామమూర్తికమిటీ రిపోర్టు, రామమూర్తికమిటీ రిపోర్టు అంటున్నారు. కాని శాసనసభా తీర్మానాన్ని అమలుజరిపే విషయము ఎత్తుకోకుండా రామమూర్తి కమిటీ విషయమే ఎత్తుకుంటున్నారు.

Srı K. Subba Reddı.— అధ్యక్షా! ఈచర్చ చాలా పర్యాయాలు జరిగింది అనుకుంటా. అయినా చర్వితచర్వణంగా మరల మరల ఆచర్చ వచ్చింది. ఎవరి ఆర్గ్యుమెంటు వారు యిచ్చుకొంటూ ప్రయత్నము చేశారుగాని అసలు విషయంమాత్రం మరుగుపరుస్తున్నారని అనుకొన్నాను. పాపపుడబ్బు వుపయోగించకూడదు అని ధర్మోపన్యాసాలు చేశారు శ్రీ శాంతప్పగారు. దీనినే ఇంకాస్త రిఫైన్‌డుగా సంజీవరెడ్డిగారు చెప్పారు. ఏది పాపపుడబ్బు? దొంగ సొసైటీలుపెడితే వేలకువేలు డబ్బు వస్తుంది అన్నప్పుడు అది పాపపుడబ్బు కాదా. దొంగ పరిశ్రమలుపెట్టి వేలకువేలు, లక్షలకు లక్షలు సంపాదిస్తున్నప్పుడు అది పాపపుడబ్బుకాదా? వేలకువేలు లంచాలు జీతాలు తీసుకుంటున్నప్పుడు అదిఅంతా పాపపుడబ్బు కాదా? పాపపుడబ్బు అంటే ఏమిటి. పాపపుడబ్బు, పుణ్యపుడబ్బు అని రెండు భాగాలుచేసి ఇటువంటి కుయుక్తులు చేయడముతప్ప ఇది వాదముకాలేదని నేను చెబుతున్నాను కేవలము శాస్త్రీయమైన దృక్పథముతో దీనిని పరిశీలించాలిగాని ఒక నైతికసూత్రాన్నిగా, ఒక పిడివాదముగా దీనిని తీసుకోకూడదు. ఈ ప్రొహిబిషను చట్టము మూలకంగా ఏర్పడిన దుష్ఫలితాలు ఏమిటి. చట్టమును enforce చేయమని ఎందుకు అపోజిషను అడగలేదని అంటాను. ఈచర్చ సంవత్సరమునుంచి జరుగుతోంది. సంవత్సరమునుంచి జరుగుతోంటే మరి ఎందుకు దీనిని పరీక్ష చేయకూడదు? రామమూర్తికమిటీ రిపోర్టుమీద చర్చలు జరుగుతాయి. చర్చలు జరుగుతున్నపుడు ఈ సంవత్సరకాలంలో ఎంత విషఫలితాలు వస్తున్నాయో, అందరికి తెలిసిన విషయమే. మా స్వగ్రామంలో ఒక సారాయి బట్టీవారుల్లో ప్రముఖ కాంగ్రెసువాది అయితే నేను D. S. P. కి లెటరు వ్రాసాను. నేను స్వయంగా లెటరువ్రాసి రావయ్యా చూపిస్తాను అని అన్నాను. ఆ D. S. P. రాడే మరి. నన్ను ఏమిచేయమంటారు. అపోజిషను సభ్యులు సహకరించలేదని ఒక వాదన ఉన్నది కాని మేము చెప్పితే వినరు. మరి చట్టము విధితమైపోయి మరీ నీచమైన పద్ధతులుగా దిగజారిపోయి లంచగొండితనాన్ని కేవలము ఎక్కువ చేసింది. ఇంకా ప్రజలు ఏమిటంటే చట్టముమీద వున్నటువంటి గౌరవముకూడ పోయింది. మనకు ఆచరణలో మనకు ప్రతిబింబించినటువంటి ఫలితాలనుబట్టి, మన 7 సం॥ల చరిత్రనుబట్టి పాఠాలు మనము తీసుకోవాలి అనిచెప్పి నేను కోరుతున్నాను. ఈ పరిశోధన అమెరికాలో చేశారు. సోవియట్ యూనియన్ చేయలేకపోయింది, ఇంకోరూపంలో పరిశోధన చేశారు, అక్కడ ఎలాంటి పద్ధతులు అవలం

[Sri K. Subba Reddi] [4th November 1954

బించారు. మిగతా ప్రపంచములో ఎలాంటి పద్ధతి అవలంబించారు ప్రపంచానికి అతీత మైనది భారతదేశము, చరిత్ర మనకు పాఠాలు నేర్పినప్పుడు ఆ పాఠాలను మనము తీసుకొని మనము అమలు జరపాలిగాని ఒక పిడివాదాన్ని పట్టుకొని ఆ రూపంలో ప్రయత్నముచేయడము చాలా తప్పు అని నేను చెబుతున్నాను పట్టాభి రామారావుగారు యిది వరకు పుస్తకాలు మన అందరికి పంచిపెట్టారు అందులో పెద్ద మంగలిపాదిలాంటి పెట్టెలోపెట్టి ఈ సారాయి త్రాగకుండా వున్నందుకు వాళ్ల అందరికి బంగారము ఎంతో నిలప వున్నట్టు కొన్ని ఫొటోలు అన్నీతీసి పబ్లిసు చేయించారు మనకు యిచ్చినటు వంటి పుస్తకాల్లో ఫొటోలు వున్నాయి. సమాచారశాఖచేతుల్లో వుందనిచెప్పి బ్రహ్మాండముగా పబ్లిసు చేయించారు. మంగలి పొదిలాంటి పెట్టెలోపెట్టి. ఎంతమంది బంగారముతో తులతూగుతున్నారో చూపించండి తీసుకురండి వెడదాము. పట్టాభిరామారావు గారి ఖర్చులుకూడా నేను పెట్టుకుంటాను. లేకపోతే ఎవరో వున్నటువంటి హరిజనులు ఇళ్లు చూపించవలసిందేగాని వారు చెప్పినవిధంగా చూపించలేరు. మొన్న గవర్నమెంటు రికార్డులో డెవలప్‌మెంటు డిపార్టుమెంటు యిచ్చినటువంటి ప్రకటన చదివారు. ఇలాంటి ప్రకటనలకు వారే విలువలు యివ్వాలిసిందేతప్ప అందులో వాస్తవము లేదు.

వాస్తవముగా ఈ విషయాన్ని పరిశీలించాలనిచెప్పి నేను కోరుతున్నాను. అసలు విషయము ఇది. దీనిమీద మనము ఈ విషయాన్ని శాస్త్రీయ దృక్పథముతో మనము ఆలోచించి అమలు జరపాలని నేను కోరుతున్నాను. రెండవది ఏమిటంటే ఇంకోవిషయము నేను చెప్పాలని అనుకొంటున్నాను, అది హనుమంతరావుగారి ప్రసంగంమీద. సాగి సూర్యనారాయణరాజుగారు ఆ D. S. P. ఎంతమందిని కూనీచేశారు ఆ పోలీసు ఆఫీసరుకు ఎంత బహుమానము ఇచ్చారు అని అడిగితే దానికి ఇంకెంతో సంజీవరెడ్డిగారు elaborate చేసి వాళ్లు ఎంతమందిని కూనీ చేశారో వివరించారు. అక్కడ చనిపోయిన వాళ్లు నైజాము పరిపాలనకు వ్యతిరేకంగా పోరాడి చనిపోయినవారు. వాళ్లు వీరులుగా చనిపోయారు. ప్రభుత్వయంత్రము చేతులు పట్టుకొని దౌర్జన్యముతోటి మీరుచేసిన హింస అంతా మనకు తెలుసు. ప్రజలకు ఎంతవరకు విలువ ఇవ్వాలో అంతా ఇవ్వాలని నేను అనుకుంటున్నాను. ఈరకంగా హింసించినవాళ్లను ప్రజలుగాని ఇంకెవ్వరుగాని మన్నించరు. అలాంటి ఆఫీసర్లను శిక్షించడానికిబదులు, వాళ్ళనుచూసి నేను గర్వపడుతున్నాను అన్నారు, ఇంకెంతో గర్వపడవచ్చును. ఆ గర్వపడేవాళ్లు రేపు అనుభవించాల్సివుంటుందని నేను చెబుతున్నాను. కాబట్టి అలాంటి దుర్మార్గులైన ఆఫీసర్లను ఎన్‌కరేజీచేయడం చాలా తప్పు అని నా అభిప్రాయము. రెండవది ఏమిటంటే ఒక నిర్ణయానికి శాసనసభ వచ్చింది ఇప్పుడు మద్యపాన నిషేధము మంచిదా చెడ్డదా అనే విచక్షణ మనము చేయాల్సినది. శాసనసభ నిర్ణయాన్ని ఇప్పుడు మంత్రివర్గము అమలు పరుస్తున్నదా, లేదా? ఈ బాధ్యత మంత్రివర్గముమీద వున్నది, దానిని కాలదన్ని మంత్రివర్గము పోతే శాసనసభ రద్దయిపోతుంది. ఉన్న పదవులు అన్ని పోతాయి. ఆవిధంగా దానికి, దీనికి ముడి పెట్టడంతో అక్కడ ఇక్కడ ఊగులాడే పెద్దమనుష్యులు యింకొత్త భయపడ్డానికి వుపయోగిస్తుంది. అసలు వాళ్ళమీద వున్నటువంటి బాధ్యత వాళ్లు ఈరకంగా విమర్శించారు అనే విషయమును మేము నొక్కి చెబుతున్నాము. ఇది మీయొక్క బాధ్యత. మేము ఈ అవిశ్వాస తీర్మానాన్ని తీసుకురాక పోయింటే, అప్పుడు ఆ తీర్మానము ఎప్పుడు ప్యాసుఅయిందో దానిని అమలుపరచడానికి ఉద్యమము లేకపోతే రాజీనామా పెట్టివుంటే ఎంతో బాగుండేదని నేను చెబుతున్నాను. అలా చేయనందువ మేము అవిశ్వాసతీర్మానము పెట్టి ప్రజలనుంచి ఆందోళన

చేయించాల్సిన అవసరము వచ్చింది కేవలం యిప్పుడు జరిగె సత్యాగ్రహం వాళ్ళ హక్కులకోసం జరుపుతున్నారు మరి అనేక వందలమంది జైళ్ళలో పడ్డారు

(AT THIS STAGE SRI G BAPANAYYA OCCUPIED THE CHAIR )

కాబట్టి చట్టాన్ని పెట్టినప్పుడు ఆ చట్టమునుంచి ఎంతమంది నిరుద్యోగులు అవుతున్నారో వాళ్ళకు ఉపాధి కల్పించకుండా మరి ఆ చట్టాన్ని పెట్టారంటే, ఏ బాధ్యతతో మీరు ఆచట్టాన్ని పెట్టినట్లు, మీరు ఆచట్టాన్ని పెట్టినప్పుడు మీరు ప్రజలకు ఏమైన alternative పని చూపించారా? పోనీ దానివల్ల వచ్చే విషమఫలితాలను తొలగించడానికై ప్రభుత్వము ఏమైనా చర్య తీసుకుందా? అలాంటి చర్య లేకుండా బాధ్యతారహితమైనటువంటి ఒక చట్టం చేశారు గాలికి వదలిపెట్టారు అది ఒక మహా మారిలాగా దేశంలో వ్యాపించింది చాలా నీచమైన పద్ధతిలో కాపుసారాయి బట్టిపెట్టి కాంట్రాక్టు అనేమాట వందలకు వందలు, వేలకు వేలుగా పెరిగిపోయింది ఈవిషఫలితాలకు బాధ్యత మంత్రి వర్గానిదే తప్పితే మరెవరిది కాదని చెబుతున్నాను ఇప్పుడు ఏమిటంటే కేవలం ప్రతిష్ట కోసం తన్నులాడకుండా మనము చేసినటువంటి పొరపాటును ఇప్పుడు అయినా గ్రహించి అందులో వున్నటువంటి నిజమైన విషయాన్ని తెలుసుకొని రామమూర్తికమిటీ తీర్మానాన్ని మీరు అమలుపరుస్తారనిచెప్పి నేనాశిస్తున్నాను. అమలుపరచనప్పుడు అమలు పరచలేదుకాబట్టి మరి ఈ అవిశ్వాస తీర్మానాన్ని నేను బలపరుస్తూ యింతటితో విరమిస్తున్నాను.

**Sri P. Syamasundara Rao**·—ఈమద్యపాన నిషేధంగురించి ప్రభుత్వ సభ్యులు ఎంతచెప్పినా రాష్ట్రంలో ఎక్కడాకూడా అమలుజరగడం లేదు. ఇదేకాకుండా ఇది ఏవిధముగా అమలు జరగడములేదో ఎంత అవినీతిని రాష్ట్రములో పెంచుతున్నది రామమూర్తికమిటి స్పష్టముగా తెలియజేసింది. ప్రజలలో అభిప్రాయంకూడా మద్యపాన నిషేధముపెట్టిన తరువాత వృత్తి పోయినవారు ఎక్కువ అయినారనే ఈనాడు సారా బట్టీలు చేసుకొనేవారు ఎక్కువ అయినారు. వారిని పట్టుకొనేదానికి ప్రొహిబిషను డిపార్టుమెంటు ఉంది. ఇది ఒక వృత్తిగా తయారైంది, పెట్టుబడిదారులు తయారై డిపార్టుమెంటు ఆఫీసర్లను కట్టుకొని వేలు, లక్షలకొలది సంపాదించుచున్నారు. తాలూకా హెడ్డు క్వార్టర్సులోను, ఫిర్కా హెడ్డుక్వార్టర్సులోను, పెద్దపెద్ద పట్టణాలలోనుకూడా బట్టీలు ఉన్నాయి. మా నరసాపురం పట్టణంలో ఈ వ్యాపారం జరుగుతున్నది. డిపార్టుమెంటువారికి డబ్బుయిచ్చి చిన్నచిన్నవారిని పట్టించి యథాప్రకారంగా, స్వేచ్ఛగా వ్యాపారం సాగిస్తున్నారు. కాంగ్రెసు వర్కర్లలో రెండు వర్గాలు అనేవి ఉన్నవి. బట్టీలను ఎదిరించేది ఒకటి, ఇంకొకటి వీటిని బలపరుస్తూ ఉంది. వర్తకం ఎంత అభివృద్ధి అయిందంటే హైదరాబాదు స్టేట్‌నుంచి లారీలమీద పీపాలకొద్దీ సారా వస్తుందంటే ఇక్కడ ప్రొహిబిషను ఎక్కడవున్నది అని అడుగుతున్నారు ప్రజలు. మద్యపాన నిషేధం ఎక్కడా అమలుజరగడం లేదు. ఇది పెరిగి పెద్ద పెట్టుబడి వ్యాపారంక్రింద తయారు అయింది. నాకు కనబడినంతవరకు జరుగుతున్నదేమిటంటే పెద్దపెద్ద వారిని కట్టుకొని కాంగ్రెసు ప్రెసిడెంటులకు, సెక్రటరీలను చేరతీసుకొని వారికి షేర్సు ఇచ్చి, మీది కాంగ్రెసు ప్రభుత్వం కాబట్టి మీరు కలుగచేసుకొనకండి అనిచెప్పి వర్తకం ఈవిధంగా సాగిస్తున్నారు. శాసనసభలో ప్యాసుఅయిన తీర్మానము కాంగ్రెసు ప్రభుత్వం అమలుజరపకపోవడం ఎంత ప్రజాస్వామికమో ప్రజలు తెలుసుకున్నారు. ఎందుకు కాంగ్రెసు ప్రభుత్వంవారు ఇంత పట్టుదలగా ఉన్నారు. ఎందుకు దిగివెళ్ళడం లేదు. ఎందుకు అమలు జరపరు. ఇది శాసనసభలో ఓడిపోయినా కాంగ్రెసువారు ఈ మంత్రిపదవులను పట్టుకొని ఉండడానికి కారణం ఏమిటంటే సారా పెట్టుబడిదార్లకు వారికి సంబంధం ఉంది. ఈమాట కాంగ్రెసు కార్యకర్తలే చెబుతున్నారు. ఈ శాసనసభా

తీర్మానము అమలుజరుపరు. పదవులు వదలిపెట్టి పోరు ఈనాడు ప్రభుత్వానికి అగ్ని పరీక్ష శాసన సభలో చేసిన తీర్మానము అమలుజరుపుతారా లేక దిగి వెళ్లిపోతారా. మద్యపాననిషేధం అమలుకు ఉన్నది లేనిది రామమూర్తికమిటీ చెప్పింది ఇంకా తక్కిన వారుకూడా చెబుతున్నారు ఇది పెద్ద వర్తకంగా తయారుఅయింది ప్రొహిబిషను డిపార్టుమెంటు పోలీసులనుపెట్టి, జీతాలు ఇచ్చి, డ్రెస్సులుఇచ్చి లారీలు, పెట్రోలు, ఆయుధాలు ఇచ్చి పంపుతున్నారు లంచాలు పుచ్చుకుని పెద్దపెద్ద బట్టీలు పెట్టించి నడిపిస్తున్నారు. చిన్నచిన్నవారిని పట్టుకొంటున్నారు అంతేగాని పెద్దపెద్దవారిని పట్టుకొనడం లేదు. ప్రొహిబిషను ఉద్యోగస్తులకు, కానిస్టేబుల్సుకు 40/- 50/- 60/- 70/- 80/- 100/- రు. కూడా ఇస్తున్నారు. కాబట్టి వారికి రక్షణగా ఉన్నది ఈ ప్రభుత్వ సిబ్బంది, మొన్న వార్తెరుసభలో చెప్పారు విదేశీసారా తెచ్చుకొనడానికి అనుమతి పర్మిట్లు ఇస్తామన్నారు. ఈ వ్యత్యాసం ఎందుకు, ప్రభుత్వానికి చిత్తశుద్ధితో మద్యపాన నిషేధము అమలుచెయ్యాలని లేనేలేదు, ప్రజలకోర్కెలను మన్నించవలెననే బుద్ధి ఇంతవరకు కలుగలేదు అని దానినిబట్టి అర్థం అవుతూఉంది

నారాయణప్పగారు బంజర్లు పంచుతున్నాము అన్నారు. మా తాలూకాలో అయిదు సంవత్సరాలనుండి Ex-service men సాగు చేస్తున్నారు. అక్కడ కాలవ ఉంది ఇవతల 80 ఎకరాలు ఉంది. రాజకీయబాధితులు పిటిషనుపెడితే ఉన్న వారిని తొలగించి ప్రభుత్వం ఈ రాజకీయబాధితులకు ఇవ్వడానికి ప్రయత్నిస్తున్నది. ఇదేనా మీ నీతి అని అడుగుతున్నాను ఇదేవిధముగా సొసైటీల విషయంకూడా జరుగుతూ ఉంది. పేదవారికి ఇస్తే ఎక్కువధనము ఖరీదుకట్టడము, ఇతరులకు తక్కువకు ఇవ్వడం జరుగుతున్నది. మా నర్సాపురం టౌనులో జిల్లాబోర్డు స్థలం ఉంది. అది పేదవారికి ఇవ్వకుండా సినిమాహాలు కట్టుకొనడానికి ఒక ధనికుడికి గజం రు. 0-1-3 చొప్పున ఇచ్చారు. మిగిలినదిఅయినా పేదవారికి ఇవ్వవలెనంటే అదిమానేసి తరువాత ఇంకొకాయనకు గజం 0-4-0 చొప్పున ఇచ్చేరు పేదవారు అడిగితే 0-8-0 ఇస్తారా అని అడుగుతున్నారు. ఈ ప్రభుత్వం పేదవారికి మేలుచెయ్యాదు. ఇది కేవలము ధనవంతులయొక్క ప్రభుత్వంగా ఉన్నది. మా తీర్మానములు పేదప్రజలకు అమలు జరుపడంలేదని స్పష్టమగుచున్నది. శాసనసభా తీర్మానములను ధిక్కరించే ప్రకటనలు చేస్తున్నారు. శాసనసభా తీర్మానములను అమలు జరపడానికి సిద్ధముగాలేదు కాబట్టి మీరందరుకూడా దీనిని దింపడానికి కృషి చేస్తారని నమ్ముచున్నాను.

**Sri R. B. Sudarsana Varma**:—తాత్కాలికాధ్యక్షా! (నవ్వు) ఈ రోజు గౌతు లచ్చన్నగారు సుమారు 100 నిముషాలు ఉపన్యాసం చేస్తుంటే logician rhetorician కు ఆదర్శప్రాయంగా కన్పించింది కాని ఎలాంటి వాదన లేదని అనిపిస్తుంది. హేతువాదన లేనప్పుడు ఒకటిగా అరచి మాట్లాడితే అది ఒకవాదంగా అనిపించదమే కాని మరి అందులో ఏమీలేదు ఈ 100 నిముషాలు మాట్లాడుతూ, ఒకే పాయింటుపై రామమూర్తి కమిటీ సిఫార్సులకు అమలుచేయలేదనే పాయింటుపై no confidence motion తీసుకుని వచ్చినట్లు మాట్లాడారుకాని ఆంధ్రరాష్ట్రం ఏర్పడిన సుమారు 13 నెలల కాలంలో, ఇంత తక్కువ కాలంలో ఉమ్మడి రాష్ట్రంలో కూడా సాధించని కార్యాలను ఈ ప్రభుత్వం సాధించింది అని ఒకమాట అయినా ప్రశంసించి చెప్పినమాట లేదు. ఇది కేవలం no confidence motion ను నెగ్గించుకోవాలి అని ప్రతిపక్ష సభ్యులను, గవర్నమెంటు సభ్యులనుకూడా కూడబలుక్కోడానికి ఇంకా కారణాలు కొన్ని వివరించివుంటే బాగుండేది. కాని ఒక్క రామమూర్తి కమిటీ రిపోర్టుపై మాట్లాడితే ప్రభుత్వ సభ్యులను కూడగట్టుకోడానికి వీలులేదనే సంగతి వారికి తెలును. మాకు తెలుసు. ముఖ్యంగా, ఆంధ్రరాష్ట్రం ఏర్పడింది; 13 నెలల సమాచారం [illegible] గవర్నరుగారు మూడు రోజులక్రితం address ద్వారా 19 పేజీల పుస్తకం చది

వారు. ఇందులో వుండే మంచికార్యాలు మీకు స్పష్టంగా కనబడలేవా? community projects, irrigation works, నందికొండ, తుంగభద్ర ఎగువ కాలవనుంచి చిన్నచిన్న చెరువులకుకూడా ఎటువంటి కార్యక్రమాలు జరిగిస్తున్నది మీకు స్పష్టంగా కనపడలేదా? అంతా మాపివేసి నాలుగు నెలలక్రితం చేసిన సిఫార్సులను, ఒక snap vote తో తెచ్చుకొన్న decision ను, అమలు చేయాలని బ్రహ్మాండంగా ఒకరొకరు 100 నిముషాలవరకు గవర్నమెంటును ఎత్తిపోసుకుంటే, మనం ఎక్కడకు పోతున్నామో గమనించవలసి యున్నది ఉమ్మడి రాష్ట్ర సెక్రటేరియటులో బూజుపట్టిన ఎలక్ట్రిసిటీ స్కీములను బైటకుతీసి, బూజుదులిపి, త్వరితగతిని ఎట్లా అమలు చేస్తున్నారో మా చిత్తూరు జిల్లాకువస్తే మీకు తెలుస్తుంది. ఇవి అన్నీ మేము మరచిపోయాం, రావు అనుకున్నాం, డిపార్టుమెంట్సులో పైకి క్రిందకు తిరిగి అందులోనే కూలిపోతాయి అనుకున్నాం. హఠాత్తుగా రాష్ట్రం ఏర్పడి, మంత్రివర్గం ఏర్పడీ మనకు ఎలక్ట్రిసిటీ స్కీములను త్వరితంగా మారుమూల పల్లెలకు తీసుకుపోతుంటే గవర్నమెంటును అభినందించకుండా విశ్వాసరాహిత్య తీర్మానాన్ని తీసుకురావటమా? ఈ electricity స్కీములను గురించి చెప్పవలసింది ఎంతోవున్నది Voluntary loan contribution అనేది ఉమ్మడి రాష్ట్రంలో వున్నదానిని తీసివేశారు. 10 సంవత్సరాల guarantee కూడా తీసివేసి అందరికీ అందుబాటులోనికి తీసుకురావడానికి ప్రయత్నాన్ని కోరుతున్నాము. రేపు ఎల్లుండిలో మనం దీనిపై వోటు తీసుకుంటున్నాం. రామమూర్తి కమిటీపై వచ్చిన snap vote తీర్మానాన్ని అమలు జరపలేదనేగా ఈ అభిశంసన తీర్మానం?

Sri T. Nagi Reddi:—On Point of order· Sir, రామమూర్తి కమిటీ రిపోర్టుమీద వేసిన వోటు snap vote అంటున్నారు. అది snap vote కాదు, arranged vote గవర్నమెంటువారే ఒక official date నిర్ణయించి, ప్రచారం చేసుకొనినటువంటి రోజు.

Sri R. B· Sudarsana Varma:—అది నా అభిప్రాయం.

Sri T. Nagi Reddi.—మీ అభిప్రాయం అంటెకాదు. Snap vote అనే దానికి Parliamentary practice లో ఒక అర్థం వున్నది వోటింగు జరుగుతుందని తెలియని పరిస్థితుల్లో తీసుకొన్న వోటు snap vote అవుతుంది. It is not a question of opinion. It is a question of right.

The Hon· Sri N. Sanjeeva Reddi:—Mr. Nagi Reddi may have his own opinion. I shall certainly not object to it. But what opinion Mr. Sudarsanam may have for himself nobody can dictate That is a different matter. If you don't agree with him, Mr. Speaker may say it is a different matter. You cannot compel any particular member to follow a particular opinion.

Sri T. Nagi Reddi·—No, Sir. At least the Deputy Chief Minister must have come to my side on this point; because he refuses to see light and does not want to see justice, he wants to side the wrong point.

[Sri T Nagi Reddi] [4th November 1954

ఈ వోటు snap vote అంటే సత్యానికి, సాంప్రదాయానికి విరుద్ధం. అట్లా పిలవడానికి వీలులేదు అది House ను disrespect చేయడం అవుతుంది. దానిమీద Speaker గారు ఇచ్చిన తరువాతనైనా ruling ఇవ్వాలి.

Sri K. Pundarikahshacharyulu —Snap vote అంటె వేరొక అభిప్రాయం వుండవచ్చు. ఆవేళ జరిగింది unanimous resolution.

Sri R. B. Sudarsana Varma·—ఇపుడు మనం సర్వతోముఖమైన అభివృద్ధిని ఈ రాష్ట్రంలో కొద్ది కాలంలో సాధించాము కనుక, దానికి మీరందరూ ప్రభుత్వానికి అండగా నిలబడి no confidence motion ను withdraw చేసుకుని అందరూకూడా రాష్ట్ర అభివృద్ధిని ఒకటిగా చేసుకుపోవడం మంచిదని కోరుతున్నాను. మన రాష్ట్ర అవతరణ చాలా విపరీతమైన పరిస్థితుల్లో జరిగింది ఇపుడు తిరిగి ప్రశాంత పరిస్థితులకు వస్తోంది. శాంతి రహితమైన పరిస్థితులు తిరిగి కలుగచేయకూడదని ప్రతిపక్షం వారిని కోరుతున్నాను. వాల్తేరులో స్పీకరుపై no confidence motion ప్రారంభమైనది. ఈ session లో Ministry పై no confidence ప్రారంభమైంది. మరొక session లో మనపై no confidence కలుగుతుందనే భయం కలిగించకుండా ప్రతిపక్షంవారు ఆంధ్రరాష్ట్ర శాసనసభ్యులం అనే దృష్టితో ప్రవర్తించాలని లచ్చన్నగారు ఈ తీర్మానాన్ని ఉపసంహరించుకోవాలని కోరుతూ విరమిస్తున్నాను.

Sri P. Narasimha Reddi·—అధ్యక్షా! నేను యీ అవిశ్వాస తీర్మానాన్ని బలపరుస్తున్నాను. ఈ అవిశ్వాస తీర్మానంలో రెండు భాగాలున్నాయి. ఒకటి రామమూర్తి కమిటీ రిపోర్టులో యీ కల్లు చట్టం ఆచరణయోగ్యం అవునా కాదా అన్నవిషయం. రెండో ప్రధాన విషయమేమిటంటె శాసనసభ తీర్మానం అమలుపరచడంలోగల ప్రజాస్వామిక సూత్రాన్ని యీరోజు బట్టబయలుగా నిరాకరించడం జరిగింది. ఈ రెండో అంశంపైన ఎల్లా భేదాభిప్రాయాలున్నా రామమూర్తి కమిటీవారు చేసిన రిపోర్టులోనేగాక ప్రతివ్యక్తి యీ కల్లు చట్టం సరిగా అమలు జరగలేదని ప్రతిపక్ష సభ్యులేగాకుండా కాంగ్రెసు సభ్యులుకూడా అభిప్రాయపడుతున్నారన్న సత్యాన్ని ప్రభుత్వం మరుగు పరచలేదు. ఎందుకంటె రిపోర్టులోగాని లేక ప్రత్యేకంగా వ్యక్తిగతంగా మాట్లాడినపుడు గాని............... .

Sri K. Ramaiah Choudary:—అధ్యక్షా! కాళ్లు కుర్చీపైన పెట్టుకు కూర్చోడం అసెంబ్లీ మర్యాదకు అనుగుణంగా వున్నదా?

Sri P. Narasimha Reddi:—ఈ రోజు ప్రజాస్వామిక సూత్రాలకు విలువపోయిందంటె రేపు ప్రజలలో ఎక్కడయినా అలజడి బయల్దేరి, అనేక సత్యాగ్రహాలు బయల్దేరినవంటె వాటన్నిటినీ సంజీవరెడ్డిగారే ప్రోత్సహిస్తున్నారని నేను అనుకొంటున్నాను. ఎందుకంటె ప్రజాస్వామిక ధర్మం నెరవేర్చకుండా వారి పార్టీకూడావ్యతిరేకించి ఏకగ్రీవంగా pass చేసిన అసెంబ్లీ తీర్మానాన్ని త్రోసిపుచ్చారంటె ప్రజల్లో అలజడివచ్చి ధిక్కరణ చేశారంటె దాని బాధ్యత సంజీవరెడ్డిగారిదేనని నేను చెపుతున్నాను. దేశంలో యీరోజు అరాజకం ప్రబలిందంటె దానికి కారణం యీరోజు సంజీవరెడ్డి గారి విధానం, కాంగ్రెసు విధానం. Democracy కి వ్యతిరేకంగావున్న కాంగ్రెసు ప్రభుత్వము సంజీవరెడ్డిగారు దీనికి కారణమని నేను మనవి చేస్తున్నాను. ఈమధ్య నిషేధచట్టం వుద్దేశం ఆచరణలో నెరవేరిందా అంటె అది నెరవేరలేదని అందరికీ తెలుసు అందులో అనుమానం లేదు. కాంగ్రెసు పార్టీవారు చెబుతున్నట్లు బట్టలు

విప్పి తందనాలాడేటట్లు త్రాగుడును ప్రోత్సహించమని కమ్యూనిస్టుపార్టీ చెప్పడంలేదు. కమ్యూనిస్టుపార్టీకి త్రాగుడు యిష్టంలేదు త్రాగమని ప్రత్యక్షంగా ఎవరైనా ప్రోత్సహించడంలేదు. అయితే ఒక విషయం చెబుతున్నాను. త్రాగుడు మానిపించాలంటె ఒక కార్యక్రమం ఆచరణలో పెట్టాలని ప్రతి దశలో చెపుతున్నాము త్రాగుడు మానిపించాలంటె ప్రస్తుత ఆర్థికవిధానం మారాలి. ప్రజలయొక్క ఆర్థిక పరిస్థితి బాగుపడాలని చెప్పాము ఆర్థిక పరిస్థితి బాగుపడాలంటె బంజర్లు పంచాలి చేనేత పారిశ్రామికుల పరిస్థితి బాగు చేయాలి ఆనకట్టలు కట్టాలి అని చెప్పాము. ఇది న్యాయమైన కార్యక్రమము. ప్రజల విద్యను అభివృద్ధిచేయాలి. ఈ విధంగా నిర్మాణయుతమైన సూచనలు యిస్తున్నాం కాని వాటినీ ప్రక్కకు నెట్టివేసి అందరినీ త్రాగమని చెప్పేవారికీ త్రాగవద్దని చెప్పేవారికి మధ్యను ఏర్పడిన ఘర్షన ఇది అని చిత్రించడం ఏమీ సత్యమైనదికాదని మనవి చేస్తున్నాను. యింకా యీ విషయం ఈరోజున దేశంలో త్రాగుడు అధికమైనదని యీ శాసనం వచ్చిన తరువాత స్త్రీలు పిల్లలు ముసలివారు అందరూకూడా త్రాగుతున్నారని, నల్పేటు వేసిన కాపుసారా దొంగసారా త్రాగి చచ్చిపోయినవారనేకమంది వున్నారని అంటె ధానికి కారణం సంజీవరెడ్డిగారేనని సూటిగా చెప్పాల్సివస్తుంది. ఎందుకంటె ఆచరణయోగ్యమైన చట్టం కాని దానినితెచ్చి దాన్ని ఆచరించమని చెబితే అది అంతలాభించదు. ఉదాహరణకు నేను సిగరెట్ తాగనని అందరినీ తాగవద్దంటె సమంజసంగాదు, రేపు ప్రొద్దున్న సిగరెట్ తాగనివారందరు majority గా ఏర్పడి సిగరెట్ తాగరాదని శాసనంచేస్తే పిచ్చోళ్లు అంటారు. ఇది జైలులోకూడా సాధ్యం కాలేదు. ఈ విధంగా అసెంబ్లీ తీర్మానాన్ని మన్నించకుండా సంజీవరెడ్డిగారు ప్రజాస్వామిక సూత్రాలికి నీళ్ళు వదలారని మనవి చేస్తున్నాను. మేము ఎన్నో సూచనలు చేశాము. Corruption విషయం, బంజర్ల పంపకం విషయం ఏన్నో సూచనలు చేశాము. ఉదాహరణకు బంజర్ల పంపకానికి application కరణములదగ్గర వుంటుంది. అది వుంటుందన్న సంగతే రైతులకు తెలియదు ఒక్కొక్క ఫారాని కొక అర్ధరూపాయి వసూలు చేస్తున్నారు. కోడూరులో 23 రోజుల వెనుకటివరకు ఫారాలు లేకపోతే 500 మంది నాదగ్గరకు వస్తే వెంటనే Assistant Collector దగ్గరకు వెళ్లి 200 ఫారాలు పంపించడం జరిగింది. నగరిపాడు కరణం- కోటిరెడ్డిగారికికూడా తెలును- ఎద్దులకని 5 వందల రూపాయలు అప్పుతీసుకుని bond ప్రభుత్వానికి యిచ్చాడు. ఈ రోజుకూడా 13 మందికి శిస్తు వసూలుచేసి తప్పుడు రశీదులు యిచ్చారు. యివన్నీ ఆరు నెలలక్రితం report యిచ్చాము. చర్య తీసుకోవాలంటె ఎంతో time పట్టదు. ఒక టెలిగ్రాం యివ్వవచ్చు. సర్వే నెంబరు వాళ్ల ఆఫీసులోనే వున్నది ఏమి చర్య తీసుకొన్నారని అడుగుతున్నాను. ఇది private విషయంకాదు ప్రభుత్వంకు కట్టాల్సిన రెవెన్యూకు 13 తప్పుడు రశీదులు యిస్తే ఏమి చేశారు? రాజంపేట major పంచాయతీలో కరణంకు నాలుగు ఎకరాలు భూమి conditional పట్టా యిచ్చారు. అందులో అయన యిండ్లు కట్టాడు. అది Sub-collector office కు 60, 70 గజాల దూరంలో వున్నది. రోజూ కనిపిస్తూనే వున్నది. కాని అది conditional patta గా లేక outright గా యిచ్చేరా అని అడిగితే Assistant Collector, గాని Tahsildar గాని చెప్పలేకుండా వున్నారు. తాలూకా ఆఫీసులో రికార్డులన్నీ వున్నాయి. కాని చర్యతీసికోడం లేదు. ఇంక supplies విషయంచూద్దాం. కోడూరుకు జిల్లా కలెక్టరువస్తే 100 రూపాయలు 200 రూపాయలు supplies క్రింద ఖర్చు అవుతుంది. అక్కడి రెవెన్యూ యినస్పెక్టరు పెండ్లాం నగలు అమ్ముకొని తకరారు పడుతున్నాడు. ఒక హెడ్ కానిస్టేబులును, C. I. D. కానిస్టేబులును వేసి కోడూరులో కలెక్టరుకు ఏంత సప్లయి జరుగుతున్నది, ఆయన Bills pay చేశాడా అని enquiry చేస్తే తెలిసిపోతుంది ఒక కలెక్టరును చూపించండి, ఎన్ని supplies తీసుకొన్నాడో ఎన్ని bills pay చేశాడో ఇట్లాంటివి చాలా వున్నాయి. చెప్పాలంటె కాలంలేదు. ఇట్లా ఉదాహరణలు పేర్లతోసహా, తేదీలతోసహా ఇవ్వగలము.

మంత్రిగారు గనుక విని వాటిపైన చర్య తీసుకోదలిస్తె తీసుకోవచ్చు లేకపోతే లేదు. నేను ఎక్కువ చెప్పగలిగింది ఏమీలేదు. కనుక అవిశ్వాస తీర్మానాన్ని నేనుబలపరుస్తూ అందరుకూడ దీనిని బలపరచాలని కోరుతున్నాను.

**Sri Raja V. V. Krishnam Raja Bahadur** —అధ్యక్షా ! ఒకనాడు ఈ సభావేదికమీద చర్చించి నిర్ణయించి నటువంటి తీర్మానం ఈ సభయొక్క అభిప్రాయానికి అనుగుణ్యంగా అమలుజరుగలేదనే విషయమే ఈ చర్చకు మూల సూత్రంగా ఉన్నట్లు నేను భావిస్తున్నాను. ఈ మంత్రివర్గంపై వెల్లడిస్తున్న అవిశ్వాస తీర్మానానికి కారణం ఇదేననికూడ భావిస్తున్నాను. ఈ విషయం గురించి మొట్టమొదట మన ఆంధ్రరాష్ట్ర శాసనసభలో అనేక పర్యాయాలు చర్చించాము ఆఖరుసారి దీన్ని వాల్తేరు సమావేశంలో, ఒక రూపములోకి తెచ్చాము కాని, మొట్టమొదట మంత్రివర్గము ఈ రామమూర్తి కమిటీని ఎందుకువేయాలి, వేసినతరువాత ఆంధ్రదేశంలో అగ్రనాయకులైనటువంటి వారి సూచనలు ఎందుకు అమలుజరుపబడలేదు అనే విషయాన్ని ఎక్కువగా సభ్యులు చర్చిస్తున్నారు. కాని ఈ సందర్భంలో మన దేశముయొక్క వెనుకటి చరిత్రను, మన దేశముయొక్క పవిత్రతను, ఒకసారి విశాల హృదయంతో చూడమని సోదర సభ్యులను, అధ్యక్షుల అనుమతితో కోరుచున్నాను. ఎందుచేతనంటే ప్రప్రథమంలో మన దేశము అంధకార బంధురములో ఉండి దొరల చేతులలో కృశించి కృంగిపోయి, వినగి వేసారిపోయిన పరిస్థితులలో దేశముయొక్క అదృష్టమా అనండి, లేక మన ప్రజలయొక్క పుణ్యమా అనండి, మహాత్మాగాంధి అనేటటువంటివారు మన దేశములో అవతరించడం, తద్రూపేణ చరిత్రాత్మకమైనటువంటి వారి నాయకత్వమున ఈ దాస్య శృంఖలాన్ని తెంచుకొని, మనదేశముయొక్క పవిత్రమైన జాతీయతను, ఔన్నత్యమును, గౌరవమును స్వాతంత్ర్యాన్ని సంపాదించుకొన్నాము. అట్టి పరిస్థితులలో ఆ చరిత్రాత్మకమైన నాయకత్వాన్ని, ఈరోజున ఉన్న కాంగ్రెసుపార్టీ నాయకులే కాకుండా, అన్ని పార్టీల అగ్రనాయకులు అంగీకరించారు. ఈ మద్యపానము అనేది తప్పు, మన జాతికే అప్రతిష్ట, ఆర్థికంగా, సాంఘికంగా కూడ మన దేశానికి చాలా అప్రతిష్ట, అని వివిధ పార్టీల అగ్రనాయకులందరు ప్రజల ముందు చెప్పారు. ఏవిధంగా అయితే అమలుజరుపగలము అని దాని ఫలితాఫలితాలను ఆనాడు మనమందరము చర్చించాము. ఆ విషయాన్ని ఈనాడు అగ్రనాయకులందరు మరచిపోవద్దని చెప్పుచున్నాను. లచ్చన్నగారు 31 సంవత్సరములు రాజకీయ అనుభవము గలవారు. "నేను నాయొక్క రాజకీయ జీవితములో మొట్టమొదటగా నేను ఈ మద్యపానము తప్పు అని చెప్పి కల్లు, సారా అంగళ్ల దగ్గర picketing కూడ చేసి దెబ్బలు కూడ తిన్నాము" అనినటువంటి వారు ఈనాడు తిరిగి దీనిని కోరుతున్నారంటే చాలా శోచనీయంగా ఉన్నది. వారి గత చరిత్రను, ఉద్దేశాలను మరచిపోవద్దని చెప్పుచున్నాను. ఆనాడు మనము బానిస రాజ్యంలో ఉన్నాము. ఈ బానిసత్వం నుంచి ఏవిధంగానైనా తప్పించుకోవలెనని అన్ని పార్టీల వారు, నాయకులు మహాత్ముని నాయకత్వము క్రింద వారి పవిత్ర ఆశయాలకు, వారి ఆజ్ఞకు కట్టుబడి కృషిచేసినటువంటి వెనుకటి చరిత్రను, ఆనాడు చేసినటువంటి ఉపన్యాసములను, మరచిపోకూడదని చెప్పుచున్నాను. మనము చేసేటటువంటి కార్యక్రమాలు, విధానాలు ఎప్పుడు చరిత్రలో ఉంటాయి. నాయకులందరు ఆనాడు తమ పవిత్ర ఆశయాలను ప్రజల ముందు పెట్టారు. ఏదోవిధంగా మనము దాస్య శృంఖలాలను విడిపించుకొని ఈనాడు ఒక స్థాయికి వచ్చాము. ఆనాటి స్థాయివేరు, ఈనాటి స్థాయివేరు. బానిసలుగా ఉండి చాలా అవస్థలు పడ్డాము. ఈనాడు స్వరాజ్యం సంపాదించుకొని ఒక స్థాయిలో ఉన్నాము. కాని ఆనాటి చరిత్రను, మన ఆశయాలను మరచి పోయాము. ఎందువల్లనంటే ఈనాడు మనకు స్వరాజ్యం వచ్చిన తరువాత ఎవరికి వారు తమ రాజకీయ జీవితాన్ని [illegible]ంచుకొనే దానికొరకు ఏవిధానాన్నైనా, ఏపద్ధతినైనా అవలంబించి, వారి

యొక్క అవకాశాల అన్నివిధాల ఉపయోగించుకోడానికి ప్రయత్నిస్తున్నారు. అట్టి పరిస్థితులలో, అనాడు వద్దనిన దాన్ని ఈనాడు మరల కావలెనంటున్నారు ఇది చాలా విచారకరంగా ఉన్న విషయం. నేను ఈ సందర్భంలో మూడు విషయాలు జ్ఞాపక ముంచుకోవలసిందని సోదర సభ్యులకు మనవిచేస్తున్నాను అనాడు అటువంటి పవిత్రమైన నాయకత్వాన నడచినవారము, వారి పవిత్రమైన ఆశయాలను ఉద్దేశాలను మనము ఏవిధంగాను త్రోచిపుచ్చరాదు. రెండవది, భారతదేశంలో, ప్రప్రథమముగా ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడే, మద్యపాన నిషేధాన్ని ఈ స్థాయిలోనే పెట్టాము ఇట్టి పరిస్థితులలో దీన్ని చూచి ఇతర రాష్ట్రాలవారు మనలను ఆదర్శపూర్వకంగా ఎంచుకొంటున్నారు. అటువంటప్పుడు మన ఆదర్శపూర్వకమైన విధానాన్ని మార్చుకొని ఎల్లా వెనుకకు వెళ్లడం అనేది ఆలోచించాలి. మూడవది, మన రాజ్యాంగ పరిపాలనా విధానంలో ఇండియా సంవిధానానికి కట్టుబడి ఉండాలనేది జ్ఞాపకముంచుకోవాలి. నూతన రాజ్యాంగ పరిపాలనా విధానంలో, మనయొక్క పరిపాలనా విధానం చక్కబడాలి. దాని ప్రకారం మనకు ఒక directive principle అనేది ఉన్నది రాజ్యాంగ ప్రణాళికలో ఈ విధానం అమలు జరపాలని ఉన్నది. తరువాత ఈ కమిటీ సిఫార్సులను అమలు జరుపలేదనే వాదన చేస్తున్నారు. ఒక కమిటీ యొక్క సిఫార్సులు ప్రభుత్వానికి ఏవిధంగా binding అవుతుంది. వారి సిఫార్సులు మంచివని, అనుసరణీయమైన వని తోస్తె అమలుజరుపుతుంది లేకపోతే లేదు. అంతే తప్ప ఇది శాసనంగా చేయాలనే సిద్ధాంతం లేదు. మన రాజ్యాంగ విధానం యొక్క ఉద్దేశాన్ని కూడ తీసుకోవాలి, ఒక directive principle కూడ ఉన్నది. ఇది గమనించవలసియున్నది. మరోప్రక్క గాంధీగారియొక్క ఆశయాన్నిగూడ మరచిపోకూడదు. మూడవది, మనం ప్రప్రథమంగా మన రాష్ట్రంలో ఈ స్థాయిలోనే దీనిని ఉద్బోధించాము మరల వెనుకకు పోకూడదనే విషయాన్ని గూడ గమనించాలి. ఈ విషయాలన్ని సోదర సభ్యులందరు విశాలహృదయంతో గమనించాలని కోరుతున్నాను. ప్రభుత్వం ప్రస్తుతం మట్టుకు నీరాను విస్తృతంగా ఏర్పాటు చేస్తున్నారు. ఆ విధంగా ప్రజలకు వృత్తిని కల్పించినట్లు అవుతుంది. నీరాలో food value కూడ ఉన్నదంటున్నారు. కనుక దాన్ని ఏవిధంగా అమలుజరపాలి, ఏ రూపంలో దాన్ని పెట్టాలి అనే దానికి కొంత time ఇవ్వాలి. ఒక మాయా బజారులాగ లేక సినిమా లాగా ఒక బొమ్మ అయిన తరువాత ఇంకొకటి వచ్చేరీతిగా వెంటనే నీరా భవనాలన్నీ రమ్మంటే రాగలవా. కనుక దీనికి time కావలసియుంటుంది. దీనికి ఒక కార్యక్రమము వేసుకోవాలి. దాన్ని ఏవిధంగా అమలుజరపాలో అదంతా పరిశీలించవలసియుంటుంది. దానికి కొంత time పడుతుంది. కనుక నేను మనవిచేసేది ఒక కమిటీ సిఫార్సులు అమలుజరుపలేదని అంత మాత్రం చేతనే ఒకేసారి మీరు పనికిరారు అనడం ఏమాత్రము సబబుగాలేదు. అని మనవిచేస్తున్నాను రెండవది మనం ప్రప్రథమంగా ఆంధ్ర రాష్ట్రం స్థాపించాము. మనము మొట్టమొదటగా వచ్చిన శాసనసభ్యులు గనుక మనకు కొంత పవిత్రత ఉండక తప్పదు. ఇకముందు రాబోయేవారు, మనలను, మన విధానాలను ఆదర్శంగా తీసుకోక తప్పదు. మనం రాష్ట్రం స్థాపించి, 13 మాసములు 4 రోజులైంది ఇంతవరకు ప్రజల సహకారము వల్ల అనండి, ఇతర కారణాలవల్ల అనండి, ముందు పోతున్నాము మొన్ననే తిరుపతి యూనివర్సిటీని కూడ స్థాపించాము. 13 ప్రాజెక్టులు కూడ మనము స్థాపిస్తున్నాము, ఇంక అభివృద్ధి కార్యక్రమాలను తీసుకొంటున్నాము. మన ప్రక్క రాష్ట్రాలు మనలను గమనిస్తూ మన పద్ధతులను అవలంబిస్తున్నాయి. Central Government కుకూడ మనమీద ఒక విధమైనటువంటి మంచి అభిప్రాయమున్నది. అటువంటి పరిస్థితులలో, ప్రభుత్వం ఎంతో కష్టపడి ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నప్పటికి, ప్రభుత్వం ఏమీచేయలేదని, ఇటువంటి ప్రభుత్వం ఉండకూడదని చెప్పడం ఏమాత్రం సబబుగా

లేదని మనవి చేస్తున్నాను అసలు ఈ నీరాను విస్తృతంగా అమలు పరుచుటకు ప్రభుత్వము ఆలోచిస్తూంది. అది ఏరూపములో, ఏవిధంగా చేయాలని పరిశీలిస్తున్నది ఈ విషయంలో అప్పుడే కొంత programme పెట్టారు దీనిని ఏ యే centres లో supply చేయాలి, ఇది ఎట్లు జరగాలి అనేది ఆలోచిస్తున్నది ఈ నీరా ఒకవేళ హెచ్చుగా అయితె దానిని పంచదారగానో, బెల్లముగానో వండేటట్టు చేస్తుంది. ఈ కార్యక్రమ మంతా కొద్ది రోజులలో జరుగబోతుంది.

కొప్పాకలో ఈ మధ్యన జరిగిన ఒక విషయాన్ని మీ దృష్టికి తీసుకు వస్తున్నాను. అక్కడ రెండు సంవత్సరాలు క్రిందట factory ప్రారంభించారు. ఇది మూడవ సంవత్సరం. ఈపరిస్థితిలో union form అయినది. అయిన తరువాత వారికి, వీరికి agreement జరిగింది ఆ factory పనిచేయని రోజుల్లో 108 మందిని మాత్రం Permanent గా ఉంచవలెనని ఉభయుల మధ్యన ఒక ఒప్పందం జరిగింది. దానికి బదులు 67 మందిని మాత్రమే, పెట్టారు. మిగతావాళ్లను పెట్టలేదు. కాబట్టి ఇపుడు అక్కడ సత్యాగ్రహం, జరుగుతుంది. 108 మందిలో 67 మందిని కొత్తగా కట్టినటువంటి ఫాక్టరీలో cleaning కోసం ఉపయోగించారు. ఇదివరకు మిగతా 41 మందిని కొప్పాకలో వుండే పాత ఫ్యాక్టరీ cleaning కోసం ఉపయోగించేవారు. 41 మందిని పాత ఫ్యాక్టరీ cleaning కోసం, 67 మందిని కొత్త ఫ్యాక్టరీ cleaning కోసం ఏర్పాటుచేయడం గత 2 సంవత్సరములలో జరిగింది. అట్టి పరిస్థితులలో ఈ సంవత్సరం అక్కడ వుండేటటువంటి sugarcane growing యొక్క పరిస్థితి చూస్తె ఈ కొత్త ఫ్యాక్టరీకి హెచ్చుగా sugarcane వచ్చింది, "అందుచేత పాత ఫ్యాక్టరీని open చేయనక్కరలేదు, ఆ 41 మంది మనకు అవసరంలే"దనే ఉద్దేశ్యంతోటే వారు తగ్గించారు తప్ప మరొక కారణం కాదు. ఈ సాకు తీసుకొని ఏదో ఒక విధమైనటువంటి ప్రోత్సాహం చేసి ఆ ప్రజను రెచ్చకొడదామని చెప్పి చేసినటువంటిది. ఈ సత్యాగ్రహం ఎవరికి వారు ఏదో ఒక రీతిని బీద ప్రజలను రేకెత్తించి, అమాయకులను ఇందులో దించి తద్రూపేణా ముందర వుండేటటువంటి కార్య కలాపాలను, రాజకీయ స్థాయిని పెంపొందించుకోవడానికి ఇలాగ చేయడం న్యాయంకాదు. అందుచేత నేను పదేపదే నా సోదర సభ్యులందరిని, అధ్యక్షులవారి అనుమతితో కోరుతున్న దేమిటంటె ఈ నూతనముగా వచ్చిన ఆంధ్ర రాష్ట్రాన్ని ఈ పరిస్థితులలో మనం ఒకరి కొకరు చేదోడు వాదోడుగా వుండి ముందుండే భవిష్యత్తును తెలుసుకొని ప్రజానీకం యొక్క అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని రాజ్యాన్ని ముందుకు తీసుకుపోవడానికి ప్రయత్నించాలి. మనము ఎందుకు వచ్చాము ఇక్కడికి ? మనం వచ్చి మూడు సంవత్సరములు కావచ్చింది. ఇంకా 2 సంవత్సరములలో ఉన్నాము. ఈ రెండు సంవత్సరములలోను ఏ విధంగానైనా అతి త్వరితంగా, అచిరకాలంలో దేశాన్ని అభివృద్ధి చేసేదానికి ఏర్పాటుచేయాలి. మరొక పవిత్రమైనటువంటి దేమిటంటే, ప్రకాశం పంతులుగారి అధ్వర్యాన మనం ఈ రాజ్య పరిపాలన చేస్తున్నామంటె మనం గర్వించాలి. అందుచేత ఇక్కడ వుండే మంత్రులు [illegible]లోను కూడా ఎవరికంటె తీసిపోరని నేను చెప్పచున్నాను.

4th November 1954]

**Sri K. Govinda Rao** :—ఇప్పుడు తుని రాజావారు చెప్తూ ఏటికొప్పాకలో జరిగినటువంటిది సక్రమంగా లేదు అన్నారు వారు చెప్పినటువంటి విషయం సరైనటువంటిది కాదని నేను personal explanation యిచ్చుటకు అనుమతి యివ్వవలయునని కోరుచున్నాను.

**Sri R. Siddanna Gowd** —అధ్యక్షా! ఈ శాసనసభచే ఆమోదింపబడిన తీర్మానం తరువాత తీర్మానాన్ని ప్రభుత్వంవారు కాలుతో తన్ని ధిక్కరిస్తూ ఉండినట్లయితే, ఈ ప్రభుత్వమును ప్రజాస్వామికము అనవలెనా, లేక ఫార్స్ అనవలెనా, లేక glorified Panchayat, glorified District Board లేక glorified Co-operative Society అనవలెనా అని చెప్పడానికీ నాకు ఏమీ తోచకుండా ఉన్నది. ఒక విధంగా చూచినట్టయితే జిల్లా బోర్డుల పరిపాలన, ఎక్కువ విజయవంతముగా సాగుతోందేమోనని, అక్కడపెట్టే తీర్మానములు సక్రమంగా జరగకపోయినట్లయితే ప్రెసిడెంట్‌లపైన చర్య తీసుకొనేందుకు అవకాశం వుందేమోకాని, శాసనసభలో తెచ్చిన తీర్మానములను అమలులో పెట్టకపోతే, ప్రభుత్వంపైన విశ్వాసరాహిత్య తీర్మానం తీసుకురావాలితప్ప వేరే గత్యంతరం, వేరే విధానం లేదని నేను చెప్పవలసి ఉంటుంది ఇకపోతే మద్యపాన నిషేధము ఏరీతిగా అమలు జరుగుతున్నదనే విషయంచూస్తే, అనంతపురం జిల్లాలో పెనుగొండ డివిజన్‌లో జరిగినటువంటి రెండు ఉదాహరణలు యిస్తున్నాను అన్యాయంగా, త్రాగిన వారిపైన కేసులు పెట్టబడక పోయినా, అమాయకులైన వారిపైన పెట్టబడుతున్న, 2, 3 నిదర్శనాలు నాకు బాగా తెలుసును అంతేకాకుండా పెనుకొండల్లో Prohibition Sub-Inspector గారు Sub-collector office ఎదుట, Sub-Magistrate office ఎదుటను త్రాగి, డ్రైవరుకూడా త్రాగి, కుడిప్రక్కన కూర్చుండి ఒక bridge, culvert దగ్గర accident జరిగితే, దానికి Sub-Collector, Sub-Magistrate ఆ Sub-Inspector ను హాస్పిటల్‌కు తీసుకుపోయి inpatient గా చేర్చి rash driving కు, త్రాగినదానికి డ్రైవరుపైన కేసు పెట్టారు. త్రాగినటువంటి Sub-Inspector పైన ఎలాంటి చర్యలు తీసుకొనలేదని చెప్పేదానికి నేను చాలా విచారపడుతున్నాను ఈ విషయంలో అనంతపురం జిల్లా కలెక్టరుగారిని District Planning Board meeting జరిగినపుడు నేను ఈ విషయంలో విమర్శించాను. వారికి నేను ఈ నిదర్శనను చెప్పి, పేరుకూడా చెప్పాను. అన్ని నిదర్శనలు చెప్పినను ఇప్పటికి కూడా అనంతపురం జిల్లా కలెక్టరు, Prohibition Superintendent ఏ చర్య తీసుకోలేదు. మద్యనిషేధము విజయవంతంగా జరిగినట్లయితే ఈ శాసనసభలో నేనే కాదు, ultra communist లు సైతము దీనికి ఆమోదించేవారని నేను చెప్పుటకు సాహసించుచున్నాను.

**An hon. member**:—అర్థంకాలేదు సరిగా.

**Sri R. Siddanna Gowd**:—తెలుసుకోండి, నిదానంగా. మేము ఎలాంటి పక్షపాతముతోగాని, prejudice తోగాని ఈ మద్యపాన నిషేధాన్ని తీసివెయ వలసినదని చెప్పుటలేదు. మహాత్మా శకము ఉదయించిన తరువాత, స్వతంత్ర భానుడు ఉదయించిన తరువాత మాకు సత్పరిపాలన, సుపరిపాలన ఉదయిస్తుందని మేము ఎంతో ఆశించాము, భావించాము. కాని ఈ సత్పరిపాలన రానురాను దూరం ఔతోంది. సుపరిపాలన మాకు కొంచమైనను రాలేదు. నేడు దుష్పరిపాలన ఎక్కువవుతూ వున్నది. అవినీతి పెరుగుతున్నది. నిజాయితీ, నీతి, నియమములు, న్యాయము, సత్య పరిపాలన, శీలం ప్రభుత్వంలో ప్రభుత్వోద్యోగస్తులలో

చాలా తక్కువవుతున్నవి. విలేజ్ ఆఫీసర్స్‌లో లంచగొండితనం చాలా ఎక్కువగు చున్నది. Subsidy లు యివ్వడంలో, తక్కావీ అప్పులు పంచిపెట్టడంలో అవినీతి ఎక్కువవుతున్నది, అని నేను ఎన్ని రిపోర్టులు యిచ్చినను, నిదర్శనలు యిచ్చినను, reminder లు యిచ్చినను, వాటిపైన ఏలాటి చర్యలు తీసుకోలేదు. 150 రూపాయలు బావులకు యిచ్చే విషయంలో కూడా 1951 వ సంవత్సరం, డిసెంబరులో నేను ఒక రిపోర్టును పంపించినాను. కాని దాని మీద ఇప్పటివరకూ action ప్రభుత్వం తీసుకోలేదు. విలేజ్ ఆఫీసర్స్‌లో అవినీతి చాలా ఎక్కువగా ఉంటోంది. వాళ్లకు తక్కువ జీతాలివ్వడంవల్ల వాళ్లలో లంచగొండితనం, అవినీతి పెరిగి పోతు న్నాయి వారికి జీతాలు ఎక్కువచేయడం లేదు వాళ్లు అవినీతిపరులై, లంచగొండి పరులై ఉండే వాళ్లపైన చర్యలు తీసుకోమంటే ప్రభుత్వం వారు తీసుకోరు. వాళ్లకు జీతాలు తక్కువ యిస్తున్నామంటారు. ప్రజలను హింసించడంద్వారా, ప్రజా పీడనం చేయడంద్వారా harassment చేయడంద్వారా, పై ఆఫీసర్లకు సప్లయి చేయబడుతున్నందువల్ల వాళ్లకు ఎంతో ఖర్చు అవుతోంది. వారు ఎంత అవినీతి పరులో తెలిసినప్పటికి ప్రభుత్వం వారు, వారు చేసే అవినీతిపైన, వారు చేసే లంచ గొండితనం పైన చర్యలు తీసుకోకుండా, చూచీ చూడనట్లుగా, పరోక్షంగా వారిని ఉత్సాహ పరుస్తున్నారేకాని నిరుత్సాహపరుస్తూ వాళ్లపైన చర్య తీసుకో వడంలేదు. పంటలు అంచనాలు వేయడంలో పట్టాలు యివ్వడంలో, శివాయిజమా భూములు ఒకరుచేస్తే మరొకరి పేరులు వ్రాయడంలోనూ ఈ విలేజ్ ఆఫీసర్లు ప్రజలను చాలా పీడిస్తున్నారు. నిదర్శనలు యిచ్చినప్పటికి వాళ్లపైన కేసులు పెట్టినను చర్యలు తీసుకోవడం లేదు ఇపుడు బంజరు భూముల విషయంలో మీరు వాటిని పంచి పెట్టడం చాలా ఉదారంతో చేశామని చెపుతున్నారే కాని వాళ్లకు కొన్ని అప్లికేషన్లు అయినా ప్రింట్ చేసి యిచ్చి వుండినట్లయితే చాలా బాగుండేది. నేను తహసిల్‌దారు గారిని, డిప్యూటీ తహసిల్దార్ గారిని కలుసుకొని ఈ విషయంలో మాట్లాడాను. ప్రజ లకు ఈ విషయంలో ఏమీకూడా మేలు కల్గడం లేదనియు, కరణాలు తప్పుడు లెక్కలు వ్రాస్తున్నారనియు, ఒకరు సాగు చేస్తూంటే మరొకరి పేరిట లెక్కలు వ్రాస్తున్నారనియు, ప్రత్యేకంగా ఈ విషయాలను వారు విచారణ జరపవలసి ఉంటే వారికి చాలా కష్టమవు తుందని చెపుతున్నారు. కాబట్టి వేరే అనధికారులతో కూడినటువంటిది, డిప్యూటీ తహసిల్దారు, తహసిల్దారులకు సహాయం చేయుటకు, ఏదైనా ఒక కమిటీని వేసి, వారితో శాసన సభ్యుల నెవరినైనా చేర్చినట్లయితే వారు ఈ కష్టాలను కొంతవరకైనా నివారణ చేయడానికి అవకాశం వుంటుంది.

ఇకపోతే 10 రూపాయలలోపు పన్ను చెల్లించే పట్టాదార్లకు పన్ను మినహాయించా మని ఎంతగానో చెపుతున్నారు. బడ్జెట్ల కాలంలోను, గవర్నర్ ప్రసంగంపైన నేనుకూడా 10 రూపాయలలోపు పట్టాదార్లకు పన్ను మినహాయింపు ఇవ్వవలెనని ఒకటి రెండుసార్లు amendments ఇచ్చాను. Cut motions కూడా ఇచ్చాను. కాని ప్రభుత్వం చేసిన ఈ మినహాయింపు ప్రశంసనీయమేకాని, అందులో దివాళాదారు తనము తెలియు చున్నది. అందులో రాజనీతిజ్ఞతగాని, sound finance లేక wisdom కాని, కనిపించడం లేదు. వారు ఏదైనా చేసినప్పుడు సమగ్రమైన ఒక పరిశీలన చేసి అందులో ఎంత ప్రభుత్వానికి లోటు వస్తున్నది, వస్తున్నట్లయితే ఏ రీతిగా భర్తీ చేయవలెను, దీని అమల్లో పెట్టినట్లయితే financial commitments ఏమైనా ఉంటాయా అని చూచి చేసి ఉంటే అది చాలా ప్రశంసనీయంగా ఉండేది. ఒకరు 50 లక్షల లోటు ఉంటుందని చెప్పారు. మరొక మంత్రిగారు లక్ష లోటు వస్తుందని చెప్పారు. ఇంకొకరు కోటి రూపాయలు లోటు వస్తుందని అన్నారు దీనిబట్టి చూస్తే

4th November 1954]                    [Sri R Siddanna Gowd]

ఇది wisdom గాని, statesmanship కాని, ఆర్థికంగా జ్ఞానంగాని, విజ్ఞానంగాని తెలియజేయడం లేదు. అంతేకాకుండా విద్యాశాఖా మంత్రి పట్టాభిరామారావుగారు కుప్పుస్వామి కమిటీ వాళ్ల రిపోర్టు అమలు చేస్తాం అనీ, కనీసం 5 రూపాయల జీతం ఎక్కువ చేస్తాం అనీ చెప్పారు. Finance Minister విశ్వనాథంగారుకూడా ఉపాధ్యాయులకు జీతంలో అయిదు రూపాయలు లేక కొంతమట్టుకు అయినా ఎక్కువచేస్తాం అని చెప్పినారు. ఇప్పుడు ఈ పది రూపాయల పట్టాదార్లకు పన్ను మినహాయించడం ద్వారా ఉపాధ్యాయులకు సహాయం చేయుటకు అనుకూలంగా లేదని చెప్పినారు. దీని వల్ల breach of trust కాగా ఉపాధ్యాయులలో అసంతృప్తి పెరగదా? దేశాన్ని ఉద్ధరించి స్వతంత్ర భారత పౌరులను, నాయకులను, తీర్చిదిద్దే ఉపాధ్యాయులకు అసంతృప్తి ఆందోళన కలుగచేసినట్టయితె దేశానికి చాలా హానికాదా అని ప్రభుత్వం వారిని నేను ప్రశ్నిస్తున్నాను.

ఇకపోతే ప్రభుత్వం ఈ medium size irrigation projects చేసినాం, electricity projects అన్నీ చేస్తున్నాం అని చెపుతున్నారు. కాని రాయలసీమలోని అనంతపురం జిల్లా అంతా తూర్పు భాగమే అని భావిస్తున్నారు. మడకశిర తాలూకాకు ఎలాంటి సౌకర్యం వాళ్లు చేయలేదు. మదౌడీ-అగడీ చెరువుకు మైసూరు ఇలాకానుంచి నీళ్లు వస్తున్నాయి. దానికి మైసూరు ప్రభుత్వంవారు అడ్డంకులు కల్పిస్తున్నారు. వాటిమీద dams కట్టె విషయంలో వాళ్లతో సంప్రదించి, వాళ్లు అనుకూలంగా లేకపోతే యూనియన్ ప్రెసిడెంట్ కయినా ఫిర్యాదుచేసి వాళ్లజోక్యం అయినా కలుగచేయించుకొని సహాయం చేయమంటె ప్రభుత్వంవారు ఎలాటి జోక్యం చేసుకొనలేదు. కాబట్టి ప్రభుత్వం మడకశిర తాలూకా అంటె చాలా నిర్లక్ష్యంతో చూస్తున్నది. అది ఆంధ్ర దేశంలోనే ఉన్నట్లు లేదు. మైసూరుకు transfer చేసేవరకూ అయినా ఈ ప్రభుత్వంవారు దానిని సరిగా చూడవలెనని కోరుతున్నాను.

Sri Saka Venkata Rao:—అధ్యక్షా! ఈ అవిశ్వాస తీర్మానాన్ని నేను హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను. ఎందుచేతనంటే ఇప్పుడు Congress side నుంచి సభ్యులు మాట్లాడిన మాటలలో మేము అర్థం చేసుకోడానికి వీలైన సూచనలు ఉన్నాయా అంటే ఏమీ లేవని స్పష్టమౌతున్నది. ఇదివరకు వారు మాట్లాడిన వాటిలో నేను కొన్ని తీసుకొని ఇక్కడ మాట్లాడుతాను.

మద్యపాననిషేధం విఫలం అయిందని మొత్తం ప్రపంచంఅంతా చెప్పింది, రామమూర్తి కమిటీకూడా చెప్పింది ప్రజలదగ్గరకు వెళ్లి మీరు తాగద్దుబాబా అని చెప్పి అడుగుతున్నప్పటికీ వాళ్లు త్రాగుతున్నారు, వాళ్లు వక్రమార్గాన్ని అవలంబిస్తున్నారు ప్రకటన చూస్తూనే, ప్రజలదగ్గరకుపోయి, వారికి త్రాగుడువల్ల వచ్చు నష్టములు నచ్చచెప్పితే, ప్రజలు త్రాగుడు మానతారని వెంకటసుబ్బయ్యగారు చెప్పారు. ఇప్పుడు ప్రత్యేక విధానాన్ని ఉపయోగించి పనిచేసినప్పటికికూడా వాళ్లు మానటంలేదుకదా అసలు దానికి నక్రమమైన మార్గం ఏమిటి అనేది కనిపెట్టకుండా అక్కడకు వెళ్లి మీరు ఉపన్యాసాలుఇచ్చి, మీరు తాగడం మానేయండి అని చెప్పినంతమాత్రాన, బతిమాలినంతమాత్రాన వారు ఏరకంగా ఒప్పుకుంటున్నారో నాకేమీ అర్థం కావడంలేదు, దీనివల్ల పడుపువృత్తిని ఇంకా పెంపొందించాంకదా అని శాంతప్పగారు మాట్లాడినదానిలో ఉంది. అయితే వారే ఇంకొక పద్ధతిలో పడుపువృత్తిని అధికం చేస్తున్నారనేది గుర్తించితే వారు అలా మాట్లాడి ఉండరని నా ఉద్దేశం. ఎందుచేతనంటే అసలు పడుపువృత్తి ఎలాగూ జరుగుతూనే ఉంది. త్రాగుడుకూడా ఇదివరకు పెద్దలలో ఉంటే, ఆ రిపోర్టునుబట్టి, మన అనుభవాన్నిబట్టి, ఇది పిన్నలలోకి స్త్రీలలోకికూడా బాగా ప్రాకిందంటే ఈ రకంగా

ప్రాకడం ఆయనకు సంతోషంగా ఉందేమో. అందుచేత దీన్ని మానిపించడానికి ఇతర దేశాలయొక్క చరిత్రయు, ఇతరదేశాల అనుభవాన్ని తీసుకొని మనం పనిచేస్తే బాగుంటుంది. దీన్ని పెంపొందించాలని ఎవరి ఉద్దేశ్యంకాదు. త్రాగుడు అభివృద్ధిచేయాలనే ఉద్దేశం మాకు ఎన్నడూ లేదు. కనుక దీన్ని ఏరకంగా మానిపించాలి? దానికి మార్గం ఏమిటి అనేది ఆలోచించండి. ఈ విషయంలో మాట్లాడుతూ నిరంకుశం అనీ, ప్రజాస్వామికం అనీ, ఇదనీ అదనీ అనేక రకాలయిన పద్ధతులు ఉపయోగిస్తున్నారు. అయినా ఈ నిరంకుశం అనేది ఎవరు అవలంబిస్తున్నారు. యీ వేళ? ప్రజాస్వామికం అంటే ఏమిటి? అనేది మనం చూచినప్పుడు చైనావరకూకూడా వెళ్లారు. వెంకట సుబ్బయ్యగారు ఒక పత్రిక editorial చదివారుకూడా నిజమే. అసలు ప్రజాస్వామికం అంటే మెజారిటీ ప్రజల అభిప్రాయానికి అనుగుణంగా నడవడం అని నేను అర్థం చేసుకుంటున్నాను. అంతేకాని నూటికి అయిదుగురో ఆరుగురో అంగీకరించిన దానిని అమలు జరుపుతేమాత్రం ప్రజాస్వామ్యం కాదు. ఈ రోజున Congress ప్రభుత్వం అవలంబిస్తునటువంటిది నూటికి అయిదుగురు ఆరుగురిగురించి మిగతా తొంభై అయిదుగురినీకూడా అష్ట కష్టాలపాలు చేసేది ప్రజాస్వామికంకాదు. నిరంకుశం అంటే ఇదే అని వారు గుర్తించాలి. బంజరుభూముల గురించి ప్రత్యేకంగా నా నియోజకవర్గంలో ఒక ఉదాహరణ చెప్పాలి. అక్కడఉన్న 500 ఎకరాలు భూమిని ఒక్కొక్క రాజకీయ బాధతునికి 10 ఎకరాలచొప్పున 1950 లో ప్రభుత్వం ఒక 40, 45 మందికి కేటాయించింది. అయితే ఆ భూమి 1945 సంవత్సరానికి పూర్వంనుంచికూడా సాగుచేస్తున్న ప్రజానీకం...... ......

**An hon. Member:**—ఏవూళ్ళో.

**Sri Saka Venkata Rao:**—కాకినాడతాలూకా, పెదవలసగ్రామంలో సాగుచేస్తున్న ప్రజానీకాన్ని నెట్టివేసి.

**Sri K. Varadachari:**—ప్రజలా? ప్రజానీకమా?

**Sri Saka Venkata Rao:**—వాళ్ళూ వీళ్ళూ ఒకటేలెండి. వాళ్లను అవతలికినెట్టి మొత్తంమీద ఆ రాజకీయ బాధితులను తీసుకువెళ్లి ప్రవేశపెట్టడానికి ప్రభుత్వం ప్రయత్నించింది. వాళ్లకు పట్టాలు ఇచ్చినప్పటికీకూడా అక్కడఉన్న ప్రజానీకంమాత్రం ఆ రాజకీయ బాధితులను భూములలోకిరాకుండా ఈనాటికీ చేసింది. అయితే అక్కడ వుండేటటువంటి కరణంచేత ఆ రాజకీయబాధితులు వారి పేరన సాగుచేస్తున్నట్లు నమోదు చేయించుకొని దాన్ని రికార్డురూపంలోపెట్టి ఉంచారు. ఇప్పుడు కోటిరెడ్డిగారు తీసుకువచ్చినటువంటి G. O. బట్టి చూస్తే శివాయి జమాదారు ఎవరు అంటే అక్కడ ఉన్నటువంటి రాజకీయ బాధితుడని తెలుస్తోంది. వాస్తవానికిచూస్తే ఎవరైనా శివాయి జమీందారులుఅంటే అక్కడ ఉన్నటువంటి ప్రజానీకం. ఈరోజువరకూకూడా రాజకీయబాధితులు అక్కడ అడుగుపెట్టలేక పోతున్నారు. అటువంటి పరిస్థితులలో అక్కడ ఉన్నటువంటి ప్రజానీకానికి అన్యాయం చేయడానికి ఈ రాజకీయ బాధితులు ఒక కుట్రపన్నారు. అది చెబితే Prohibition కు సంబంధించిందికూడా అవుతుంది. అక్కడఉండే రాజకీయ బాధితులు అక్కడవున్న ప్రజానీకంలో కొంతమందిని చీల్చి వాళ్లకు కల్లు, సారాయి పోయించి ఆ ప్రజానీకాన్ని ఆ భూములనుంచి తరమడానికి కుట్రలు పన్నారు.

ఈ విషయంలో దొంగతనాలు చేయించటం, ఈ భూములలో వున్న ప్రజానీకంయొక్క యిండ్లు దోపిడి చేయించటం, యీ భూములలో వున్న ప్రజానీకంయొక్క

యిండ్లను తగులపెట్టించటం, స్త్రీలను కొట్టించటం, స్త్రీలను, పురుషులను వందలాది మందిని కోర్టులకు యీడ్పించటం అనేది జరిగింది.

ఈవిషయాన్ని అచ్చట వున్న Circle Inspector కి "ఏమండీ, యీ రకంగా, యిట్లా జరుగుతున్నది ఇది అన్యాయం. దీనిని త్వరగా అరికట్టాలి, లేకపోతే, అక్కడ అశాంతి యేర్పడే పరిస్థితి వస్తుంద"ని నాలుగైదు సార్లు వెళ్లి చెపుతే, అయన ఒకటే చెప్పారు. నాకు ప్రభుత్వం దగ్గరనుంచి "రాజకీయ బాధితులకు సంబంధించిన వ్యవహారములో నీవు కలుగజేసుకోవద్దు" అని వచ్చిందని చెప్పారు. సరే! భూములు అక్కడవున్న రాజకీయ బాధితులకు దక్కాలా? లేక ప్రజానీకానికి రావాలా? అనేటటువంటిది తరువాత Court లు యింకేవో decide చేస్తున్నవి. కాని, మీరు చూడవలసినది, రాజకీయ బాధితులు భూములలో వున్నటువంటివారి యిండ్లను తగులపెట్టించి, రాజకీయ బాధితులు భూములనే కాకుండా యిండ్లకు వెళ్లివారిని కొట్టారు. అలాగుననే స్త్రీలను కొట్టారు. ఈ విషయంలో మీరు చర్య తీసుకొంటారా? తీసుకోరా? దానిమీద case పెడతారా? అంటె ఈ నాటికికూడా దానిమీద case రాలేదు. ఎందుచేత case రాలేదు దానిమీద. వారు రౌడీలకు బాగా పోయించి, బాగా త్రాగించి ఆ ప్రజల మీదికి పంపించి, రాళ్లుపెట్టి కొట్టించారు. ఇండ్లను తగలు బెట్టించారు. ఈ రకమైన పనులు చేయిస్తున్నారంటె, యిప్పుడు యెక్కడ Prohibition అమలు జరుగుతోందని నేను అడుగుతున్నాను. ఇది అమలు జరుగదు. ఇది పద్ధతి కాదు. ఇది అసలు మార్గంకాదు. అందుచేత, యీ మార్గాన్ని విడిచిపెట్టి, కావాలంటె ఒక నూతనమైన మార్గాన్ని ఆలోచించి, అవలంబించి, దానిని అమలుజరుపడానికి సిద్ధపడి, ఆవిధంగా ఆలోచించడానికైనా, యీ ప్రకాశంగారి ప్రభుత్వము సిద్ధపడి వుంటె, మేము సంతోషించి వుండేవాళ్ళము. కాని ఈ ప్రభుత్వానికి అది పద్ధతికాదు. ఇతరులతో మాత్రం ఆలోచించే పద్ధతి ప్రభుత్వానికి లేదు. అటువంటి పద్ధతిలో అమలుజరిపే విధానం ప్రభుత్వంలో లేదు. ప్రభుత్వము తాను పట్టిన కుందేటికి మూడే కాళ్లనే పద్ధతిలోనే పోతోంది. కనుక, యీ ప్రభుత్వము మద్యపాన నిషేధ చట్టాన్నేకాదు. యింకా దేనిని కూడా అమలుజరుపలేదనేది స్పష్టం. అందుచేత యీ ప్రభుత్వాన్ని దించాలనేనా అభిప్రాయము. "అయితే, కొన్ని ముఖ్యమైన పనులను చేస్తున్నది. వాటిని గూడా హర్షించటంలేదు, యీ విమర్శ ఒక్కటేనా?" అని కొంతమంది సభ్యులు విమర్శ తీసుకువస్తున్నారు. అసలు, యెక్కడో నూటికో, కోటికో, ఒక పని చేస్తున్నారు. ఇప్పుడు పదిరూపాయలకు లోపు పన్ను చెల్లించేవారిపై పన్ను తీసివేస్తున్నారంటె, కుడి చేతితో తీసివేసి, ఎడం చేతితో తిరిగి తీసుకు వస్తున్నారు. Sales tax enhance చేస్తూ అది, యిది అన్ని తీసుకువచ్చి, ప్రజలమీద రుద్దుతున్నారు. అది పేదలమీద, పడుతున్నది. "ప్రజలు నావాళ్లు" అని అంటున్నారు, శ్రీ సంజీవరెడ్డిగారు. అయితే అక్కడ ప్రజలు దీనిని యెట్లాగ హర్షించటం? "నువ్వు ఒక పని చేశావంటె, ఆపనిద్వారా యితరులు దెబ్బతినకూడదు" అని వుండాలి తిరిగి ఆ ప్రజలే దెబ్బ తినకుండా చూడాలి. అయితే, యీ ప్రభుత్వము దానిని తిరిగి అదేరూపంలో తీసుకువచ్చి, దెబ్బకొడుతూ వున్నది. ఏప్రజ దీనిని హర్షించాలని? అందుచేత ప్రజ హర్షించే దానికి కూడా, మనం చేసేటటువంటి పని యేరకమైన లోపాలులేవని చూచి చేసినట్లయితే బాగుండును. అట్లు వెనుతిరిగి చూచే పద్ధతిమాత్రం లేదు. అరకమైన పద్ధతి యీ ప్రభుత్వం దగ్గరలేదు. తరువాత, యీనాడు యీ కల్లుగీత సత్యాగ్రహులను ప్రేరేపించి, యీ విధంగా పేరు సంపాదించడానికి చూస్తున్నారు. ఈ రోజున ప్రజల సమస్య

యేమిటి ?వారికి కావలసినది, నిజంగా యీ రోజున వారి వృత్తి. దాని ప్రత్యామ్నాయం మరొక వృత్తి చూపించారా ? అంటె చూపించలేదు. శ్రీ సంజీవరెడ్డిగారు మాట్లాడుతూ అన్నారు "వారికి యింకేమైనా చూపించకూడదా అని", Prohibition ను అమలులోకి తీసుకువచ్చి 5, 6, 7 సంవత్సరాలు అయిందనుకొంటాను ఇప్పటికి యేమి చూపించారని అడుగుతున్నాను. ఎందుకు చూపించలేదు? చూపించాలనే అభిప్రాయం యిప్పుడే యెందుకు వచ్చింది ? అయితే మిచేతకాదా ? మీరు చూపించడానికి, మీ Policy అంగీకరించదనే విషయం స్పష్టంగా వుంది "సర్పాపురం తాలూకాలో మాజీ గీత కార్మికులు భూములలో వుంటె, వారందరినీ యేవిధంగా అక్కడినుంచి తరుముదామని ప్రయత్నించారనేది" యిందాక శ్రీ శ్యామసుందరరావుగారు మాట్లాడిన దానిలో స్పష్టంగా తెలిపారు. అందుచేత యింకొక వృత్తి యేవృత్తిమీరు చూపలేదు. ఈ రకంగా యీ మాజి గీత కార్మికులుగాని, యీ చేనేత కార్మికులు గాని, వ్యవసాయం మీద పడటంవల్ల, వారిలో నిరుద్యోగ సమస్య పెంచి, వారిని నిరుద్యోగులుగా చేసినందువల్ల తీవ్రమైనటువంటి సంక్షోభము, అశాంతి పెరుగుతవి. వ్యవసాయకూలీలు యింకా అవృత్తికే బయలుదేరటం జరుగుతోంది అందుచేత, ఈ నిరుద్యోగ సమస్యను యింకా, నానాటికి వృద్ధిచేసే పరిస్థితులలోనే వీరు (ప్రభుత్వము) చూస్తున్నారే తప్ప వేరేమీకాదు. అందుచేత యిది మార్గంకాదు. ఇటువంటిమార్గాలను అన్వేషిస్తు, యీరకమైన policy ని అనుసరిస్తు, యీ ప్రభుత్వము ప్రజలకు చేయగల్గేదేమీ లేదు. కాబట్టి తప్పక యీ ప్రభుత్వము గద్దెనుండి దిగిపోవాలని నా వుద్దేశ్యము.

**Sri K. Veeranna Padal** :—అధ్యక్షా! ఈ తీర్మానమును వ్యతిరేకిస్తూ ప్రభుత్వాన్ని బలపరుస్తున్నాను. మద్యపాన నిషేధమును మద్రాసు ప్రభుత్వపు కాలములో పెట్టవలసినదనే యేర్పాటును ప్రభుత్వము చేసినది. ఆ మద్యపాన నిషేధమును పెట్టేటప్పుడు కేంద్ర ప్రభుత్వమునుంచి "మీరు బాగా ఆలోచించి మాత్రం, ఈ మధ్యపాన నిషేధమును అమలుపెట్టాలని" ఉత్తరువు వచ్చినది. కారణం యేమిటంటె, మొత్తంపైన, ఈ మధ్య నిషేధమును పెట్టినట్లయితే, కొంత సక్రమంగా దానిని ప్రభుత్వము నిర్వహిస్తుందో లేదో అనే విషయము ఆలోచించి పెట్టమని కేంద్ర ప్రభుత్వము వుత్తరువుచేసింది. అవిధంగా వుత్తర్వు చేసినతరువాత వుమ్మడి మద్రాస్ రాష్ట్రంలో 5 జిల్లాలలో మాత్రమే యీ మధ్యనిషేధమును వర్తింపచేసి, అమలుపెట్టింది. అమలు పెట్టినతరువాత మద్రాసు రాష్ట్రంలో వున్నటువంటి శాసనసభ్యులందరు అన్ని జిల్లాలలో పెట్టాలనీ వొత్తిడిచేశారు. అన్ని జిల్లాలలో పెట్టాలని చెప్పి వొత్తిడి చేసినప్పుడు, ప్రభుత్వముకూడా కొన్ని జిల్లాలలోనే పెడుతున్నామని వొప్పుకొన్నది. కాని, శాసనసభ్యులమందరము అన్ని జిల్లాలలో పెట్టమని వొత్తిడిచేశాము. మా Scheduled Tribes area లో కూడా యీ మద్యపాన నిషేధమును తప్పక అమలు పెట్టాలని చెప్పి ఒత్తిడిచేసిన శాసనసభ్యులలో నేనుకూడా ఒకడిని. కేంద్ర ప్రభుత్వము అప్పటిలో Tribes area లో పెట్టుట సాధ్యముకాదని సెలవిచ్చింది. ఇప్పుడు Scheduled Tribes area లో మద్యనిషేధచట్టం అమలులో లేదు.

అప్పటికి 40 సంవత్సరములనుంచి పోరాటముచేస్తూ వస్తె ఆంధ్రరాష్ట్రం యిప్పుడు వచ్చింది. ఈ సంవత్సరములో మన ప్రభుత్వమున్నూ, ప్రతిపక్షసభ్యులున్నూ [illegible]వాలు, నిందారోపణలు యీవిధంగా చేసుకొంటూ వచ్చారు. ఈవిధంగా ప్రభు

త్వాన్ని నిందించటం అనేది మంచిపనికాదని నేను మనవిచేస్తున్నాను. కారణం యేమి టంటే, మన State వచ్చి, ఒక సంవత్సరము అయినది. ఈ ఒక్క సంవత్సరములో రాష్ట్రమును యే విధంగా పరిపాలన చేసుకొంటారో, అని మన హిందూదేశములో వున్న టువంటి రాష్ట్రాలు అన్నీ యెదురుచూస్తూ వున్నవి. ఒకప్పుడు మనకు ఎన్ని కష్టాలు వున్నప్పటికీ, మన ప్రభుత్వ ప్రతిపక్షములో వున్నటువంటి శాసనసభ్యులున్నూ, ప్రభు త్వము తరపున వున్నటువంటి శాసనసభ్యులున్నూ ఐకమత్యముతో కొన్ని రోజులు సక్ర మంగా, యెంతో శ్రద్ధతో పరిపాలన చేసుకోవటం చాలా భావ్యమని నేను మనవి చేస్తు న్నాను. అయితే, యిది ప్రభుత్వ ఒత్తిడివల్ల చేసిన మద్యపాననిషేధ చట్టంకాదు. మద్య పాన నిషేధ చట్టం. ఈ మద్యపాన నిషేధము అనేటటువంటిది, మన రాజ్యాంగ నియ మావళిప్రకారము, పెట్టవలసి వచ్చినప్పుడు పెట్టవచ్చునుగాని, తీసివేయదలచుకొన్నప్పుడు తీసివేయడానికి వీలులేదని, వ్రాసివున్నది. మీలో మేధావంతులైనటువంటి వారు, విజ్ఞానవంతులైన వారు, ఆ విషయమును తెలిసికొని వుండవచ్చు. మూడువందల (300) మంది హేమా హేమీలైన మహనీయులు, పెద్దలు, కేంద్ర ప్రభుత్వములో వుండి ఆరు నెలలో తయారు చేసినటువంటిది మన భారత రాజ్యాంగ చట్టము ఈ రాజ్యాంగ నియమావళి ప్రకారము యేదైనా ఒక చట్టమును పెట్టవచ్చును గాని, తీసివేయడానికి మాత్రం వీలులేదని అందులో వ్రాసివున్నది. నేను యింతవరకు దానిని చదివియుండలేదు. అది ఆంగ్లభాషలో వ్రాసివున్నది. నేను ఆంగ్లభాష చదువుకోలేదు. యిటువంటి వాదోపవాదాలు మన శాసనసభలోనే వుండవలసిన పద్ధతికాదు. మనం యిక్కడ కుములలాడుతున్నామంటే, (papers) పత్రికలు world మొత్తంమీద చాటింపు చేస్తూనే వుంటాయి. కాబట్టి యీలాంటి భాషా రాష్ట్రాలను అభివృద్ధి చేయ డానికి, మన ఆంధ్రరాష్ట్రమే ముందంజ వేయాలి. అందు గురించి, అందరు శాసన సభ్యులూ యిటువంటి తీర్మానాలను పెట్టటం మానివేసి, సక్రమంగా నడిపించాలంటే, వీటి నన్నింటినీ withdraw చేసుకొని, యీ పరిపాలనా విధానమును సక్రమంగా జరుపుకొంటారని ఆశిస్తూ నేను యింతటితో విరమిస్తున్నాను.

Sri K. Malakondayya:— అధ్యక్షా! ఈరోజు లచ్చన్నగారు తీసుకు వచ్చినటువంటి అవిశ్వాస తీర్మానాన్ని బలపరుస్తూ ఈ సందర్భంలో ఎందుకు ఈ తీర్మానాన్ని బలపరచవలసి వచ్చిందో ప్రభుత్వానికి కూడా చెప్పడము అవసరము అని భావిస్తున్నాను. ఈరోజు అవిశ్వాస తీర్మానము ముఖ్యంగా ప్రధానమైనటువంటి సమస్య అయినప్పటికైనా అనేక సమస్యలమీద ప్రభుత్వం అనుసరించే విధానాల్లో అనేకరూపాల్లో వున్న బలహీనతకూడా దృష్టిలో పెట్టుకొని ఈ అవిశ్వాస తీర్మానాన్ని పెట్టడం జరిగిందనికూడా మా అభిప్రాయము. దీనిని గురించిన వివరాలుకూడా చెప్ప వలసివుంది. ముఖ్యముగా ఈ ప్రొహిబిషను సమస్యమీద ప్రభుత్వము ఒకబిల్లు తీసుకు వచ్చింది. ఒక చట్టము చేసింది. చట్టము చేయడము ఈరోజు కమ్యూనిష్టు సభ్యు లందరూ కూడా విమర్శిస్తున్నారు. చట్టాన్ని విమర్శించడము వీళ్ళపని అని చెప్పిన ప్రభుత్వ పక్ష సభ్యులు కూడా యీ చట్టమును విమర్శిస్తున్నారు. మొట్ట మొదట 1946 సం॥ లో ఈ ప్రొహిబిషను చట్టము అనంతపురము, చిత్తూరు, కర్నూలు జిల్లాల్లో ప్రవేశపెట్టినప్పుడు పత్రికలుగాని, చాలామంది అభ్యుదయ కాముకులుగాని ఈ ప్రొహిబిషను సమస్యను చట్టరూపంలో తీసుకురావడము మంచి సంస్కరణ అని చెప్పి ఆరోజుల్లో హర్షించారు. ఆరోజు హర్షించినటువంటి వాళ్ళందరూ కూడా ఈరోజు అది అమలు జరగడములేదు అది నిష్ప్రయోజనము అయిందని నలహాల్లు యిస్తున్నారు. [illegible] కమిటీని వేశారు. ఈ 4, 5 సంవత్సరాల్లో జరిగిన అనుభవాల

[Sri K. Veeranna Padal] [4th November 1954

మీద తర్జనభర్జనలు జరిగి రామమూర్తి కమిటీ వేశారు. మంచో చెడో ఆ రామమూర్తి కమిటీపెట్టి మేము ఏదో పరిష్కారానికి వస్తామని చెప్పారు. రామమూర్తికమిటీ వచ్చి నప్పుడు పత్రికలలో ఇచ్చిన సూచనలను బట్టి చూచినట్లయితే ఇది నిష్ప్రయోజనము అయిందని తేలిపోతుంది. ఆంధ్రరాష్ట్ర కల్లుగీత సంఘం ఇచ్చినటువంటి మెమోరాండంలో రాష్ట్రంలో వున్నటువంటి ప్రతి గ్రామములో అసలు 100 కి 100 గ్రామాల్లో ఒక్కొక్క గ్రామమున 10, 15 బట్టీలు తక్కువలేకుండా ఈ కల్లు, సారాయి వుత్పత్తి అవుతున్నదని చెప్పారు. దీనికి ఒక వుదాహరణ ఇస్తాను. 25 వేలు జనసంఖ్య గలిగిన ఒక పట్టణములో లక్షరూపాయలు పెట్టుబడిపెట్టి 25 వేల రూ॥ లో ఒక పరిశ్రమ స్థాపించి సారాయి వుత్పత్తి చేయాలని పెడితే నైపుణ్యమైన యంత్రాలతో ఒక యంత్రం 10 గాలన్ల చొప్పున సారాయి తయారు చేస్తున్నదని చెప్పేటటువంటి ఆ రిపోర్టుకూడా ప్రభుత్వానికి వచ్చే వుంటుంది. దీనినిబట్టి అర్థమౌతుంది. ఏ గ్రామంలో ఏ వుద్దేశముతో పెట్టారో అది నెరవేర్చలేకపోతున్నారు. అనిచెప్పి అర్థమౌతోంది. మొన్న నేను యిక్కడకు (అసెంబ్లి) రాబోయేముందు ఒకచిన్న ఘట్టము జరిగింది. నేను వూరికి వెళ్లివస్తున్నప్పుడు దారిలో సారాయి కాస్తున్నారు. నేను చూద్దామని దగ్గరకు పోయాను. ఇంతలో పోలీసులు డ్యూటీకి పోయివస్తున్నారు. ఈ పోలీసులు వాళ్ళను పట్టుకుంటారా లేదా అని నేను ప్రక్కకు తొలగాను. తొలగేప్పటికి పోలీసులు వచ్చారు. మాకు రెండుకాయలు సారాయి యివ్వమన్నారు. త్రాగారు. మావద్ద పైకము లేదన్నారు. మీ బుట్టలు ఇక్కడవుంచి ఇంటికిపోయి డబ్బు తీసుకువచ్చి బుట్టలను తీసుకుపొమన్నారు. ఆ సారాయి త్రాగినమనుషులు బుట్టలను అక్కడపెట్టి పోలీసు స్టేషనుకుపోయి డబ్బులు తీసుకువచ్చి ఆ బుట్టలను తీసుకుపోయారు. ఈ ప్రొహిబిషను చట్టాన్ని ఏ డిపార్టుమెంటుచే అమలు జరిపించాలని చెప్పి ప్రభుత్వము అనుకుందో, ఆ పోలీసుల్లోనే ఈ త్రాగుడు ప్రవేశించిందంటే దీనిని ఆపడము శక్యముకాదని అర్థమౌతుంది.

మావూళ్ళో ఒక కొట్లాట జరిగింది. నేను సబిన్స్పెక్టరుగారికి రిపోర్టు చేద్దామని పోయాను. ఆయన లేడు. అయినా ఇంకొక స్టేషనుకుపోయి మాట్లాడుతామనిపోతే, ఆ స్టేషనులో- ఒక కానిస్టేబులు సారాయి

**Mr. K. Malakondayya:**— ఆబుట్టల నంబర్లుచెబితే వాళ్ళ వుద్యోగాలుకూడా పోతాయి. ఆవిషయము నాకు తెలుసు. ఆ పోలీసుస్టేషనుకుపోతే ఆయన ఒక కాయ సారాయిత్రాగి యింట్లో పొర్లాడుతూ పెళ్లాన్ని, పిల్లలను అందరిని తంతూ, కానిస్టేబిల్సు పోయి పట్టుకుంటే వాళ్ళను బూతులు తిట్టితే, ఆఖరుకు ఈ విషయము పోయి సబిన్స్పెక్టరుకు చెబితే ఏమి చేయమంటారు, ప్రభుత్వం ఆచరణయోగ్యముకాని చట్టాన్ని ఒక పర్యాయము అవుతాము, యింకొక పర్యాయము అవుతాము అని సబిన్స్పెక్టరు సమాధానము చెప్పుతాడు. అందువల్ల ఇది ఆచరణలోకి వుపయోగము వస్తుందనిచెప్పి చేసినప్పుడు దానినిబట్టి వుపయోగములేదని తేలిపోతుంది. ఈవిధంగా ప్రభుత్వము అనేకరూపాల్లో ఈ సమస్యమీదకాకుండా అనేక రూపాల్లోకూడా చాలా పక్షపాతము వహిస్తున్నదని మనకు అర్థమవుతుంది. ఇప్పుడు గుంటూరుజిల్లాలో జరిగే [illegible] సత్యాగ్రహములో కూడా ప్రభుత్వ విధానము ఏమిటో బాగా [illegible]. ఈ ప్రభుత్వము ఎట్లా కళ్లుమూసుకొని పరిపాలిస్తోందో యిది నిదర్శనము అని తెలుపుతున్నాను.

(At this stage the Deputy Speaker occupied the Chair)

[illegible] కాల్వల కింద బంజరుభూములు సాగుచేసుకోడానికి అరకలు తీసు[illegible] గ్రామంలోవుండే భూస్వామి ఒక పద్ధతిన్ని 12 గంటల రాత్రప్పుడు

బరిసెలతో పొడిచాడు. ఆబరిసె నెత్తిమీదగా దిగబడి కడుపులోకి ఆరు అంగుళాలు దిగ బడగా డాక్టరుకు రిపోర్టుచేస్తె డాక్టరువచ్చి ఆ బరిసెనుతీసి ఎట్లాగొట్లా ప్రతికించాడు. ఈ విషయము మూడు నెలలక్రితము నేను సబిన్స్పెక్టరుతో చెప్పాను, సర్కిలుతో చెప్పాను. Dy. S. P. తోచెప్పాను. ఇంతవరకు ఒక్కరినికూడా అరెస్టు చేయలేదు. ఈ కాంగ్రెసు ప్రభుత్వము కళ్లుండి చూస్తున్నదా? లేకపోతే ప్రభుత్వము కళ్లు కాకులు పొడిచాయా అని నే నడుగుతున్నాను. యింకొకవిషయము చెబుతాను. మొన్న నేను తెనాలి తాలూకాకుపోతే ఒక చిన్నరైతు మూడుకట్టలనారు బంజరుభూమికిగాను ప్రక్కన వేసుకున్నాడు. బంజరుభూమిలో సాగుచేసుకుంటే 2 మానికల వడ్లు అయి నాయి. 2 మానికల వడ్లుఅయితే 36 రూ॥ లు పెనాలిటి వేశారు అక్కడవున్న వుద్యో గులు. ఇది ఏమిన్యాయమో మీరు ఆలోచించమని కోరుతున్నాను. ఇంకా కావలసివుంటే అనేక వుదాహరణలు వున్నవి.

రేపల్లె తాలూకాలో తాలూకా ఆఫీసు దగ్గర 2½ ఎకరాలు బంజరుభూమివుంటే 10, 15 సం॥ లనుంచి 20, 30 కుటుంబాల యానాదులు ఇళ్లు వేసుకొని కాపురము వుంటె అక్కడవున్న కాంగ్రెసు నాయకులు ఇక్కడ దేముడు వెలుస్తున్నాడు అని నాలుగుమూరల గుంటత్రవ్వి 5, 6 రోజుల్లో వెలుస్తాడు అనిచెప్పి మీరందరూకూడా బయటకు పొండనిచెప్పి 7 వ రోజు తెనాలివెళ్ళి 17 రూపాయలు ఖర్చుపెట్టి ఇంత పొడుగు రాయి తీసుకువచ్చి యిసుకలో రాత్రి 12 గంటల సమయంలో పాతిపెట్టి, తెల్లవారేప్పటికి దేముడు వెలసినాడురా నాయనా బయటకుపోవాలని చెప్పారు అక్కడ వున్న వుద్యోగస్తులు. ఈ రోజు భూమిఅంతాకూడా వాళ్ళకు నిల్చినట్లు బాగా తెలనిపో తుంది అన్నమాట.

మొన్న నరసరావుపేటలో, స్పీకరుగారి నియోజకవర్గంలో జరిగిన ఒక ఘటన చెబుతాను. జాలాదిఅనే ఒక గ్రామముదగ్గర ఒక శవము తేలింది. ఒక కాంగ్రెసు నాయ కుడు కాణీశ్వరము అన్నచోట పాలిమేరు చంద్రయ్య అనే కాంగ్రెసు నాయకుని కమ్యూనిస్టులు చంపారుఅని ముప్పదిమందిని తీసుకువచ్చి చిలకలూరిపేటలో కేసు పెట్టించారు. కేసు పెట్టించినతరువాత నెల రోజులలో భార్య గాజులు తెగ్గొట్టుకుంది. ముండమోపి అయింది. తరువాత కర్మాంతరము చేశారు. నెలరోజులు తరువాత చచ్చినమనిషి ఫలానమనిషి కాదని చెప్పారు. ఎవరుఅయితే చచ్చారన్నారో ఆ మనిషి వచ్చారు అన్నమాట. ఇది ఏమిన్యాయమో ఆలోచించమనిచెప్పి కోరుతున్నాను.

(కరతాళ ధ్వనులు.)

**Mr. Dy. Speaker:**—సభ్యులు ఇకముందు సభలో కరతాళధ్వనులు చేయ కూడదు.

**Sri K. Malakondaiah:**—కనుక యిట్లా వుందన్నమాట. ఇంకొక విష యముచెప్పి నేను ముగిస్తాను. బంజర్ల విషయం. మా జిల్లాలో 50 వేల ఎక రాలు ఉంది. జాగర్లమూడి కుప్పుస్వామి చౌదరిగారికి 800 ఎకరాలు కౌలుకు ఇచ్చింది.

[Sri K. Malakondaiah] [4th November 1954

యార్లగడ్డ రంగనాయకులుగారికి 150 ఎకరాల భూమి ఇచ్చింది. మా తాలూకాలో ద్రాక్షారం చంద్రమౌళిగారికి 1100 ఎకరాలు ఇవ్వడం జరిగింది. దారా గోపాలశాస్త్రి గారికి 99 సంవత్సరాల కౌలుకు 178 ఎకరాలు ఇచ్చింది. ఈ విషయంలో మంత్రులకు డెప్యూటేషను పంపేము. పోలీసులను పంపి హరిజనులను, పెనాల్టీలు విధించి బైటికు నెట్టింది. ఈ రోజున కల్లు సారా విషయంలోకూడా ప్రజలకు ప్రభుత్వం సరైన న్యాయం కల్గించడంలేదు. ఆ అభిప్రాయంతోనే ఈ విశ్వాసరాహిత్య తీర్మానమును బలపరుస్తూ శలవు తీసుకుంటున్నాను.

The House adjourned to meet again at 11 a. m. on Friday the 5th November, 1954.

The House then adjourned.